సంపుటము VII
సెం. 4

23 సెప్టెంబరు, 1992.
బుధవారము,
(శక సం. 1914,
అశ్వని - 1)

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్యకలాపములు

## అధికార నివేదిక

## విషయ సూచిక

పేజీ నెం.

| | | |
|---|---|---|
| 1. | సభా కార్యక్రమము | 225 |
| 2. | ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు | 237 |
| 3. | సభా కార్యక్రమము | 246 |
| 4. | వివరణ నిమిత్తం కోరిన అంశం: - వైద్య, ఆరోగ్య శాఖామంత్రి శ్రీ రోశయ్యగారి సత్యాగ్రహం గురించి. | 261 |
| 5. | ప్రకటనలు: | |
| | (1) సభాసమక్షములో వుంచిన పత్రములు. | 267 |
| | (2) ప్రభుత్వ లెక్కల సమితి నివేదికల సమర్పణ. | 269 |
| 6. | 1992-93 సంవత్సరమునకు బడ్జెటు: గ్రాంట్ల కొరకు అభ్యర్థన. | 269 |
| | అభ్యర్థన నెం. XLIII - చిన్నతరహా పరిశ్రమల అభివృద్ధి. | |
| | అభ్యర్థన నెం. XV - ప్రజాపనులు. | |
| | అభ్యర్థన నెం. XLIV - రోడ్లు, వంతెనలు. | |
| | అభ్యర్థన నెం. IX - రవాణాశాఖ. | |
| 7. | వివరణ నిమిత్తం కోరిన అంశం: - సీట్లను గంగాజలముతో ప్రక్షాళన చేయుట గురించి (ప్రతిపాదింపబడినవి). | 283 |

(తరువాయి 3వ కవరుతో)

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ముద్రణాలయ కమీషనరుగారిచే శాసనసభ ముద్రణాలయము, హైదరాబాదునందు ముద్రింపబడినది.
1993

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ

## ప్రధానాధికారులు

| | | |
|---|---|---|
| సభాపతి | : | శ్రీ డి. శ్రీపాదరావు |
| ఉపసభాపతి | : | |
| అధ్యక్షుల పేర్ల పట్టిక | : | శ్రీ కె. ప్రభాకరరావు |
| | : | శ్రీ సిహెచ్. హరరామజోగయ్య |
| | : | శ్రీమతి మేరీ రవీంద్రనాధ్ |
| | : | శ్రీమతి కె. ప్రతిభాభారతి |
| | : | శ్రీ కె. ఎర్రన్నాయుడు |
| | : | శ్రీ మహమ్మద్ రజబ్ అలీ |
| కార్యదర్శి | : | శ్రీ ఎ.వి.జి. కృష్ణమూర్తి |
| సంయుక్త కార్యదర్శులు | : | శ్రీ ఎ. పద్మనాభన్ |
| | : | శ్రీమతి ఎం.వి.ఎస్. జయలక్ష్మి |
| ఉప కార్యదర్శులు | : | శ్రీ జి. రంగారెడ్డి |
| | : | శ్రీ ఎ. సత్యనారాయణమూర్తి |
| | : | శ్రీ డి. సుబ్రహ్మణ్యం |
| సహాయ కార్యదర్శులు | : | శ్రీ ఎ.డి. భాస్కరరెడ్డి |
| | : | శ్రీ టి.ఎస్. రామచంద్రరావు |
| | : | శ్రీ ఎ. వెంకటరావు |
| | : | శ్రీ ఎస్. స్టెలాస్ |
| | : | శ్రీ ఎం. శ్రీరామమూర్తి |
| | : | శ్రీ టి. సుబ్బారావు |
| | : | శ్రీ హెచ్. మణిభూషణాచారి |
| | : | కుమారి ఉ. ఇందిరాదేవి |
| | : | శ్రీ ఎస్.డి. కమలాకర్ |
| | : | శ్రీ ఎమ్.హెచ్. కేశవరావు |

# ఆంధ్రప్రదేశ్ శాసనసభ చర్చలు

## అధికార నివేదిక

(ఏడవ సమావేశము (ఇరవైనాల్గవ రోజు)

బుధవారము, 23 సెప్టెంబరు, 1992

(సభ ఉదయం 8·30 గంటలకు సమావేశమైనది)

(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)·

### సభా కార్యక్రమము·

Mr. Deputy Speaker:- Now, let us take the questions please.

(Interruptions)

(Majority of the Membrs from the Opposition Benches were on their legs, seeking permission of the Chair to speak)

Mr. Deputy Speaker:- Yes, Mr. Ashoka Gajapathi Raju.

Sri P. Ashoka Gajapathi Raju (Vizianagaram):- Sir, what we want is to draw your attention. It is related to you Sir, and we learnt that the Hon'ble Chief Minister has tendered his resignation. The House is running Sir. The Ministers will be answering to the questions - giving assurance to the Members. Bills will be piloted and passed. Demands will be piloted and passed. Assurances will be transacted Sir. Who is responsible for this House for that Sir? If the Government changes, then, who is there to take the responsibility for the implementation of these things? This way, the collective responsibility also will be left to the whims.

What we want is - something mechanism, through which assurances are given to this House - should be implemented. Sir, that type of assurance is required by us. This is what we want to bring it to your notice Sir. Please give us the ruling on this and kindly direct the Government to tell us what is the sanctity of it and where is the Government.

*An asterisk before the name indicates confirmation by the Member.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు(మెట్‌పల్లి):– అధ్యక్షా, మీకు మనవిచేసేది మీరు ఒక్కసారి కుడివైపు (అధికారపక్షం వైపు) చూడండి. మీరు రియల్టీ కావాలని మనవి చేస్తున్నాను చరిత్ర మాసిపోదు. ఈనాడు కాంగ్రెస్ అధికారంలో ఉందా, తెలుగుదేశం అధికారంలో ఉందా అన్న సమస్యకాదు. ఆ స్థానాన్ని అలంకరించిన మీరు ఒకసారి రాష్ట్ర పరిస్థితిగురించి ఆలోచించండి. మీ కుడివైపు చూస్తే శాసనసభ్యులెవరూ లేరు, కొంతమంది మంత్రులు మాత్రం ఉన్నారు ఆ మంత్రులు కేవలం మేము చేసే ఆరోపణలు రిటార్ట్ చేసే ప్రయత్నంలో మిణుకుమిణుకు మంటున్నారేగాని ప్రజాసమస్యల పరిష్కార -మార్గాన్ని సూచించే పద్ధతిలో లేరు మాకు చాలా అవమానకరమైన పరిస్థితి ఉంది. ముఖ్యమంత్రిని మార్చడానికా ఈ శాసనసభను పిలిపించింది? ఈ సమావేశాన్ని పిలిపించింది కేవలం ముఖ్యమంత్రిగారిని మార్చడానికో లేక పరిశీలకుల పరిశోధనకో లేక మూపనార్ రావడానికో– అంతేతప్ప ఈనాడు రాష్ట్రప్రజలకు ఏ ముఖం పెట్టుకొని చెప్పాలో అర్థంకావడం లేదు. విజిటర్స్ గురించి ఒక్కసారి మీకు చెప్పాలి. ఇదివరలో శాసనసభ నడుస్తున్నప్పుడు మా ఇంటిచుట్టూ విజిటర్స్ ఉండేవాళ్ళు. ఎన్నో సమస్యలపై అర్జీపత్రాలు పట్టుకొని నిలుచుండే వాళ్ళు. కాని ఈనాడు బయటకువస్తే ఒక్కడూ లేడు. వారు ఏ అర్జీపత్రం ఇచ్చినా పరిష్కరించలేని దౌర్భాగ్యపు పరిస్థితిలో లెజిస్లేటర్ ఉన్నాడనే ఆలోచన వస్తోంది అంతేకాదు, ఈనాడు మీకు కూడా బాధకలిగించే విధంగా రాష్ట్రప్రభుత్వం బిహేవ్ చేసింది. రాష్ట్ర ప్రభుత్వమే కాదు, కేంద్రంలో ఉన్నటువంటి ప్రభుత్వంగాని, ప్రధానమంత్రిగాని – ఈనాడు పార్టీరహితంగా స్పీకర్‌గారు ఉన్నారు కాబట్టి మీకు తప్ప ఎవరికీ మొరపెట్టుకోము. ఏదైనా సమస్య వచ్చిందంటే డీమ్డ్ టు హేవ్ బీన్ సాల్వ్‌డ్ అంటున్నారు. అది తప్ప ఏమీ లేదు. మేము బట్టలు కావాలన్నా, ఏమీ కావాలన్నా డీమ్డ్ టు హేవ్ బీన్ పర్చేస్ అంటున్నాం. ఏ సమస్య వచ్చినా డీమ్డ్ టు హేవ్ బీన్ సాల్వ్‌డ్ అంటున్నాం. ఇలాంటి దుస్థితి వచ్చింది ఈనాడు ఎప్రొప్రియేషన్ బిల్లు పెట్టారు. దానికోసం మేము ఎదురు చూస్తున్నాం. ఇది ఎట్లా ఉందంటే పెద్దలు చనిపోతే పిండాలు పెట్టుకొంటాం. పిండాలు పెట్టి వాటిని పక్షులు వచ్చి తినిపోవాలని చూస్తుంటాం దీనిని మా తెలంగాణాలో పిట్టకు పెట్టడం అంటారు. ఈ ఎప్రొప్రియేషన్ బిల్లుకొరకు పిట్టకు పెట్టి కూర్చున్నట్టు ఎప్పుడు తినిపోతుందా అని ఎదురుచూస్తున్నామన్నమాట. అంతే తప్ప ప్రజాసమస్యల గురించి – మంచినీటి సమస్య గురించిగాని, కరువుగురించిగాని రాష్ట్రంలోని దుర్భిక్ష ప్రాంతాల గురించి గాని, ట్రయిబల్ ఏరియాలు, ఏజెన్సీ ఏరియాలలో ఉన్న సమస్యలగురించి గాని చర్చించే అవకాశం లేకపోయింది. ఈనాడు మాన్‌సూన్ సంగతి మీకు తెలుసు. ఇలాంటి పరిస్థితులు ఉన్నాయి, కాబట్టి మీరు దయచేసి మాకు స్పష్టమైన జవాబు చెప్పించండి. శాసనసభకు లక్షలు, కోట్లు రూపాయలు ఖర్చుపెడుతున్నాం, దీనికి నిమిషానికి వేలాది రూపాయలు ఖర్చుపెడుతున్నాం. అలాంటప్పుడు జవాబుదారీ ఎవరని మీకు మనవిచేస్తున్నాను.

శ్రీ బి. వెంకటేశ్వరరావు (మధిర):– అధ్యక్షా, నేను ఈరోజు ఎడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాను, దాని సారాంశాన్ని చెప్పేందుకు నాకు అవకాశం ఇవ్వండి దీనిపై అత్యవసరంగా చర్చించవలసిన అవసరం ఉంది.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:– మెడికల్ కాలేజ్ సమస్యపై హైకోర్టు ఇచ్చిన జడ్జిమెంట్‌పై కదా ఇచ్చారు? అది మూడుసార్లు డిజెలో అయింది....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- ముఖ్యమంత్రిగారు రాజీనామా ఇస్తున్నట్టుగా, ప్రధానమంత్రికి లేఖ వ్రాశారు. దానిలో ఈ సమస్యప్తై బాధ్యత వహించి రాజీనామా ఇచ్చినట్లుగా వ్రాశారు.....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా.....

శ్రీ బి. వెంకటేశ్వరరావు:- నన్ను చెప్పనివ్వండి. ముఖ్యమంత్రిగారు రాజీనామా ఇచ్చినప్పుడు వారి ఆధ్వర్యంలో ప్రవేశపెట్టబడే ఈ బిల్లులు ఎట్లా ఆమోదింపబడతాయి? దీనికి ఏమైనా రూల్స్ ఉన్నాయేమో చెప్పండి. అలాగే అధికార దుర్వినియోగం కూడా జరుగుతోంది. ట్రాన్స్‌ఫర్ చేయడం, కార్పొరేషన్ల పదవులను ఇవ్వడం జరుగుతోంది. ఇలాంటివన్నీ ఉన్నాయి. అందువల్ల ఈరకంగా జరగకుండా ఉండాలంటే తమ అధికారాన్ని ఉపయోగించి: ఎడ్జర్న్‌మెంట్ మోషన్‌ను అలౌచేయండి. నేను ఇచ్చిన ఎడ్జర్న్‌మెంట్ మోషన్ రిలవెంటా కాదా పరిశీలించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పరిశీలించానండీ....

న్యాయశాఖామంత్రి (శ్రీ డి.కె. సమరసింహారెడ్డి):- గౌరవసభ్యులకు నాది ఒక మనవి, వాళ్ళు ఏదో ఊహించుకొని చెప్పవద్దని మనవిచేస్తున్నాను. ఎందుకంటే ముఖ్యమంత్రిగారు రాజీనామా చేయలేదు. ఈ వ్యవహారం పూర్తిగా మా పార్టీకి సంబంధించిన అంతరంగిక వ్యవహారంగా నడుస్తున్నది తప్ప దానితో ప్రభుత్వానికి ఎలాంటిది లేదు, ప్రభుత్వం ఖచ్చితంగా నడుస్తున్నది — There is Chief Minister – there are Cabinet Ministers. The Government is a continuous process and it is going on as it is - అని మనవిచేస్తున్నాను. వారు చీటికిమాటికి ముఖ్యమంత్రి రాజీనామా చేశారు అని ఊహించుకొని ఇక్కడ చెప్పడం మాత్రం సబబు కాదు. రాజీనామా చేయడమంటూ జరగలేదు. అది వదలిపెట్టి బిజినెస్‌కు పోవలసిందిగా నేను గౌరవసభ్యులకు మనవిచేస్తున్నాను.

శ్రీ కె. విద్యాధరరావు (చింతలపూడి):- ఈ హౌస్ విలువను కూడా ప్రభుత్వం కాపాడే విధంగా కనపడడం లేదు. రాజీనామా జరగలేదు, ఇదంతా మా స్వంత పార్టీ వ్యవహారమని వీరు చెపుతున్నారు. ఆల్ ఇండియా ప్రసారాలలో తొమ్మిదిన్నరకు వచ్చే ఇంగ్లీషు న్యూస్‌లో, ఎనిమిదిన్నరకు వచ్చే హిందీ న్యూస్‌లో, అలాగే ఏడున్నరకు వచ్చే న్యూస్‌లో వారి కాంగ్రెస్ అబ్జర్వర్ మూపనార్‌గారే సుస్పష్టంగా చెప్పడం జరిగింది. ..

శ్రీ డి కె. సమరసింహారెడ్డి:- ఇందాకే చెప్పాను. ఇది మా పార్టీ అంతరంగిక వ్యవహారం. మీరు కానిస్టిట్యూషన్ చదవండి. రాజీనామా గవర్నర్‌గారికి ఇస్తారు. కాని ప్రధానమంత్రికి ఇవ్వరు మేము ఏదైనా చర్య తీసుకోవాలంటే —We will seek permission from the High Command —అయినంత మాత్రాన రాజీనామా చేసినట్లు అవుతుందా? He is Chief Minister అని మనవి చేస్తున్నాను. He is the Chief Minister. He has not resigned.

శ్రీ క్రె. విద్యాధరరావు:- కానిస్టిట్యూషన్ మాకు తెలియదు· తనొక్కడికే తెలుసు· తానేదో గొప్ప లాయర్ అని చెప్పుకొంటున్నారు మహానుభావా, నువ్వు గొప్పలాయర్ అయితే అయుండవచ్చు, అంతేకాని ఇలా వక్రీకరించి మాట్లాడడం పద్ధతిగా లేదు· ప్రధానమంత్రిగారికి లేఖవ్రాసింది సుస్పష్టంగా అన్ని పత్రికలలో వచ్చింది· ఫాక్స్‌ద్వారా పంపించారు· ప్రధానమంత్రి అభినందించినట్లుగా కూడా వచ్చింది· నువ్వు నైతిక విలువలను కాపాడడానికి రాజీనామా ఇచ్చినందుకు సంతోషిస్తున్నాం· శాసనసభ అయిన వెంటనే మీ రాజీనామా సమర్పించవలసింది అని ఆదేశాలు ఇచ్చినట్లుగా కూడా చెప్పారు·

(Interruptions)

What right has this Member - when I am on my legs to interrupt
8·40 and reply? స్లొకటి గమనించండి· నామీద ఎటువంటి స్ట్రిక్చర్స్ పాస్ చేయలేదు,
ఉ· రాజీనామా చేసే పనిలేదు అన్నారు· ఒకసారి ఆ మాట అని, తరువాత "నేను క్రమశిక్షణ గల కాంగ్రెస్ పార్టీ వ్యక్తిని, అధిష్ఠానవర్గం చెప్పినట్లుగా వింటాను" అన్నారు· అధిష్ఠాన వర్గంయొక్క నిర్ణయం ఏమిటో స్పష్టమయింది· రేడియో, టి·వి·లలో స్పష్టంగా వచ్చింది· రాజ్యాంగరీత్యా గవర్నరుకు రాజీనామా ఇవ్వాలి అని మంత్రిగారు అంటున్నారు· రాజ్యాంగమే తెలిసి ఉంటే అధ్యక్షా - నేనొక క్రొత్త విషయం దారిలో చూశాను· దాని వల్లనే రాజ్యాంగం అంటే వీరికి ఎంత గౌరవం ఉందో తెలుస్తుంది·The Highest Court in the land has given the Judgement. తీర్పుఇచ్చినా "నాకేమీ తెలియదు" అన్నారు· ఏమీ తెలియదని రాజ్యాంగం గురించి మాట్లాడతారా? సమర్థించడానికి చూస్తున్నారు· ఏ రాజ్యాంగం ప్రకారం అయితే కోర్టుతీర్పు ఇస్తే దానికి కట్టుబడకుండా, "మాకేమీ సంబంధం లేదు" There are no remarks - The High Court has given a clean Chit అన్న వ్యక్తికి రాజ్యంగం గురించి మాట్లాడే నైతికహక్కు ఈ మంత్రికి ఎక్కడ ఉంది? Let us not be carried away by these remarks made by this Minister - who always twists the facts. So, we are asking you to give your Ruling on the Constitutional crisis, that is in the State. ప్రభుత్వానికి ఏది ప్రయారిటీ అన్నది ఎట్లా నిర్ణయిస్తారు? వారం రోజులలో ముఖ్యమంత్రిని మార్చబోతున్నారు అన్నది స్పష్టంగా కనపడింది· ఇటువంటి పరిస్థితులలో what right has this Government got to take a decision to enact certain Bills in this House? Is there any sanctity to the proceedings of the House? As rightly said by the Hon'ble Member, Sri Vidyasagar Rao, people are talking and looking to us as loughing stock. The Chief Minister has announced his resignation in advance. But he said "After the appropriation Bill, "I am quitting" - And has been ordered to quit. Then how can be continue the business of this House Sir?

(Interruptions)

దయచేసి తమరు రూలింగ్ ఇవ్వాలి వెంటనే సభ వాయిదా వేసి రాజ్యాంగ నిపుణులతో చర్చించి తగు నిర్ణయం తీసుకోవల్సిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- Sir, I am not in the habit of twisting the facts. I am only in the habit of pointing out where there is distortion of the facts. The Hon'ble Member is only in the habit of distorting the facts. He never comes forward with the correct version of the facts. I have only pointed out that the Chief Minister has not resigned. I have made it very clear. The Chief Minister has not resigned. What has appeared in the Press as well as in the T.V. and Radio is - he said - he sought permission from the High Command. Ours is a National Party. We have got a High Command. You have no Command at all! 'మఖలో పుట్టి పుబ్బలో రాలిపోయే' పార్టీకాదు మాది వంద సంవత్సరాల చరిత్రగల పార్టీ మాది. సిద్ధాంతపరంగా గల పార్టీ మాది. రూల్ పద్ధతి ఉందా? శాసనసభను, శాసనసభ్యులను గౌరవిస్తారా? న్యాయస్థానాన్ని, ప్రతిపక్ష నాయకులను గౌరవిస్తారా? ప్రతి ఒక్కరినీ కూడా వీరు అపహాస్యం చేస్తారే. ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తారే. ప్రజాస్వామ్యవాది అయిన ప్రతివాడూ సిగ్గుతో తలవంచుకునే పరిస్థితిని రాష్ట్రంలో వీరు కల్పిస్తున్నారు. వారికి న్యాయాన్ని చట్టాన్ని గురించీ, రాజ్యాంగాన్ని గురించి మాట్లాడే హక్కు ఉందా? ఎవరు ఎక్కడ రిజైన్ చేస్తారనే ఫండమెంటల్స్ కూడా తెలుసుకోకపోతే ఎట్లా? మంత్రులు రాజీనామా చేయాలంటే ముఖ్యమంత్రికి ఇస్తారు, ముఖ్యమంత్రి గవర్నరుకు పంపుతారు. ముఖ్యమంత్రి రాజీనామా చెయ్యాలంటే గవర్నరుకు ఇస్తారు. ప్రధానమంత్రి దీనిలోకి రారు. నిర్ణయాలు తీసుకోవాలంటే మాకు కొన్ని రూల్స్, ఒక పద్ధతి ఉంది, హైకమాండ్ ఉంది మాకు. వారి నుంచి పర్మిషన్ తీసుకుంటాము. పాలసీ నిర్ణయం తీసుకోవాలన్నా హైకమాండ్ పర్మిషన్ తీసుకుంటాము. ఆ పద్ధతిలో ఇది జరిగిందే తప్ప మరొకటి కాదు. The Chief Minister is very much there. He is there very much in the Office. He continues to be the Chief Minister till his resignation is accepted by the Governor.

(ఇంటరప్షన్స్)

శ్రీ పి. నాగేశ్వరరావు (ఖమ్మం):- అది తెలుసు. గవర్నరుకి రాజీనామా ఇస్తారు. కానీ ముఖ్యమంత్రిగారు రాజీనామాకు సిద్ధపడి, వారి పార్టీ హైకమాండ్‌కు తెలిపారు. as he has rightly pointed out, he has submitted his resignation to పి.వి. నరసింహారావుగారు ప్రధానమంత్రి, దాంతోపాటు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు. He has accepted and he has complimented his (C.M.'s) intention of resignation - already he has ordered - అప్రాప్రియేషన్ బిల్లు పాస్ అయిన తరువాత రిజైన్ చెయ్యమన్నారు. ముఖ్యమంత్రిగారి ఇంటెన్షన్ మనకు తెలిసి పోయింది. పాస్‌చేసే, అప్రాప్రియేషన్ బిల్లుకు, బడ్జెట్, బిల్స్‌కు శాంక్టిటీ ఏముంటుంది?

వారంరోజుల తరువాత మార్పు జరగబోతోంది. వోట్ ఆన్ ఎకౌంట్ ఆరెనెలలకుగాను అయింది. ఇంకా ఆరునెలలు కావాలి దీనికి ఇక్కడ తీసుకునే బడ్జెట్, అప్రొప్రియేషన్ బిల్లుకు ఎవరు రెస్పాన్సిబుల్? He wants to step down. The High Command has accepted this - as he has rightly said. Then, who is responsible? The new C.M. should be responsible. Then, what is the sanctity of these proceedings? That is being asked by us. We only appeal to you Sir, to give your ruling. మీరు రూలింగ్ ఇవ్వండి. తరువాత దానిని బట్టి ఆలోచించవచ్చును. అసాధారణ పరిస్థితిలో ఉన్నాం అని దృష్టిలో పెట్టుకోండి. లేకపోతే ముఖ్యమంత్రిగారు వచ్చి చెప్పాలి.

Minister for Commercial Taxes (Sri K. Bapi Raju):- Sir, I take a very little time - I do not want to be any controversial here - ప్రభుత్వం ఉందా లేదా, రాజీనామా చేస్తున్నారు, మీ మాటకు విలువ ఉంటుందా? హామీలకు విలువ ఉంటుందా" అని గౌరవసభ్యులు చాలా ఆవేదన చెందుతున్నారు. ఇటీజ్ నాట్ సో. ప్రభుత్వపరంగా ఈనాడు ఈ శాసనసభలో చెప్పిన ప్రతిమాటకూ విలువ ఉంటుంది. అథెంటికేటెడ్‌గా చెబుతున్నాము. ఏ రకమైన ఆవేదనా వారికి వద్దు. ఒక్క విషయం తమద్వారా గౌరవసభ్యులకు ఎప్పాలి. గతంలో పార్లమెంటులో జయప్రకాష్ నారాయణ్‌వంటి మహానుభావుడు స్వర్గస్థులైనారని పి.ఎం. కండోలెన్స్ చెప్పిన తరువాత పార్లమెంట్ హౌస్‌మీద జాతీయపతాకాన్ని అవనతం చేశారు. రేడియోలో చెప్పారు. అంతకంటే నేరం భారతదేశంలో మరొకటి ఉంటుందా?

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- ఇది ఇర్రెలవెంట్ . ఈ-వెంట్స్ కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పాయింట్ ఎట్లా వస్తుందో చూద్దాము. కానివ్వండి.

శ్రీ కె బాపిరాజు:- జనతా గవర్నమెంట్ అంటే పార్ట్ ఆఫ్ ఇట్, You are not total of it-అందుకే చెబుతున్నాను. సంబంధం ఉంది. అటువంటి గవర్నమెంట్ ఉంది. కానీ ఇప్పుడు అట్లా కాదు. మా సమాధానం చెబుతున్నాము. ఏ లోటు లేదు. వినవచ్చును. We are not giving any cock and bull stories here. We are going to give the facts before the House. We can realise with all our responsibility and experience. We know where we are talking. అనేందుకు చెబుతున్నాను. ఎందుకంటే, పార్లమెంటు హౌస్ బాధ్యతారహితంగా చేసినప్పటికీ కూడా, అటువంటివి దృష్టిలో పెట్టుకుని, అటువంటి తప్పులుచేసిన వారంకాదు. చాలా బాధ్యతగా ఉన్నాము. బాధ్యతగల పార్లమెంటు నేరంచేస్తే, ఇంకా చాలా జాగ్రత్తగా ఉండి, ప్రతి మాటనూ తూకంవేసి మాట్లాడేందుకు సిద్ధంగా ఉన్నాము. పదిమంది అడిగే ప్రశ్నలకు, చెప్పవలసిన సమాధానాలు చెబుతాము. శాసనసభ గౌరవాన్ని కాపాడడానికి ఉన్నాము. ఇది రెగ్యులర్ ప్రాసెస్.

**Minister for Municipal Administration (Sri M. Narasimha Reddy):-** Sir, The Government is a continuous process. Chief Ministers come and go, see, tomorrow, if Sri Janardhana Reddy

has resigned to the party,.. he has not resigned. He has explained his intention to resign and he has asked the Party President to allow him and permit him to resign. He (the Party President) has accepted with a condition: "that after the Assembly Session is over - he will go and submit his resignation to the Governor". . Then, the Governor will accept. Then only we will say constitutionally that the resignation has been accepted and he is no more the Chief Minister and the Governor will also ask him that "Till the alternate arrangement is made, you continue in the office". So, now the C.M., is in his office till the new C.M., comes - The process has not completed. The Chief Ministers may come and go. Sir, tomorrow the Telugu Desam Party is not going to come into power. Again any Member of the Congress Party will come into Power. What has happened now? That is what I am asking to Mr. Vidyadhara Rao. What has happened now? Now we are in power. Tomorrow also we will be in power. Tomorrow also - our another Chief Minister will come, and the process will continue. There is nothing constitutional break down. There is nothing strange has happened. I do not know any reason as to why Mr. Vidyadhara Rao has asked this question.

శ్రీ పి· నాగేశ్వరరావు:- తెలుగుదేశం పార్టీ వస్తుందని మేము చెప్పలేదు· కాంగ్రెస్ పార్టీ స్ప్లిడవున్ అయితే తెలుగుదేశం స్పిన్ అవుతారని నేను చెప్పలేదు· వారి స్థానంలోకి వచ్చేవారి విధానం ఎట్లా ఉంటుందో? చెన్నారెడ్డిగారు కొంతకాలం ముఖ్యమంత్రిగా ఉన్నారు· వారు దిగగానే···

Sri M. Narasimha Reddy:- Sir, execuse me - I have forgotten to tell Sir - I do not want to tell you that another Chief Minister will come. All the majority of our Members may also ask him to continue again. That probability is also there, Sir.

శ్రీ పి· నాగేశ్వరరావు:- ఇక్కడ మనకు చాలా స్పష్టంగా తెలుస్తున్నది· - The· 8·5
Government is a continuous process and we know it. మనిషిమార్పుతోనే ఉ·
పాలసీలు మారాయి·· రేపు వారంరోజుల తరువాత మనిషి మారిపోతున్నారు· ఇప్పుడు మనం ఏదో ఇన్‌టెన్షన్‌తో ఈ బిల్లు పాస్ చేస్తున్నాము· రేపు వచ్చే ముఖ్యమంత్రి దీనితో కమిట్ అవ్వాలనే 'సిద్ధాంతం ఎక్కడ ఉన్నది? చాలా ప్రమాదకరమైన పరిస్థితిలో మనరాష్ట్రం వున్నది . ఈ ద్రవ్యవినియోగ బిల్లును ఆమోదించే దానికి భవిష్యత్తులో వచ్చేవారు కట్టుబడి వుంటారా? తమరు రూలింగ్ ఇవ్వాలి·

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఒక మనవి. I remember an indicence as to what has happened in the Parliament. పార్లమెంట్ సెషన్ జరిగేప్పుడు కూడా వి.పి సింగ్‌గారు రిజైన్‌చేసి చంద్రశేఖర్ పదవిలోకి వచ్చినట్లు నాకు ఇంకా జ్ఞాపకం. గవర్నమెంట్ వచ్చినప్పుడు పార్లమెంట్‌యొక్క పెర్‌ఫార్మెన్స్ – still I remember it Sir. The job that is the business that is stipulated before the Parliament that went on, because it is a continuous process. డిఫరెంట్ పార్టీగా పెట్టుకుని – ఆ పార్టీనుంచి వచ్చినా ఇదే జరిగింది ఇక్కడ సమస్య అది కాదు. ఇక్కడ ఏమి ఉన్నదంటే I am trying to point out that after all- బిజినెస్ 29 వరకు వున్నది. That atipulated business we are having from 23rd to 29th and between 23rd and 29th, much water has to flow. Sir, from 23rd there may be a change within the view of our High Command and they may ask him (the present C.M.) to continue. Sir, the business of our Legislature which is posted before us - it will continue till his resignation is submitted to the Governor and it is accepted by the Governor and evenafter its acceptance, as my friend has put it, till the alternative arrangements are made, the existing Chief Minister will be asked to continue and that is the procedure Sir, I am quoting the general procedure herewith us. There is no difficulty here. Everything that is being transacted in this House is absolutely a legal business. There is nothing wrong. So Sir, let us geton with the business. Let us geton with he regular business.

శ్రీ ఎన్. చంద్రబాబునాయుడు (కుప్పం):- ఇప్పుడు మంత్రి సమరసింహారెడ్డిగారు మేము రాజీనామా చేయలేదు అన్నారు. నరసింహారెడ్డిగారు మాత్రం చాలా క్లియర్‌గా చెప్పారు పార్టీ ప్రెసిడెంట్‌గారిని మేము అడిగాము. 'మా ముఖ్యమంత్రిగారు రాజీనామా చేస్తున్నారని ఆయన కూడా ఒప్పుకున్నారు. మార్పు కూడా స్థిరం అయిపోయింది. అంతా అయిపోయిందని ఆయన చెప్పారు. క్రొత్త ముఖ్యమంత్రి వస్తారు. మరల అవుతాయని వారు చెప్పారు. 'మరల మేము వస్తాము, మీరు రారు' అని అన్నారు. ఇప్పుడు మేము రావాలని కోరుకోవడం లేదు. మరల ప్రజలు కావాలంటేనే వస్తాము.

(అంతరాయం)

తొందరపడకుండా వుండండి. వారికి ధైర్యం వుంటే ఎన్నికలు పెట్టమనండి. ఎవరు వస్తారో ఈ రోజే తేలిపోతుంది. ఎప్పుడో అవసరం లేదు. ఇంతకుముందు చంద్రశేఖర్‌గారి గవర్నమెంట్ వున్నప్పుడు 24 గంటలలోనే అప్రాప్రియేషన్ బిల్లు పెట్టి ఆయనను ఇంటికి సాగనంపిన సాంప్రదాయం ఈ కాంగ్రెస్ పార్టీకి దక్కింది. చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు రు 1-90 పైసలకు బియ్యం ఇస్తామని హౌస్‌లో ఎన్నో చెప్పారు. ఈ ముఖ్యమంత్రిగారు రు. 3-50 పైసలకు కిలోబియ్యం ఇస్తాము అని చెప్పారు. నక్సలైట్స

విషయంలో ఆ రోజు ఆయన ఒక పాలసీ, ఇప్పుడు ఒక పాలసీ పెట్టారు. అదే మాదిరిగా కరెంట్ విషయం ఆలోచిస్తే ఆయన ఒక పాలసీ చెప్పారు. కరెంట్ ఛార్జీలు పెంచారు. దీనిని బట్టి చూస్తే మాకు క్లియర్‌గా అర్థం అవుతున్నది ఏమిటంటే ముఖ్యమంత్రులు మారుతున్నప్పుడు పార్టీ ఒక్కటే అయినప్పటికీ ఎంటైర్ పాలసీ మారుతున్నది. ఇందులో సందేహం లేదు. ఈ పరిస్థితులలో మనం ఈ బిజినెస్‌ను అంతా నడుపుకొని ఇర్రెగ్యులర్ అయిపోతే రేపు ఇక్కడ వచ్చే హామీలను ఎవరు పట్టించుకుంటారు? ఇప్పుడు ఇక్కడ మంత్రులు వున్నారు. వీరురేపు మంత్రులుగా ఉంటారా? ఎంతమంది వుంటారో, ఎంత మంది పోతారో, క్రొత్తవాళ్ళు ఎంతమంది వస్తారో తెలియదు.

(అంతరాయం)

నేను తమరిని కోరేది ఏమిటంటే అప్రాప్రియేషన్ బిల్లు పెట్టండి. సమరసింహారెడ్డిగారు 29వ తేదీవరకు బిజినెస్ వున్నదన్నారు. మనం బిజినెస్ ట్రాన్సాక్షన్ చేసేదానికి శాంక్టిటీ లేదు. అప్రాప్రియేషన్ బిల్లు పెట్టండి. లేకపోతే రేపు పెట్టండి. మేము పాస్ చేస్తాము. ముఖ్యమంత్రిని ఎన్నుకోండి. క్యాబినేట్‌ను ఫార్మ్ చేసుకోండి. మరల తిరిగి అసెంబ్లీ సమావేశాలు జరపండి. ప్రజల సమస్యలను మనం చర్చించుకుందాము. దానికి శాంక్టిటీ వుంటుంది. తమరు ఆలోచన చేయాలి. కరువు, కాటకాల సమస్య, పవర్ కట్, ధరలు పెరుగుదల మున్నగు సమస్యలమీద చర్చ జరగాలి. రాయలసీమ ఇష్యూ, ఆంధ్రా ఇష్యూ ఉన్నది. ఇవన్నీ మాట్లాడుకోవాలంటే క్రొత్త మంత్రివర్గాన్ని ఎన్నుకోండి మేము కూడా వారికి సహకరిస్తాము

శ్రీ డి. శివరామరాజు (అత్తిలి):- అధ్యక్షా, లోగడ అనేక సందర్భాలలో ముఖ్యమంత్రులు మారినప్పుడు ఒక వారంరోజుల ముందో, 15 రోజులముందో పాలసీగా ఎగ్జిక్యూటివ్ ఫంక్షన్స్ రీసర్క్యులేట్ చేసిన సందర్భాలు వున్నాయి. ముఖ్యమంత్రులు మారిపోయేప్పుడు ఆయన స్వలాభం కోసం ఏమయినా చేసుకుని వుంటారేమో అనే ఉద్దేశ్యంతో క్రొత్త ముఖ్యమంత్రి ఫైల్స్‌ను రీ సర్క్యులేట్ చేయించుకునే సాంప్రదాయం వున్నది ఆ పద్ధతి నడుస్తూ వుంటే ఈ గౌరవసభలో ఏమి జరిగినా శాంక్టిటీ ఏమి వుంటుంది?

శ్రీ కె. బాపిరాజు:- స్పీకర్ సర్, వారు అడిగిన తరువాత ప్రభుత్వం అనుకుంటే నేను ఒక క్లారిఫికేషన్ ఇస్తున్నాను. ఈ ఫ్లోర్‌లో ఏ పార్టీ వారయినా ఏది గురించి చర్చించడానికి ఇంతో, అంతో అర్హత వుందేమో కానీ తెలుగుదేశం పార్టీకి మాత్రం ఆ అర్హత లేదు. ఎందుకంటే 30 మంది మంత్రులను సస్పెండ్‌చేసి రాష్ట్రాన్ని వదిలిపెట్టి ఢిల్లీ వెళ్లిన వాళ్లు కూడా మాట్లాడడం అంటే దానికి మేము సమాధానం చెప్పడానికి సిద్ధంగా లేము.

శ్రీ కె. విద్యాధరరావు:- పాలసీలు మారలేదు. ముఖ్యమంత్రులు మారలేదు.

(ఇంటరప్షన్స్)

శ్రీ ఎ. నరేంద్ర (హిమయత్‌నగర్):- అధ్యక్షా, మంత్రులు ఆరోపించుకోవడం నాకు ఏమీ అర్థంగావడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఎమోషనల్‌గా పోవలసిన అవసరం లేదు Nobody can twist facts or nobody can wipe out the facts....this should nct become an endless issue. Leave it there please.

శ్రీ ఎ నరేంద్ర:- అధ్యక్షా. సమరసింహారెడ్డిగారు మాట్లాడుతూ అందరు వున్నారని అన్నారు. బాగానే వున్నది అన్నీ సవ్యంగా జరుగుతాయని చెప్పారు. టెక్నికల్‌గా చాలా బాగానే వున్నది. కానీ వాస్తవంగా అది అమలు అవుతుందా అనే అనుమానం అందరిలో వున్నది అనేక సందర్భాలలో నిర్ణయించిన విషయాలు కూడా అమలు చేయలేని పరిస్థితిలో ప్రభుత్వం వున్నది అయినా ఇప్పుడు మంత్రులు ఎక్కువగా సభలో కనబడుతున్నారు కానీ సభ్యులు ఎవరు లేరు ఇక్కడ చూస్తేనేమో అసెంబ్లీ ఎదురుగుండా ఇంకో వాతావరణం వున్నది. మంత్రి ఎండలో కూర్చున్నారు. ఎందుకు కూర్చున్నారో ఇంతవరకు ఎవరికీ అర్థం కాలేదు. ఆ విధంగా సభ నడుస్తూ వున్నది. ముఖ్యమంత్రిగారు ఏమో డైలమాలో వున్నారు. ఎక్కడకు వెళ్ళారో, ఎక్కడ వున్నారో తెలియని ఇలాంటి పరిస్థితులలో సభను నడిపి నిర్ణయాలు చేసుకొని ఏవిధంగా ముందుకు వెడతాము? ఈ విషయాన్ని రూలింగ్ ద్వారా తెలియజేయాలి. సభ్యులు ఏమో సెక్రటేరియట్‌లో కొంతమంది, ఇక్కడ మూపనార్ దగ్గర కొంతమంది, ఇంకోచోట కొంత మంది వున్నారు. ఈవిధంగా వుంటే నిర్ణయాలు తీసుకొని ఏవిధంగా సభను నడపగలుగుతున్నాము నిజంగా అనూహ్యమైన చరిత్రను మనం సృష్టిస్తున్నాము. ఈ చరిత్రను సృష్టించడం అనేది మొట్టమొదటిసారి ఆంధ్రరాష్ట్రంలోనే అనుకుంటాను. ఇది మంచిది కాదు. తమరు వెంటనే రూలింగ్ యివ్వండి.

9.00 ఉ. శ్రీ పి. రామయ్య(నిడుమోలు):- అధ్యక్షా, రెండు, మూడు రోజుల క్రితం ముఖ్యమంత్రిగారు ఏమన్నారంటే "హైకోర్టు నన్ను ఏమీ అనలేదు" అన్నారు.

(ఇంటరప్షన్స్)

చెప్పనివ్వండి నన్ను. ఆల్ఇండియా కాంగ్రెస్ అధ్యక్షుడికి వ్రాసిన లేఖలో The High Court has made some references about me. అన్నారు. 'నేను రాజీనామా చేస్తాను పర్మిషన్ ఇవ్వండి' అని అడిగారు. రాష్ట్రంలో ఉన్న ఈ పరిస్థితులలో కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ సమిష్టి బాధ్యత డైల్యూట్ అయింది. It is being diluted to others ends - the administration has been diluted to other ends - అందువల్ల దానిగురించి చర్చించవలసిన అవసరం ఉంది. అడ్జర్న్‌మెంట్ మోషన్ ఇచ్చాము. అనుమతించి, చర్చించాలని మనవి చేస్తున్నాను.

Sri P. Ashoka Gajapathi Raju:- Sir, I will not repeat what any Member has said. Under the circumstances there is a precedence. It is imperative that whoever is the Chief Minister - has the financial and Budgetary support to his policy - and to his party policy. It is there before the party. There has been a precedence Sir, that, in Parliament, when in one Accounting year, two Vote on Accounts were taken

and then the Budget was passed. Then, it would be nice for this Government if it comes with an 'Appropriation Bill -' takes vote on Account for two months. Let the now Chief Minister come and let a fresh Cabinet come.. We are committed to this House. That is what the Parliamentary democracy is all about Sir. They can take the Vote on Account for two months. We have no objection Sir. Probably his policy, we will know Sir. Please ask this Government to do so Sir. Please direct the Government to do so sir.

(ఇంటరప్షన్స్)

పురపాలక పరిపాలనా వ్యవహారాలశాఖా మంత్రి (శ్రీ ఎం· నరసింహారెడ్డి):- ఒక్కమాట అధ్యక్షా అశోకగజపతి రాజుగారు చెప్పారు· When the vote on Account took place. ఆ రోజు కూడా చంద్రశేఖర్‌గారు రిజైన్ చేస్తే ఆనాడు మైనారిటీ గవర్నమెంట్ ఉంది· When we are in majority. మోషన్ ఆఫ్ -థాంక్స్ టు ది ప్రెసిడెంట్ మీద కాంగ్రెస్‌పార్టీ సపోర్ట్ చేస్తుందా, లేదా అనే అనుమానం వచ్చినప్పుడు రిజైన్ చేశారు· అటువంటప్పుడు పార్లమెంటులో బడ్జెట్ పాస్ కాకపోతే ఆర్థికపరంగా చిక్కు వస్తుందని తొందరగా సమావేశాన్ని పెట్టి, ఓట్ ఆన్ ఎకౌంట్ పాస్‌చేయించి, అప్రోప్రియేషన్ పాస్ చేయించి, పార్లమెంట్ సమావేశాలను రద్దుచేశారు· కానీ ఇప్పుడు మేము మెజారిటీతో ఉన్నాము మైనారిటీ కాదు· This Government will continue. These Members will stay there. Most probably, this Chief Minister will continue or some other man will come but there is no Constitutional crisis as such. అంతేకానీ రాజ్యాంగ సంక్షోభం ఏమీ లేదు

(ఇంటరప్షన్స్)

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- అధ్యక్షా, ఒక్కమాట చెప్పి కూర్చుంటాను· బేసికల్‌గా మంత్రిగారు చెప్పినట్లు - కేవలం అప్రోప్రియేషన్ బిల్లుకోసం మాత్రమే చూస్తున్నాము అన్నారు· I will resume my seat Sir - He has gone on record. అంటే ముఖ్యమంత్రిని ·······

శ్రీ ఎం నరసింహారెడ్డి:- పార్లమెంటులో అప్పుడున్న పరిస్థితులు ఇప్పుడు అసెంబ్లీలో లేవు· మెజారిటీ ఉంది· కంప్లీట్ బిజినెస్ చెయ్యగలము···

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- కానిస్టిట్యూషనల్ వేలిడిటీ ఉంటుందా? అప్రోప్రియేషన్ బిల్లు పాస్‌కాకుండా ముఖ్యమంత్రిని మారిస్తే బాగుండదు అన్నారు నరసింహారెడ్డిగారు అది ఇంటర్నల్ ప్రాబ్లెమ్ అన్నారు· శాసనసభ ప్రారంభం కాకముందరే మార్చుకుంటే సంబంధం లేదు· పార్లమెంట్ సెషన్ ఉన్నప్పుడు, ప్రెసిడెంట్ రూల్ పెట్టే ముందు బడ్జెట్ పాస్‌చేస్తే they will black-mail the Prime Minister of

India..that it will not be passed. సమస్య ఏమంటే అప్రాప్రియేషన్ బిల్లు కోసం అది. ఆ తరువాత 'ఇంటికి వో నాయనా' అన్నారు. మంత్రులు ఈలోగా ప్రతి రోజు క్రొత్త క్రొత్త జీ.వో.లు ఇవ్వవచ్చును. జరిగే అవినీతి కార్యక్రమాల సంగతేమిటి? రాష్ట్రం ఏమవుతుంది? ప్రెసిడెంట్ రూల్ మాత్రమే శరణ్యం. కనీసం అప్రాప్రియేషన్ బిల్లు పాస్ చేసుకునే ఎతురత లేదు. దీనిలో కూడా ఫెయిల్ అయినారు. అప్రాప్రియేషన్ బిల్లు కోసమే కూర్చోబోతున్నారు. అప్రాప్రియేషన్ మాత్రమే దృష్టిలో పెట్టుకుంటే, తెలంగాణా, రాయలసీమ సమస్యలు ఏం కావాలి? ప్యానల్ టీచర్స్ సమస్యలు ఎట్లా? ఎంతో కాలంగా చూస్తున్నారు. రోశయ్యగారు బయట ఉంటే, "మేము సంయుక్తంగా ఉన్నాము, మా నాయకుడు ఉన్నారు. ప్రతిపక్షాల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తాము" అనే నైతిక ధర్మం ఏముంది?

Mr. Deputy Speaker:- There is no need for a long lecture. Please sit down.

(ఇంటిరప్షన్స్)

ప్లీజ్ రెస్యూమ్. రెండు పక్షాలనుంచి సభ్యులు వెలిబుచ్చిన అభిప్రాయాలలో on the question of facts, there is no difference or no variations. కాకపోతే ప్రతిఒక్కరు తమ యాంగిల్‌లో చెప్పారు కనుక, Facts are settled and admitted. Nobody can distort or dispute them now. ముఖ్యమంత్రి గారు తాను పదవికి రాజీనామా ఇవ్వదలచుకున్నానని హైకమాండ్ పర్మిషన్ కోరారు. హైకమాండ్ అందుకు అప్రిషియేట్ చేస్తూ, అసెంబ్లీ సెషన్ ముగిసేదాకా ఉండి, ఆ తరువాత రాజీనామా చేసేందుకు అనుమతి ఇచ్చారని ఫ్యాక్ట్స్ వచ్చాయి. నిర్ధారణ అయింది. ఆ పరిస్థితులలో ముఖ్యమంత్రిగారికి సభలో మెజారిటీ పోయి ఆయన తప్పు కోవడం లేదు ఆయన గవర్నరుకు రాజీనామా పత్రం ఇస్తే, అంగీకరించడం, ఆయన కేర్‌టేకర్ గవర్నమెంట్‌గా కంటిన్యూ కావడం లేదు. It is a fulfledged Government and now continued with absolute majority in the House. He may desire to step down at any time on any issue - or at his own will and pleasure.When he wanted to step down, his High Command wanted him to stay till such time and step down at that time and I think there is no Constitutional crisis and there is no obstruction to the Business in the House - or difficulty for the business in the House. Collective responsibility is there - Constitutional functioning is there - fulfledged Government is there. All Assurances given by this Government will certainly be carried out and followed by the next Government. Because it is obvious that the same Party Government is coming into power again. All parties are agreeing that and accepting that and that position is obvious for us.

Therefore the Members need not be agitated on that. They need not have any doubt about that and the business transacted here will have full effect and good results and let us proceed by taking the business in an orderly manner without wasting time on this and let us close this issue here.

We shall proceed to the Question Hour now. Question No: 7202 please.

## ప్రశ్నలు - వాగ్రూప సమాధానములు

### DECLINE IN INVESTABLE SURPLUS OF T.T.D.

221-

*7202-Q.-Sarvasri P. Shankar Rao(Shadnagar), T. Purushothama Rao (Warangal) and C. Narsi Reddy (Makthal):- Will the CHIEF MINISTER be pleased to state:

(a) whether it is a fact that the investable surplus of the T.T.D. is declining year after year due to the thrusting of secular projects on the T.T.D. by the Government.

(b) if so, what is the percentage of income of the T.T.D. spent on drainage, roads, educational institutions hospitals, etc., and the unfulfilled items on commitment of hand; and

(c) whether the Government propose to dispense with the diversion of T.T.D. funds for non-religious purposes?

On behalf of the Chief Minister, Minister for Commercial Taxes (Sri K. Bapi Raju):- (a) No Sir.

(b) Does not arise, Sir.

(c) No Sir.

శ్రీ టి. పురుషోత్తమరావు:- అధ్యక్షా, తిరుమల తిరుపతి దేవస్థానం నిధులను 9.10
విద్యాలయాలప్పైన, హాస్పిటల్స్‌పైన ఇంకా ఏ ఏ స్కీములు క్రింద ఈ సంవత్సరం శాంక్షన్ ఉ.
చేశారు? దేవాలయ పరిధిలోపల ప్రభుత్వ ఆదేశాలమేరకు ఏ, ఏ స్కీముల క్రింద ఖర్చు
పెట్టారు?

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, ప్రభుత్వ ఆదేశాలమేరకు ఖర్చుపెట్టడం ఎప్పుడు జరగలేదు The T.T.D. Board is an autonomous institution. They are at liberty to make resolutions. The Government will only guide them. రాటిఫికేషన్ ఇచ్చి జి ఓ.ద్వారా వారు ఇచ్చిన కార్యక్రమాన్ని రెగ్యులరైజ్ చేయడానికి అడ్మినిస్ట్రేషన్ ఉపయోగపడుతుంది. కానీ Nowhere, the Government encroached their administration. తరువాత వారు ఏ, ఏ రీతిలో ఖర్చు పెడుతున్నారని అడిగారు. I want to mention some points. The expenditure incurred regarding construction of guest houses and choultries is 10.5%. Regarding Arjithas it is 3.6%. Regarding Proksham it is 10.4%. Regarding salaries and wages it is 13.5% Regarding repairs and maintenance it is 1.5%. Grants given to independent bodies including Dharma Prachara Samsthas come to 3.2%. Administrative expenditure is 3.2%. The expenditure incurred regarding maintenance of educational institutions etc., is 6%. దేవస్థానానికి వచ్చిన ఆదాయం తగ్గుతుందనే ఆవేదన వెలిబుచ్చారు. అలాంటిది ఏమీ లేదు. ఏ రకంగా దేవస్థానం ఆదాయానికి ప్రభుత్వం చేసిన ట్రస్ట్‌వల్ల కానీ, సెక్యులర్ ప్రోగ్రామ్స్‌వల్ల కానీ నష్టం జరగడం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు (పుత్తూరు):– ప్రతి సంవత్సరం వాళ్ళ ఖర్చులకు పోగా మిగిలింది రు. 5 కోట్లు, రు. 10 కోట్లు ఇలా ఫిక్స్‌డ్ డిపాజిట్ వేస్తున్నారు. ఈ రోజు అది బడ్జెట్‌లో చూపలేదు. క్వశ్చన్ 'ఏ'లో ఇన్‌వెస్టబుల్ సర్‌ప్లస్ అంటే దానిని ఏదన్నా ఫిక్స్‌డ్ డిపాజిట్ వేస్తున్నారా, లేదా? ఈ సంవత్సరం లోటు బడ్జెట్‌గా వచ్చింది. ఎందుకు ఆవిధంగా వచ్చింది? రు. 140 కోట్లు దాదాపు దేవస్థానం ఆదాయం పెరిగింది. ఖర్చులు ఎక్కువగా పెంచారు. ఫిక్స్‌డ్ డిపాజిట్ ఈ సంవత్సరం చేశారా? బడ్జెట్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ ఐటం ఎక్కడా లేదు. గత సంవత్సరం కంటిన్యూయస్‌గా రు. 5 కోట్లు, రు.10 కోట్లు వేస్తూ వచ్చారు. మరి ఈ ఏడాది ఫిక్స్‌డ్ డిపాజిట్ వేయకుండా ఎందుకు మన్నారు? ఇంకో డిపాజిట్ డ్రా చేసుకుంటున్నారని పత్రికలలో వస్తూ వున్నది. వున్న ఖర్చులు చాలవా? రు. 140 కోట్లు అయినప్పటికి కూడా ఫిక్స్‌డ్ డిపాజిట్ డ్రా చేసుకుంటు న్నారు. దేవస్థానం ఆదాయం ఎంత? ఖర్చు ఎంత? పర్సంటేజ్ వద్దు. అమౌంట్ చెప్పాలి. కన్‌స్ట్రక్షన్‌కు ఎంత ఖర్చు పెడుతున్నారు? కన్‌స్ట్రక్షన్‌కు పోయిన సంవత్సరం, ఈ సంవత్సరం బిల్డింగుంకు కానీ, కళ్యాణ మండపాలకు కానీ, గెస్ట్‌హౌస్‌లకు కానీ ఎంత పెంచారు? కన్‌స్ట్రక్షన్‌వైజ్ నిధులు పెరిగాయి. ఉన్న ఫిక్స్‌డ్ డిపాజిట్స్ డ్రా చేస్తారా?

శ్రీ కె. బాపిరాజు:– అధ్యక్షా, దీని ఆదాయం 1989–90వ సంవత్సరం రు. 151 కోటి 76 లక్షలు. 1990–91వ సంవత్సరం రు. 185 కోట్లు 61 లక్షలు. 1991–92వ సంవత్సరం రు 190 కోట్లు 13 లక్షలు పెరిగింది. అయితే ఆయన డిపాజిట్ వేయలేదని గతంలో రు.5 కోట్లు చేశారు. ఇప్పుడు ఎందుకు వేయలేదన్నారు. దానిని నేను పరిశీలన చేస్తాను. కానీ వారు మిగతా ఎక్స్‌పెండిచర్ గురించి అడగడం జరిగింది. వివరంగా చెప్పాను. ఇంక ఇంతకంటే వివరణ అవసరం లేదు.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- ఇంతకుముందు ప్రతి సంవత్సరం ఫిక్స్‌డ్ డిపాజిట్ చేస్తున్నారు బడ్జెట్‌లో పెడుతూ వచ్చారు. ఈ ఏడు బడ్జెట్‌లో ఫిక్స్‌డ్ డిపాజిట్ పద్దే లేదు. లోటు బడ్జెట్ వచ్చిందని ఇంతకుముందు వేసిన ఫిక్స్‌డ్ డిపాజిట్ డ్రా చేసుకుంటున్నారు. ఆ పరిస్థితి ఎందుకు వచ్చింది?

శ్రీ కె. బాపిరాజు:- ఫిక్స్‌డ్ డిపాజిట్ వాడుకునే అవసరం మాకు లేదు. అయితే ఫిక్స్‌డ్ డిపాజిట్ పూర్వం నేషనలైజ్డ్ బ్యాంకులలో కూడా డిఫరెంట్ పార్ట్స్ ఆఫ్ ద స్టేట్స్‌లో అక్కడక్కడ పెట్టేవారు ఇప్పుడు టి.టి డి. వారు అలా పెట్టకూడదు, కేవలం తిరుపతిలోనే పెట్టుకోవాలని అనుకున్నారు కాబట్టి May be they are drawing that amount from that place. If at all, there is anything, it will, definitely, be examine. I give proper instructions to the Executive Officer and others in this regard.

శ్రీ జి. ముద్దుకృష్ణమనాయుడు:- మేము అడిగింది అదికాదు. ఎక్కడనో దాచివేసి అది మెచ్యూర్ అయినప్పుడు తీస్తే మేము తప్పు అనడం లేదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఫైనాన్స్ పొజిషన్ వీక్ అవుతున్నదని అడుగుతున్నారు.

శ్రీ కె. బాపిరాజు.- ఫైనాన్స్ పెరిగిందని ఇప్పుడే చదివాను అప్పుడు ఆయన కూడా తలవూపారు.

శ్రీ టి. బాల్‌రెడ్డి(కార్వాన్):- పుణ్యక్షేత్రం అయిన తిరుమలకు లక్షలాది ప్రజలు రావడం జరుగుతూ వున్నది. తిరుమల దేవస్థానమే గాకుండా క్రింద తిరుపతి వున్నది. అక్కడ అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థకు ఎంత డబ్బు కేటాయించడం జరిగింది? డ్రైనేజ్ పనులు జరగకుండా అక్కడ టౌన్‌లో ఎవ్వరయినా ఆక్షేపణ చేయడం జరిగిందా? కోర్టుకు వెళ్ళారా? కోర్టుకు వెళ్ళినట్లయితే ఆ స్టేను తొలగించి అండర్‌గ్రౌండ్ డ్రైనేజ్ సిస్టం పనిని ఎప్పుడు పూర్తిచేస్తారు?

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా, అది మునిసిపాలిటీ పనే అయినప్పటికి కూడా తిరుపతి దేవస్థానంకు దేశవ్యాప్తంగా ప్రజలందరు వస్తారు కాబట్టి డ్రైనేజ్ పెసిలిటీని ఇంప్రూవ్ చేయాలనే ఉద్దేశ్యంతో సుమారు రు. 8 1/2 కోట్లు యివ్వాలని జి.ఓ. ఇష్యూ చేయడం జరిగింది. జి.ఓ. నెంబరు 106. అది ఆయనకు తెలుసు. ఆయన చాలా గౌరవంగా అడిగారు. విశ్వహిందూపరిషత్ వారు ఈ డబ్బును మునిసిపాలిటీ వాడకూడదు. కేవలం దేవస్థానం తరఫుననే పెట్టాలని స్టేఆర్డర్ తెచ్చారు. అందుకే ఆ డబ్బును ఏ రకంగాను దేవస్థానం నుంచి యివ్వడం జరగలేదు.

శ్రీ టి. బాల్‌రెడ్డి:- అది పుణ్యక్షేత్రం. లక్షలాది మది వస్తూవుంటారు. స్టే తొలగించడానికి ఏమి ప్రయత్నం చేస్తున్నారు? ఎప్పుడు స్టే వచ్చింది? రు. 8 1/2 కోట్లు ఇచ్చామని చెబుతున్నారు కానీ, ఖర్చు పెట్టకుండా కేవలం విశ్వహిందూ పరిషత్‌ను బదలాం చేస్తే ఎలా?

శ్రీ కె. బాపిరాజు:- విశ్వహిందూ పరిషత్‌వారు ఆ డబ్బును ఈ రకంగా వాడకూడదని స్టే తెచ్చారు. వారు అడిగినా, అడగకపోయినా పరీక్షా జరుగుతూ వున్నది. It is a

legal process. The Advocate is on record and he is also working. I will be grateful to the Hon'ble Member if he also pleads with the Vishwa Hindu Parishad to withdraw the case so that we will be able to grant immediately.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- దేవస్థానం వాళ్ళు ఎయిర్‌పోర్ట్ కట్టడానికి కూడా డబ్బులు ఇస్తాము అన్నారు· దేవస్థానం క్రిందవున్న ప్రాపర్టీని ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగించాలి కానీ, ఈ విధంగా ఇల్లీగల్‌గా, రాజ్యాంగ వ్యతిరేకంగా, ఏరోడ్రోం కట్టిస్తాము, డ్రైనేజ్ కట్టిస్తాము, ఇతర మతసంస్థలకు ఇంకేదో చేస్తాము అనుకోవడం మంచిది కాదు ఎయిర్‌పోర్ట్‌కు, వాటికి, వీటికి ఇస్తామని టి·టి·డి· ఛైర్మన్‌గారు చెప్పారు· ఆ పద్ధతి మంచిది కాదు· ఇంతవరకు ఇచ్చిన వాటి గురించి వివరణ ఇస్తే బాగుంటుంది·

Sri K. Bapi Raju:- It is a fact that a G.O. has been given. They have agreed to give a loan of six crores of rupees. It is repayable. The guidelines are not framed.

Sri Ch. Vidyasagara Rao:- How can you attach that amount? How could you issue that G.O.? That G.O. has to be quashed immediately. You are not supposed to issue that G.O.

Sri K. Bapi Raju:- It is to provide better amenities for the pilgrims.

Sri Ch. Vidyasagara Rao:- How are you authorised to spend at the cost of the TTD money? ప్రజలు ముడుపులు ఎందుకు చెల్లిస్తారంటే ధార్మిక కార్యక్రమాలకోసం అనే భావనతో డబ్బును చెల్లించుకుంటారు· వెంకటేశ్వరస్వామి వారి పాదాల దగ్గర పెడతారు అది ధార్మిక కార్యక్రమాలకు ఉపయోగించాలి కానీ, ప్రభుత్వం ఉపయోగించుకోడానికి వీలు లేదు దానికి ఒక ప్రత్యేకత వున్నది·

Sri K. Bapi Raju:- Why do not you have patience to hear me. Again and again you will get up? I will answer you. ఏరోడ్రోం, డ్రైవ్‌వేస్టేషన్, ఫైవ్‌స్టార్ హోటల్ ఇలా ఏవో కడతామంటారు·

· మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- దేవస్థానానికి వచ్చే ప్రయాణీకుల ఉపయోగార్థం కడతాం అంటున్నారు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఇద్దరు భార్యలకూ సీట్లు వుంటాయా, లేక ఒక్కరికేనా?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- యాత్రికుల సౌకర్యార్థం·

Sri K. Bapi Raju:- Mr. Speaker, Sir, it is intended to provide better amenities.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు: - అధ్యక్షా, ఒక్క విషయం The Hon'ble Minister has to say that. How they are authorised to spend money at the cost of TTD? ఫైవ్‌స్టార్ హోటల్ కట్టించండి· బార్ అండ్ రెస్టారెంట్ కట్టించండి·

శ్రీ కె బాపిరాజు:- స్పీకర్ సర్, Why can't you have patience to hear me? Speaker Sir, ఇప్పుడు రు·6 కోట్లు లోన్ ఇవ్వడం జరిగింది· Again it is the resolution of the T.T.D. Resolution copy also is brought here. It is an autonomous body and they have felt that it is more useful for international pilgrims. ఇంటర్నేషనల్ పీపుల్స్ రావడానికి అవకాశం వుంటుంది· బోయింగ్స్ అన్నీ రావడం కోసం That too, they are sparing as loan only and it is repayable. So, I do not think it is a waste. ఏదో వేస్ట్ అని చెప్పారు· అంతర్జాతీయ ఖ్యాతి వస్తే సంతోషపడాలి కానీ ఇంత కన్సర్వేటివ్‌గా ఎందుకు వుంటారో అర్థం గావడం లేదు·

శ్రీ సిహెచ్ విద్యాసాగరరావు:- దానికి చట్టం ఉంది· రాజ్యాంగపరంగా హక్కులున్నాయి· It is a violation of constitutional right. 9·20

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- పిలిగ్రిమ్స్‌ని ఎక్కువ మందిని అట్రాక్ట్ చేయవచ్చు కదా? వారి ఉపయోగం కోసం చేయవచ్చు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- ఇప్పుడు అప్పు తీసుకుంటూ మళ్ళీ చెల్లిస్తామంటున్నారు· మీరు మంత్రిగారిని కరెక్టు చేసే ప్రయత్నం చేస్తున్నారు· దయచేసి కాదు· ప్రభుత్వ ఎక్స్‌చెకర్‌కి పోదు· వేరే పర్పస్‌కు పోతుంది· It is an illegal G.O. You must withdraw it. It is a serious issue. ఒక మతానికి సంబంధించిన వారి హక్కులను కాలరాచినట్లు, మీరు అనవసరంగా పెట్టారు· ఆ దృష్టితో ఒకసారి ఆలోచించండి· Not only in the State, but also throughout the country agitation will start if you do not withdraw the G.O. Through you, Hon'ble Deputy Speaker Sir, ఇమీడియట్గా మంత్రి గారిని ఆ జి·ఓ·ను విత్‌డ్రా చేసుకోమని కోరుతున్నాను· రాజ్యాంగబద్ధంగా ఏ విధంగా వర్తిస్తుందో వివరంగా చెప్పండి· How can you take the amount?

శ్రీ కె· బాపిరాజు:- ఇప్పుడే మునిసిపాలిటీ గురించి చెప్పాము· రు· 8·50 కోట్లు ఇచ్చాము అన్నప్పుడు ఇలా స్టే ఆర్డర్ తెచ్చారు విశ్వహిందూ పరిషత్ అంటే దానిమీద ఏ చర్య తీసుకుంటారో తీసుకోవాలన్నారు· మునిసిపాలిటీకి డ్రైనేజ్ సిస్టం ఎందుకు ఇవ్వాల్సి అయ్యామంటే పిలిగ్రిమ్స్‌కు బెటర్ ఫెసిలిటీస్ చేయాలని చెప్పి .In the Act it is clearly stated for constructions, roads - రోడ్స్‌కి ఇవ్వాలని యాక్ట్‌లో క్లియర్‌గా ఉంది· I will pass on the book to him. He is an advocate. He can conveniently read. I am assuring the House that there is nothing to re-consider and to quash the order.

కరెక్టుగా యాక్టుప్రకారంగా ఉందని తమరిద్వారా చెబుతున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఇతర మతస్థులకు డబ్బు ఖర్చు చేయవలసిన అవసరం ఏమి వచ్చింది?

శ్రీ టి. పురుషోత్తమరావు:- మంత్రిగారు దయచేసి సమాధానం స్పష్టంగా చెప్పాలి. తిరుపతి దేవస్థానంలో భక్తులు ఇచ్చే నిధులు ఆ పరిధిలో కాకుండా ఇతర సాంఘికపరమైన పరిధిలో ఖర్చు పెడుతున్నారన్న మాట వాస్తవమా? మాకు వచ్చిన సమాచారం బట్టి ప్రశ్న వేస్తున్నాను. అక్కడికే వచ్చే డబ్బును సాంస్కృతిక, వికాస కార్యక్రమాలకు సంబంధించి కాకుండా వాటిమీద ఖర్చు పెట్టకుండా, దానికి అధ్యయనం చేయకుండా వికాసాన్ని పెంచకుండా రోడ్లకు, మరుగుదొడ్లకు ఖర్చుచేసి సోషల్‌వెల్‌ఫేర్ డిపార్టుమెంటుగా చేశారు. ఆ విధంగా చేయడంవల్ల భక్తులకు బాధ కలుగుతోంది. వాస్తవంగా దీనిని అర్థంచేసుకుని డిపార్టుమెంటు క్వశ్చన్ అని కాకుండా అర్థం చేసుకుని కరెక్టు చేసుకునే ప్రయత్నం చేయమని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- బాల్‌రెడ్డిగారు అడిగిందే మీరు అడిగింది ఒకటే.

శ్రీ కె. బాపిరాజు:- డ్రైనేజీ సిస్టం చేయాలని పిలిగ్రిమ్స్‌కు అవసరం అని మునిసిపాలిటీ వారు ఆ రకంగా చేయడం జరిగింది. కానీ గౌరవసభ్యులు చెబుతూ ఆ రకమయిన ఎక్కులర్ ప్రోగ్రామ్స్ కోసం గవర్నమెంటు యొక్క ఆదేశాల మేరకు దేవస్థానంమీద ఏ బర్డెన్ లేదు. They are autonomous. They are independent.

శ్రీ టి. పురుషోత్తమరావు:- యూనివర్శిటీకి కానీ ఇతరత్రా ఖర్చుపెట్టిన విషయాలు మా దృష్టికి వచ్చినవి చాలా ఉన్నాయి. కాకపోతే మరేమీ ఖర్చు పెట్టలేదని స్పష్టంగా చెబితే ఖర్చుపెట్టలేదన్న విషయంపైన మీరు విచారణ జరిపిస్తారా?

Sri K. Bapi Raju:- Padmavathy University - These are all educational institutions.

శ్రీ టి. పురుషోత్తమరావు:- పద్మావతి యూనివర్శిటీ అనగానే అది దేవస్థానం యూనివర్శిటీ అవుతుందా? ఆ యూనివర్శిటీకి ఉన్న సిలబస్ ఏమిటి?

Sri K. Bapi Raju:- I know you are a learned man and a Professor.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- ఆబ్జెక్ట్‌కు వ్యతిరేకంగా ఉన్నదా, అనుకూలంగా ఉన్నదా అని చర్చించుకోవడానికి అవకాశం ఉంటుందా క్వశ్చన్‌లో? మీరు జనరల్ వ్యూ చెప్పారు.

శ్రీ బి. బాల్‌రెడ్డి:- ఈ క్వశ్చన్‌లో చాలా క్లియర్‌గా ఉంది. తిరుమల తిరుపతి దేవస్థానపు నిధులను మతేతర ప్రయోజనాలకు మళ్ళించుటను విరమింపచేయుటకు ప్రభుత్వం యోచిస్తున్నదా? మేము కూడా కోరేది భక్తుల గురించి ధర్మశాలలు, రోడ్లు, డ్రైనేజీ

కానీ తిరుమల తిరుపతిలో వాళ్ళకు ఇబ్బంది లేకుండా వారి యోగక్షేమాల విషయంలో కానీ దర్శనంలో వీలుగా ఉండడానికి అన్ని సౌకర్యాలు కల్పించే బాధ్యత ఉంది. టి.టి.డి కమిటీ ఉంది. అటానమస్ బాడీకి ఉంది. మీరు ఇతరత్రా మళ్ళిస్తున్నారు దానిని వ్యతిరేకిస్తున్నాను. హిందువులు భక్తిశ్రద్ధలతో హుండీలో సమర్పించే దానిని దుర్వినియోగం చేయవచ్చా? మతేతరులకు ఖర్చుపెట్టే హక్కులేదు. ప్రభుత్వానికి కూడా బొక్కసం ఖాళీ చేయడానికి అధికారం లేదు ఇది ఎందుకు మళ్ళిస్తున్నారు? ఎవరెవరికి ఇస్తున్నారు? ఆ వివరాలు తెలియజేయాలి. ఆ జి.ఓ ను రద్దు చేయాలి.

శ్రీ ఎ. నరేంద్ర:– అధ్యక్షా, ఏవయితే డిపాజిట్స్ ఉంటాయో అవి ప్రతిసంవత్సరం పెరుగుతూ ఉండాలి వాటి నుంచి వాడే హక్కు ప్రభుత్వానికి లేదు. ప్రజలు భక్తితో ఇచ్చిన డబ్బును, సమర్పించుకున్న దానిని ధర్మావసరాలు, ఇతరత్రా తీర్చాలి కాని ఇతరత్రా కార్యక్రమాలకు ఖర్చుపెట్టే అధికారం ప్రభుత్వానికి లేదు. నైతికతగా భావించి ప్రభుత్వం వెంటనే జి ఓ.ను రద్దుచేయాలని కోరుతున్నాను. ఇది తీవ్రమయిన విషయం ఆ జి.ఓ. వల్ల అనర్థం వస్తుంది. ప్రజలు భక్తితో ఇచ్చిన డబ్బును ఇతరత్రా వాడడం అధర్మ చర్య, అన్నది గ్రహించాలి. అందుకే ప్రభుత్వంయొక్క పరిస్థితి ఈ విధంగా ఉంటోంది ఆ విధంగా కాకుండా కాపాడుకోవడానికి ఆ జి.ఓ.ను వాపసు తీసుకోవాలని కోరుతున్నాను.

Sri K. Bapi Raju:– Under Section 111 it is clear that they can spend like that.

Sri Ch. Vidyasagar Rao:– Of which Act?

Sri K. Bapiraju:- I will give you. I will pass on the Act.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– అంత డిటెయిల్సులోకి వెళ్ళక్కరలేదు.

Sri K. Bapi Raju:– Let me give. He wants to confuse me because he is an advocate. God has given me common sense. There is no problem. I can face him.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– నేను అడ్వకేటు అని కాదు. 111 సెక్షన్ ఆ యాక్టు మా ముందు ఎట్టండి. మేము చదువుకుంటాము. ఇది ఇంపార్టెంట్ సబ్జెక్టు. అందుకని బాపిరాజుగారూ కొంచెం ఆలోచించండి. దీనికి ఎందుకు ఇంత ప్రాధాన్యం ఇస్తున్నామంటే విశ్వహిందూ పరిషత్తు ఈనాడు అయోధ్య టెంపుల్ గురించి, అయోధ్య ఇన్సిడెంట్ గురించి, భారతదేశంలో రామమందిరం నిర్మాణం అంశం గురించి ఎంతచర్చ జరుగుతున్నదో, ఎంత ఉద్యమం వచ్చిందో మీ అందరికీ తెలుసు విశ్వహిందూ పరిషత్తు అధ్యక్షులు అశోక్ సింఘాల్‌గారు దీనిమీద శ్రద్ధపెట్టడమే కాకుండా విశ్వహిందూ పరిషత్తు రిట్ పిటిషన్ పెట్టింది. ఈ విధంగా ఇతర మతస్థులకు చెందిన డబ్బును క్రిస్టియన్ మెశినరీస్ నుంచి, ముస్లీమ్‌వక్ఫ్‌బోర్డు వాళ్ళ ఆస్థులకు సంబంధించి వాడారా? ఈ పర్పస్‌కు ఈ విధంగా జి ఓ. తెచ్చి తిరుమల వెంకటేశ్వరుడు సెక్యులరిస్టు కాబట్టి ఆ సెక్యులరిస్టు డబ్బును తీసుకునే ప్రయత్నం చేస్తున్నారో – అసలు కాంగ్రెసు పార్టీకి సెక్యులరిజం అంటే అర్థం

తెలుసా? సంస్కృతి, సంప్రదాయం అదంతా సెక్యులరిజం అని మా అభిప్రాయం మీరు లక్కంగా ఉంటుంది కాబట్టి ఈ డబ్బు తీసుకుంటున్నారు. చట్టప్రకారంగా మీ ఎక్స్‌పీరియన్స్ ప్రకారంగా క్రిస్టియన్ మెషినరీస్ ప్రాపర్టీస్ కానీ, ముస్లిమ్ వక్ఫ్‌నుంచి కానీ ఏ పర్పస్ కయినా ఉపయోగించిన సందర్భాలున్నాయా? ఆ విధంగా జి ఓ. ఇచ్చారా? లేనప్పుడు ఈ జి ఓ తేయడం ఎందుకు? చట్టంలో ఉన్నప్పటికీ కూడా రాజ్యాంగ విరుద్ధం. కాబట్టి ఇప్పటికయినా ఉపసంహరించుకోండి. లేకపోతే కమిటీ వేయండి. ఆలోచించండి. కోట్లాది మంది భారతీయుల మనోభావాలకు బాలాజీ అనుకోండి మనం వెంకటేశ్వరుడు అనుకుంటు న్నాము. మొత్తం యావత్ భారతదేశంలో బాలాజీపేరుతో వస్తున్నారు. వారందరి మనో భావాలను కించపరచిన వాళ్లవుతారు మీరు అనవసరంగా మరొక వివాదం ఆంధ్రప్రదేశ్‌లో పెట్టబోతున్నారు. కాబట్టి మీరు ఇప్పటికయినా ఉపసంహరించుకోవాలని మనవి చేస్తున్నాను

శ్రీ కె. బాపిరాజు:- చాలా జాగ్రత్తగా కాంప్లికేట్ చేయదలచుకున్నారు కాని ఏమి కాంప్లికేట్ కాదు. అంతేకాకుండా సెక్యులరిజం గురించి కాంగ్రెసు...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- కాంప్లికేటెడ్ కాదు స్వర్గీయ రాజీవ్‌గాంధీ పునాది వేసిన అయోధ్యలోనే మీరు ఆపులున్నారు.

Sri K. Bapiraju:- Mr. Vidyasagar, I am quite experienced kindly have patience. సెక్యులరిజం గురించి ఆయన ప్రత్యేకంగా అంటున్నారు. సెక్యులరిజం అన్నమాటకు అవకాశం లేదు అంటున్నారు. కేవలం ఒక దేవుడ్ని, ఒక మతాన్ని నమ్ముకున్న వాళ్లంకాదు. అన్ని మతాలను, అన్ని దేవుళ్లనూ సమానంగా పూజించే అవకాశం మా పార్టీకి ఉంది. లోకంలో అందరికీ తెలిసిన విషయమే. అధ్యక్షా, రాముడ్ని గురించి ఆయన చెబుతున్నారు. ఆ రాముడి భక్తుడినే. ఏమాత్రం దూరం చేసుకునే మనిషిని కాదు. వెంకటేశ్వరుడి గురించి ఆలోచించండి. You concentrate on Rama. We will concentrate on Lord Venkatesvara. Both put together. మనం జాగ్రత్తగా కాపాడుకుందాము. దయచేసి ఆ ధనాన్ని దుర్వినియోగం చేయము.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అందుకే ఉన్న డబ్బును ఖర్చుపెడతారా?

శ్రీ కె. బాపిరాజు:- మునిసిపల్ అడ్మినిస్ట్రేషన్‌లో రు. 8.50 కోట్లు ఇస్తే ఇవ్వడానికి వీలులేదని విశ్వహిందూపరిషత్ ఆపితే మళ్లీ తోటి శాసనసభ్యుడు ఏమన్నారంటే మీరు కోర్టుకు వెళ్లండి. "What are the steps you have taken before the Court?" అన్నారు. మీరు మాట్లాడండి. సహాయం చేయండి. Let them withdraw, Sir, we are prepared to give this amount. అండర్‌సెక్షన్ III ప్రకారం నేను చెప్పాను. ప్రత్యేకంగా ఇఫ్ యు వాంట్ టు ఇన్‌సిస్ట్ నేను చేయగలిగింది ఏమీ లేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- దానిని గురించి ఆలోచించండి కనీసం.

శ్రీ కె. బాపిరాజు:– ఆలోచించే అవకాశం లేదని చెబుతున్నాను. You know how democratic I am. But, still if you insist, I just cannot answer to your will.

శ్రీ ఏ. నరేంద్ర:– అది కాదు అధ్యక్షా,..... 9.3 ఉ.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఇది అది వదిలేయండి. డిబేట్‌గా వచ్చిందిలెండి. చట్టాన్ననుసరించి జి.వో. జారీ చేశామన్నారు. చట్టం రాజ్యాంగానికి వ్యతిరేకంగా ఉంది అనే భావం మీకు ఉంటే, దటీజ్ ఏ మ్యాటర్ ఇన్యూ కాంట్ బీ సెటిల్డ్ నా ఇన్ దిస్ హౌస్.

శ్రీ ఏ. నరేంద్ర:– అధ్యక్షా, మంత్రిగారు మాట్లాడుతూ అన్ని ధర్మాలను సమానంగా చూస్తాము. అన్ని ధర్మాలంటే మాకు విలువ ఉందని స్పష్టం చేశారు. అయితే ఇప్పుడు భగవంతుని మీద నమ్మకం ఉండేవారు ఎవర్నైతే డబ్బు చేస్తున్నారో, ఆ డబ్బును వాడటానికి జీ.వో. తీసారు. ఇందాక మా నాయకుడు చెప్పినట్లు, వక్ఫ్ బోర్డు, ఇతర క్రిస్టియన్ మైనారిటీస్ డబ్బును వాడటానికి మీరు ఏదైనా జీ.వో. తీసారా? సర్వధర్మ సమానత్వం కదా వాళ్ళది. మరి సర్వధర్మ సమానత్వం పాటించారా? ఆ వక్ఫ్‌బోర్డు డబ్బును ఇతరత్రా సంస్థలకు, ఇతరత్రా పనులకు వాడుతున్నారా? సర్వమత సమానత్వం ఉందని అంటున్నారు కదా అధ్యక్షా. ఇచ్చిన జీ.వో.ను వాపసు తీసుకోవాలి. అది చాల అనర్థదాయకమైనది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎంతసేపండీ ఈ క్వశ్చన్. అన్నియాంగిల్స్ నుండి ఆన్సర్ వచ్చిందండీ.

శ్రీ కె. విద్యాధరరావు:– అధ్యక్షా, ...ఈనాడు రాష్ట్రంలో......

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్ ఈ క్వశ్చన్ కానివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీ క్వశ్చన్‌కు ఆన్సర్ వచ్చింది. విద్యాసాగరర్‌రావుగారు, గవర్నమెంట్ స్టాండ్‌ను గవర్నమెంట్ క్వయిట్ క్లియర్‌గా చెప్పేశారు. ఆ జి.వో.ను విత్‌డ్రా చేసుకోమని. అది చట్టాననుసరించి ఉందని చెప్పారు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మా యొక్క అభిప్రాయం చెప్తాం ఈ ప్రశ్నకు చాల ప్రాధాన్యత ఉన్నదని. భారతదేశం మొత్తంమీద దీనికి ప్రాధాన్యత ఉంది. చట్టంప్రకారం, రాజ్యాంగం ప్రకారం అయిన అధికరణాల గురించి, హిందూ మతతత్వానికి ఉన్నటువంటి హక్కులను ఏవిధంగా కాలరాచే అంశాన్ని స్పష్టంగా చెప్పినప్పటికీ, దానికి జవాబు చెప్పడం లేదు. ఈనాడు వారు ఈ జి.వో.ను ఉపసంహరించుకోకపోతే, భవిష్యత్తులో ఈ డబ్బును దుర్వినియోగం చేసే అవకాశం ఉంది. ఈరోజు ఎయిర్‌పోర్టులకు ఖర్చు పెడతారు. హోటల్సుకు ఖర్చుపెడతారు. సర్వనాశనం చేసే పరిస్థితి ఉంది. ఇంతవరకు దుర్వినియోగం జరిగింది కాబట్టి, మంత్రిగారి యొక్క సమాధానానికి వ్యతిరేకంగా మాపార్టీ వాకౌట్ చేస్తుంది. దీనికి వ్యతిరేకంగా మేము ఉద్యమాన్ని విశ్వహిందూ పరిషత్‌ద్వారా లేవనెత్తుతాము. అది మీకు ప్రమాదకరమైన విషయమని చెప్తుతున్నాను. శ్రీ వెంకటేశ్వర

స్వామి ఆస్థిపాస్థులను మేము రక్షించుకొంటాము అని మీద్వారా సభకు మనవిచేస్తూ మా పార్టీ సభ్యులందరం వాకౌట్ చేస్తున్నాం.

(బి.జె.పి. గౌ. సభ్యులు వాకౌట్ చేశారు).

సభా కార్యక్రమము

Sri K. Vidyadhar Rao:- Today as soon as the question hour began, we got up on behalf of T.D.P. Sri Ashoka Gajapathi Raju, Sri Chandrababu Naidu, myself and others also participated. We brought to the notice of the House and to the Chair that it is a clear constitutional break down in the State today. The administration has come to a standstill. Hon'ble Members Sri Ashoka Gajapathi Raju and Sri Sivaramaraju also have raised a number of points. When there is a clear indication that there is going to be change of Government and change of Chief Minister, the general attitude of the administration is not to take any important decision, to lie over the decision and to recirculate the files to the new Government and the new Council of Ministers. At this juncture we have repeatedly tried to draw the attention of the Chair and the attention of the Government that whatever decisions taken today, the answers given by the Government and the Council of Ministers today - though they may claim that successful Government have to follow the same decisions - have no sanctity. The Hon'ble Minister for Municipal Administration has gone on record regarding the imminent change that is going to occur. In view of all this, we find that whatever assurances given today have no sanctity and nobody is taking the decisions or transactions of today seriously. Mr. Dy. Speaker, we humbly request the Chair to once again request the Government to come forward with a resolution to prepone the Appropriation Bill and finish the Appropriation Bill. Whatever differences they have within the party to change the leadership, let them come with new Council of Ministers. Resummon the Assembly. We demand the resummon the Assembly which has sanctity in its business transactions because we have to discuss a lot of issue which have arisen during this short session we had. Many issues have yet to be discussed and finalised. Sir, there is this backward area development issue. Issues of the people from Rayalaseema and people from Telangana are there. Telangana Legislators have raised a number of issues pertaining to the backwardness. This Chair has given an assurance.

(Interruptions)

The Telangana Legislators have also raised a number of issues pertaining to the backwardness of Telangana. The Chair has assured that on Monday the announcement made by the Chief Minister regarding the ......

(Interruptions)

but things could not take place because of the disturbances in the State and the constitutional breakdown and the political instability that was there. Moreover, on Andhra Area also we wanted to represent. It was listed in the business but still

that could not be discussed. Similarly, we have drought in a number of districts and in number of parts in the State, which has to be discussed. Similarly, minorities issue was to be discussed. That could not be discussed because of the Statement that is continuing in the State of Andhra Pradesh. Moreover, we have brought to the notice of the Government about the law and order situation number of times. Hon'ble Minister for Municipal Administration's brother was brutally shot down. The House of the another Minister was blown up. The Government did not even have the courage to come with a statement in spite of the reminder made in the Business Advisory Committee Meeting as well as on the Floor of the House. The Government has just neglected to make a statement. They have not even sure of themselves of what to make and what not to make. Similarly, Sir, the Municipal Tax revision issue, and the agitation that is going all over Andhra Pradesh regarding Municipal Tax. Similarly we have a biggest revolution today which is unprovoked and which has been spontaneous the revolution of the womenfolk. They have taken up the case of prohibition which they want to be enforced in the State of Andhra Pradesh. They have clearly expressed against the sale of arrack in Andhra Pradesh. They want to stop it. But the Government has not given us opportunity to discuss and finally Sir, the price rise issue. Similarly there are many other things which have to be discussed in the State of Andhra Pradesh - the problems of people of Andhra Pradesh and there are many serious matters also. So, I humbly appeal to you and to the Government to once again reconsider to come forward with the Appropriation Bill immediately and to guillotine all the demands and to finish the appropriation work as there is a precedent in Parliament also. Elect a new leader, come with a new Council of Ministers. Reconvene the House within 15 days because you can do that reconvening of the House within 15 days. Let us have discussion which will have sanctity which the people of Andhra Pradesh give respect to-it, will understand the assurances which will be followed. Otherwise, Sir, whatever transactions taken place will have no sanctity. Since the Government is adamant, we would clearly like to announce that if the Government does not assure the House that they are going to prepone the Appropriation Bill we announce, Sir, that our Party will boycott this Session because this session has no sanctity from today onwards. We will not be a part of these proceedings of this House which have no sanctity at all.

శ్రీ పి· నాగేశ్వరరావు:- అధ్యక్షా, మీ మీద మాకు గౌరవం ఉంది· మీరు రూలింగ్ ఇచ్చారు· బాధతో ఉన్నాము సార్, అయినప్పటికీ మేము ఇందాక చాల పెర్మినెంట్ పాయింట్స్ రెయిజ్ చేశాము· దయతో మీరు అంగీకరించారు చెప్పడానికి· కాని ప్రభుత్వం హృదయం విప్పి మాట్లాడటానికి ఇష్టపడటం లేదు· They have acceptedaccepthat they have sent the resignation and the High Command has accepted for his stepping down. మా అనుమానం కూడ వెలిబుచ్చాము సార్· ఇదే కాంగ్రెస్ గవర్నమెంట్ 1989లో అధికారంలోకి వచ్చిన తరువాత ఇద్దరు ముఖ్యమంత్రులు మారారు· ఇప్పుడు మూడో ముఖ్యమంత్రి మారుతున్నారు· That is the internal

affair of the Congress, which I am not questioning, Sir. అదివాళ్ల ఇష్టంతో కూడుకొన్నది. సార్, వాటెవర్ ఇట్ ఈజ్. ఈ చీఫ్ మినిస్టర్లు మారినప్పుడల్లా వారి ప్రియార్టీస్ కూడ మారుతున్నాయి. బియాండ్ డవుట్ నేను మిమ్మల్ని కన్విన్స్ చేయగలిగాను అని నా అభిప్రాయం. ఎందుకంటే చెన్నారెడ్డిగారు అధికారంలో ఉన్నప్పుడు ఈ హౌజ్‌లోనే చాల డిస్కషన్ జరిగిన తరువాత కిలో రెండు రూపాయల బియ్యం పథకాన్ని నేను రు. 1.90లకు ఇస్తామన్నారు. సార్, ఇదే హౌజ్‌లో 5 హెచ్.పి.లకు విద్యుత్ ఫ్రీగా ఇస్తామని వారు అనౌన్స్ చేశారు. ఇదే హౌజ్‌లో మరొకరకమైన పద్ధతుల ద్వారా తీవ్రవాదులను కంట్రోలు చేయడానికి ప్రయత్నిస్తామని ఒక పథకం పెట్టారు. కాని చీఫ్ మినిస్టర్ మారాడండీ. ది సేమ్ కాంగ్రెస్ పార్టీ. ఐ హావ్ నో పర్సనల్ గ్రడ్జ అగెనెస్ట హిమ్. సార్ నాకు ఆయన స్నేహితులు. లెజిస్లేటివ్ కౌన్సిల్‌లో కూడ ఉన్నారు అందుకని పర్సనల్ ఎనిమోసిటీతో కాదు సార్. ఇప్పుడు వారు కూడ మారిపోయే పరిస్థితి ఉంది.

9.40 సార్, నన్నడిగితే నేను చెప్పాను. There is a precedence. ఈ హౌస్‌లో ఈ బడ్జెట్

ఉ. ఎప్రొప్రియేషను బిల్లు పాస్ అయిన తర్వాత ముఖ్యమంత్రులు తమ అభిప్రాయాలు మార్చుకునే అవకాశాలు గతంలో చూశాం. స్వంత పాలసీలు పెట్టుకునే అవకాశం ఉంది. We doubt the sanctity of the proceedings also. అయినప్పటికి మీరు రూలింగ్ యిచ్చారు. రూలింగుని కాదనే పరిస్థితి లేదు. మీరు ఆ స్థానంలో వున్నపుడు గౌరవించవలసిన అవసరం ఉంది. ఏదయినా మేము శాంక్టిటీ లేదని భావిస్తున్నాం కాబట్టి ఈ ప్రొసీడింగ్సులో పార్ట అండ్ పార్సిల్ అవడం ఆంధ్రదేశ ప్రజలను మేము అగౌరవపరవడమే అవుతుంది. But at the same time there are problems which should be discussed and decided in this House. రైతులు ఎరువుల గురించి బాధపడుతున్నారు. వ్యవసాయ కూలీలకు సమగ్రవేతన చట్టం కావాలి. మహిళలపై దౌర్జన్యాలు జరుగుతున్నాయి. రాయలసీమ ప్రాంతం సమస్యలు, సర్వీసు మేటర్సు అనేక యితర సమస్యలు డిస్కస్ చేయాలి. బైట అనేకం గొడవలు జరుగుతున్నాయి. టెంట్లు వేసుకుని, వీటన్నిటి గురించి మేము పదేపదే ఆవేదన పడుతుంటే ఈ హౌస్‌లో చర్చించే అవకాశం కలగలేదు. ఏ కారణం చేతనైనా కానివ్వండి. ఎవరు కారణమన్నదాని జోలికి పోవడం లేదు. ప్రభుత్వ బాధ్యత అని మాత్రం చెబుతున్నాం. ఈ పరిస్థితులలో మళ్లీ ఒకసారి ఎప్రొప్రియేషను బిల్లు ఫ్రిఫోన్ చేసుకోవాలి. because of the extraordinary situation created in between the session, want to co-operate with them. మేమూ సహకరిస్తాము. పాస్ చేసుకోమని చెప్పండి. మళ్లీ కొత్త ముఖ్యమంత్రితో ఆయన ప్రియారిటీస్‌తో హౌస్‌ను సమన్ చేయించండి. స్పైనడై అనేయ్యకండి. మామూలుగా అడ్జర్న్‌మెంటు యివ్వండి. కొత్త ముఖ్యమంత్రిగారిని ఈ అసెంబ్లీకి పిలిపించి అవకాశం యిస్తే సమస్యలన్నీ చర్చించి, మంచి వాతావరణంలో ఆమోదించడానికి అవకాశం ఉంటుంది అని మరోసారి రిక్వెస్టు చేస్తున్నాం. గవర్నమెంటుని కన్సిడర్ చేయమని. సహకారానికే గాని స్టాలింగుకి కాదని మనవి చేస్తున్నాను. సాఫీగా నడవటానికి యిది మా ప్రపోజల్. అంగీకరించకపోతే నమస్కారం చేసి మిగిలిన సెషనులో, ప్రొసీడింగ్సులో పార్టిసిపేట్ చేయకూడదని మా పార్టీ అభిప్రాయం. We will not attend the rest of the session. మీమీద గౌరవంతో మీకు తెలుపుతున్నాం.

శ్రీ టి. వెంకటేశ్వరరావు:- నేను నా తోటి సహచరులు చెప్పినట్లుగానే మరోసారి వినయపూర్వకంగా విజ్ఞప్తి చేసేదేమంటే ముఖ్యమంత్రిగారు వెళ్ళిపోవడంవ ల్లాయం. పెద్దలు నరసింహారెడ్డిగారు మునిసిపల్ శాఖామంత్రిగారు ఉన్నది వున్నట్లు చెప్పారు. మినహాయింపు లేకుండా చెప్పారు. అది వాస్తవమే. ప్రతి పార్టీకి వుంటాయి కొన్ని పద్ధతులు. సమరసింహారెడ్డిగారు చెప్పారు. నాకు ఆయన మంచి మిత్రుడు. కేసు పోతే పోయింది గాని బల్లమాత్రం బలే గుద్ది వాదించాడు మా ప్లీడరు అని అన్నట్లు ఆయన దానికి కాదన్నారు. యదార్థ విషయం చెప్పారు. అందుకని నేను కాంట్రవర్సీలోకి పోను. ఈ శాసనసభలో ఏ రకమైన చర్చా జరగకుండా పోవడానికి కారణం ప్రభుత్వపక్షమే తప్ప ప్రతిపక్షం మాత్రం కాదు. నేను నిన్ననే మనవిచేశాను. ఒక్కటంటే ఒక్క డిమాండు కూడ చర్చింపబడలేదు. ప్రజల సమస్యలు, కరువు సమస్య, మంచినీటి సమస్య, రోజురోజుకి పెరుగుతున్న ధరల సమస్య, ప్రభుత్వ ఉద్యోగాలలో ఖాళీల భర్తీ సమస్య, వెనుకబడిన ప్రాంతాల సమస్య, మైనారిటీల సమస్య యిలాంటి అనేకసమస్యలు చర్చకు రాకుండా పోవడానికి కారణం ప్రభుత్వపక్షమే. ఇంకా మిగిలింది 4 రోజులు. అందుకని మేము సవినయంగా మనవి చేసేది, రూల్సు పరిశీలించండి. శాసనసభాపతిగా తమకు అన్ని అధికారాలూ ఉన్నాయి. డిమాండ్సు ప్రోపర్‌గా చర్చించబడలేదు కదా. ఉద్యోగులకు జీతాలు కావాలి కాబట్టి ఓటాన్ అకౌంటు తీసుకుని మళ్ళీ బడ్జెటు సెషనుగా జరిగితే మంచిదని మా పార్టీ అభిప్రాయం. అలాంటి అవకాశం లేకపోతే ఎప్రాప్రియేషను బిల్లు ఏ నిబంధనల ప్రకారం తీసుకుంటారో తీసుకోండి. దానికి న్యాయం జరుగుతుంది. ముఖ్యమంత్రి మారడం ఒక్కొక్క విధానం ఎలా మారుతుందో మా సహచరులు మరోసారి ఉదహరించారు. అందువల్ల రేపు మంత్రులు మారుతారు. వాళ్ళ విధానాలూ మారతాయి. సరైన పద్ధతిలో చర్చ జరగకుండా ఈ మారిన యంత్రాంగం పరిస్థితిలో మేము భాగస్వామ్యం కాదలచుకోలేదు. అనేక సమస్యలు చర్చించకుండా పోవడానికి ప్రభుత్వపక్షమే బాధ్యత వహించాలి. మా విజ్ఞాపన సభాపతిగా ఆలోచించి వెంటనే ఎప్రాప్రియేషను బిల్లుగాని, అవకాశం వుంటే ఓటాన్ అకౌంటుగాని మళ్ళీ ఫ్రెష్‌గా జరిగేట్లు చూడండి. మళ్ళీ కొత్త ప్రభుత్వం ఏర్పడిన తరువాత 15 రోజులో 20 రోజులో అయిన తర్వాత ఈ సమస్యలన్నింటినీ చర్చించడానికి అవకాశం యివ్వాలి. లేకుంటే మా పార్టీ యిందులో భాగస్వామ్యం కాదలచుకోలేదు. మేము బాయ్‌కాట్ చేయాలని నిర్ణయించుకున్నాం. మేము చెప్పినది విన్నతరువాత ఏమి నిర్ణయం తీసుకుంటారో వివరించండి.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, ... Unless I speak through the mike my stand will not be known to the House. We want to see how this Congress is going to lead this society. We try to expose as to how Congress is going to hand itself till its death. అధ్యక్షా, శాసనసభ అనేది కేవలం శాసనసభ్యులు, స్పీకరు, యిక్కడ ఉన్న సిబ్బంది అనే వాటితో ముడిపడి లేదు. శాసనసభకు వచ్చిన జవాబులెన్నో వున్నాయి. అన్ని డిపార్టుమెంట్లూ కూడ ముడిపడి ఉన్నాయి. ముఖ్యమంత్రి మార్పు అనేది వాళ్ళకు సంబంధించిన విషయం. ముఖ్యమంత్రి మార్పులో జాప్యం అయితే అధికార దుర్వినియోగం జరిగిపోతోంది. మాకు తెలుసు. జరిగింది కూడ. ఇంకా 28 వరకూ జరగబోతోంది.

అధికార దుర్వినియోగాన్ని అడ్డుకోడానికి శాసనసభలో అవసరం ఉంది. మేము బైట ఉన్నప్పటికీ శాసనసభలో ప్రతి ఒక్క క్షణాన్నీ సాధ్యమైనంత ఉపయోగించుకుని ప్రజా సమస్యలు ప్రతిబింబించాలన్న ఆలోచన ఉంటుంది. అందుకోసం మేము శాసనసభలో ఉంటాం. అదేకాకుండా ఈ ఎప్రొప్రియేషను బిల్లు అడ్డాన్ను చేసి, We are not going to facilitate the Prime Minister of the country to remove the Chief Minister. బేసికల్గా ప్రధానమంత్రిగారు కాని, మూపనారుగారు గానీ ఏమంటున్నారంటే ఎప్రొప్రియేషను బిల్లుకోసమే ముఖ్యమంత్రి వేచివుంటున్నారని, అందు కోసమే ముఖ్యమంత్రిని అక్కడ పెడుతున్నామని. ఆ బిల్లుకోసమే చూస్తున్నారు గాని మిగతా రాష్ట్రసమస్యల గురించి చూడటం లేదు. ఒకవేళ ప్రభుత్వాన్ని ఎక్స్‌పోజ్ చేయడానికి, ప్రజాధనాన్ని కాపాడడానికి, ప్రజాసమస్యలు పరిష్కరించే ప్రయత్నంలో మేము హౌస్‌లో వుంటామని మనవిచేస్తున్నాను. We cannot become a partyfor sacking the Chief Ministerఉర్దూలో ఒక సామెత ఉంది అధ్యక్షా. దేన్నయినా చంపేముందు నీళ్ళుపోస్తారు దానిని హలాల్ అంటారు. మేము హలాల్ చేసేముందు నీళ్ళపాత్ర వహించదలచుకోలేదు.

సహకారశాఖామంత్రి (శ్రీ వి. రాంభూపాల్ చౌదరి):- గౌరవసభ్యులు విద్యాసాగర రావుగారు మాట్లాడుతూ ఈ హౌస్‌లో లేని ప్రధాని పి.వి.నరసింహారావు గారిని, మూపనార్ గారిని వారి పేర్లు పెట్టి కోట్ చేయడం జరిగింది. హౌస్‌లో లేని వారిని గురించి.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రధానమంత్రిగారి పాత్ర లేదు. కాంగ్రెసు పార్టీ ప్రెసిడెంటుగా మాత్రమే, మూపనార్ గారి పేరుకూడా. వారి గురించి చెడుగా ప్రస్తావించ లేదు. వారిమీద ఎలిగేషను చేస్తే తప్పుగాని, వారి పార్టీ వ్యవహారాలు చూస్తున్నారు అంటే తప్పులేదు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- చర్చ ఎందుకు ఆలోచేస్తున్నారు? ఈ పరిణామాలకు,
9.50 ఉ. శాసనసభ నడపడానికి సంబంధం వుంది. దానివల్ల నడపలేకపోతున్నాం. It is a direct interference in the State Legislative affairs.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- గౌరవసభ్యులు సభలోలేని ప్రధానమంత్రి శ్రీ పి.వి. నరసింహారావుగారి పేరును ప్రస్తావించడం.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రధానమంత్రి అనే ఉద్దేశ్యంతో వారు మాట్లాడలేదు. ఎ.ఐ.సి.సి. ప్రెసిడెంట్ అని కోట్ చేయవచ్చు.

శ్రీ వి. రాంభూపాల్ చౌదరి:- గౌరవసభ్యులు పేర్లు కోట్ చేయకుండా వుంటే బాగుండేది. పేర్లను రికార్డునుంచి తీసివేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పేర్లను వాడకూడదు కానీ, కాంగ్రెస్ ప్రెసిడెంట్ అనే మాట వాడవచ్చు.

شری محمد امان اللہ خان:- ۱۹۷۸ء سے میں بھی اسمبلی کا ممبر ہوں۔ ایسا موقع میں میرے ۱۵
۱۶ سالہ دور میں نہیں دیکھا۔ بجٹ سیشن کے دوران ایک دستوری بحران پیدا ہوگیا ہے۔ حکومت ہے یا نہیں۔ آج
کل اخبارات میں خبریں آرہی ہیں کہ چیف منسٹر استعفیٰ دے رہے ہیں۔ میرا مطلب یہ ہے کہ نہ صرف ریاستی سرکار
یا مرکزی سرکار کو عوامی مسائل کے تعلق سے کوئی دلچسپی نہیں ہے۔ چیف منسٹر کی تبدیلی میں دلچسپی رکھتے ہیں۔
وہ سیشن [illegible] اپوزیشن اور سرکاری بنچس تنقید کرتے رہے ہیں۔ اس لئے ایوان
کی کئی تحریکوں کو ملتوی کرنا پڑا۔ کئی برننگ مسائل ہیں۔ جیسے اشیاء کی قیمتوں میں اضافہ، پانی کا مسئلہ، لائٹ
کا مسئلہ، مائنارٹیز کا مسئلہ وغیرہ۔ مائنارٹیز کے مسئلہ کے تعلق سے بی اے سی میں کوشش کرکے وقت لئے تھے۔
یہ مسئلہ تین دن سے ملتوی ہو رہا ہے۔ سیشن آرڈر میں نہیں ہے۔ بجٹ کے اندر صرف سوشیل ویلفیر کا بجٹ پاس
ہوا ہے باقی سب ڈیمانڈس روز اسمبلی میں پیش ہو رہے ہیں۔ یہ سارے ڈیمانڈس گلیٹن ہونے کو ہیں۔ یہاں
پر دستوری بحران ہے۔ تصرف بل لیا جائے۔ قیادت کا مسئلہ جو بھی ہے وہ حل ہونے کے بعد نئے چیف منسٹر کو چاہیئے
کہ ۲۲ دن کے اندر پھر اسمبلی سیشن طلب کرکے پرائیویٹ چلائیں۔ کئی مسائل پر گفتگو نہیں ہوئی ہے۔ مائنارٹیز کے مسائل
[illegible] نے کی کوشش کی۔ تلنگانہ کے مسائل پر کہا گیا تھا کہ چیف منسٹر سے بات کرنے کے بعد تیقن دلایا جائیگا۔
[illegible] پارٹیوں کے تقریباً ۹۰ ایم ایل ایز ویل کے پاس بیٹھ گئے تھے۔ آپ پہلے تصرف بل لینا چاہیئے۔
[illegible] اسمبلی کو ملتوی کرکے کچھ وقفہ دینے کے بعد نئے چیف منسٹر اس اسمبلی کو بلوانا چاہیئے۔

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముందు వారిని రిప్లయ్ చెప్పనివ్వండి తరువాత చూద్దాము.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి (కోవూరు):- అధ్యక్షా, నేను వాక్ఔట్ చేయను. ఏమిటంటే, స్పీకర్ సర్, ఈరోజు ప్రతిపక్ష నాయకులు అందరూ కూడా రూల్స్ సస్పెండ్‌చేసి అప్రాప్రియేషన్ బిల్ ప్రిపాస్ చేసి రేపు పాస్‌చేయండి, తరువాత కావాలంటే 15 రోజుల్లో కొత్త ముఖ్యమంత్రితో చర్చించుకుంటాము అంటే మేము ఒప్పుకోము. నాలుగు రోజుల్లో ఎన్ని షెల్ఫ్స్ డిస్పోజల్ ఇచ్చుకొని, కార్పొరేషన్ పదవులు ఇచ్చుకొని మీకుమాత్రం వట్టి బొచ్చె యిచ్చిపోతాము, చిప్ప యిచ్చిపోతాము రాబోయే ముఖ్యమంత్రికి అంటే బాగుండదు, ప్రతిపక్షాలు మేము ఒప్పుకుంటాము. ప్రిఫోన్ చేసుకుంటాము, మేము పోము. మేము చూరు పట్టుకొని వ్రేలాడుతుంటాము కోర్టు తన్నినా కూడా మేము పోము. కోర్టు డెసిషన్ వచ్చిన రోజునుండి వారువేసిన ఆర్డర్స్ నైతికంగా చెల్లవు. వాళ్ళు ఆరోజే రిజైన్ చేసి బయటకు పోవలసింది. ప్రతిపక్ష నాయకులు ఒప్పుకుంటారని ఇంకా వ్రేలాడడం ఏమిటి?

శ్రీ ఎం. నర్సింహులు (ఆలేరు):- అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు రాజీనామా చేశారు. హైకమాండ్ ఒప్పుకున్నట్టు టెక్నికల్‌గా గవర్నరుకు యివ్వలేదు గానీ ఈ రాష్ట్రంలో ప్రజలందరికీ ముఖ్యమంత్రి రాజీనామా చేశారు, కొత్త ముఖ్యమంత్రి వస్తారనే అభిప్రాయం ఉన్నది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఉదయం జరిగినదానికి ఇంకా రూలింగ్ యివ్వలేదు. నర్సింహులుగారూ, ఏమిటి మీరు మాట్లాడేది?

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా, మరీ ఇంత అధ్వాన్నం చేస్తారేమిటి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అన్యాయంగా మీరు మాట్లాడుతున్నారు. అట్లా మాట్లాడితే ఎట్లా?

పంచదార, వాణిజ్యం శాఖామంత్రి(శ్రీ మహమ్మద్ జానీ):- మీరు రూలింగ్ యివ్వండి సార్. ఆయన ఏవిధంగా మాట్లాడుతున్నాడు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- దానిమీద రూలింగ్ ఇస్తానండీ. వాళ్ల పార్టీ స్టాండర్డ్ తేల్చుకోబోతున్నాడు. మీరు కూడా మీ పార్టీ డెసిషన్ తీసుకొని....

శ్రీ ఎం. నర్సింహులు:- నేను కూడా ప్రజలతో ఎన్నుకోబడి వచ్చినవాడినే. నా అభిప్రాయం చెప్పడానికి అవకాశం యివ్వండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకు తెలిసినంతవరకు మీ అభిప్రాయం ఏమిటో చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అధ్యక్షా, ఈ శ్రీనివాసుల్‌రెడ్డి అప్పుడు రామారావుగారి ప్రభుత్వంలో రామారావుగారు ఛాతి చించుకుంటే శ్రీరాముడు, సీత, ఆంజనేయులు కనిపిస్తారు అని చెప్పాడు. మరి చెన్నారెడ్డిగారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు, ఆయన క్యాబినేట్‌లో ఉన్నప్పుడు ఆయన దేవుడని చెప్పిన ఆయన, అక్కడ తిట్టి ఈరోజునచ్చి ఇక్కడ కూర్చొని ఈ విధంగా మాట్లాడుతున్నాడు. ***

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నర్సింహులు ఒక్కడికే మైక్, మిగిలిన వాళ్లకు వద్దు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- తప్పకుండా ఇది రికార్డులోకి పోవాలి. ***. ఏ గవర్నమెంటులో ఎక్కడ ఉన్నా ఆ చీఫ్ మినిస్టరుకు చెడ్డపేరు తెస్తున్నాడు.

**Mr. Deputy Speaker:- It will not go into the record. The remark of the Member will not go into the record.**

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- నేను కుర్చీకి వచ్చినవాడిని కాదు.

శ్రీ ఎం. నర్సింహులు:- అధ్యక్షా, కోర్టు ఈరోజు అవినీతి పరుడని జడ్జిమెంట్ ఇచ్చింది. నైతికంగా ప్రభుత్వం నడపడానికి అవకాశం లేదు. అందుకని....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అనేకసార్లు ఐపోయింది. ఈ పాట. పాడిందే పాట ఏమిటండీ ఇది....

శ్రీ ఎం. నర్సింహులు:- అప్రాప్రియేషన్ బిల్ పోస్ట్‌ఫోన్ చేసుకొని....

శ్రీ మహమ్మద్‌జానీ:- దానిమీద రూలింగ్ యివ్వండి అధ్యక్షా,...

*** Expunged as ordered by the chair.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రూలింగ్ యివ్వడం అయిపోయింది. పాడిందే పాట ఏమిటండీ? ఆ పాట పాడడానికి వీలులేదు.

శ్రీ పి. జనార్థనరెడ్డి:- సార్, మీరు రూలింగ్ యివ్వండి.

శ్రీ మహమ్మద్ జానీ:- అధికారపక్ష సభ్యులంతా కూర్చోండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నర్సింహులుగారూ, మీ డెసిషన్ ఏమిటి? చెప్పండి.

శ్రీ ఎం. నర్సింహులు:- ఏది మీరు నన్ను మాట్లాడనిచ్చారా? నన్ను మాట్లాడ నివ్వండి అధ్యక్షా.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిలవెంట్ పాయింట్‌కు రండి. సబ్జక్టుకు రండి. 10.0 ఉ.

శ్రీ యం. నర్సింహులు:- అధ్యక్షా, ప్రభుత్వం అన్నది లేదు ఇప్పుడు ప్రస్తుతానికి. అటువంటప్పుడు ఈ సభను కంటిన్యూ చేయడానికి వీలులేదు. ఒక వారం పది రోజులు సస్పెండ్ చేసి మళ్లీ అసెంబ్లీ పెట్టుకుంటే మంచిది కదా అధ్యక్షా. ఇప్పుడు ఉన్నటువంటి పరిస్థితులలో రాజ్యాంగ సంక్షోభం వచ్చింది. అదేరకంగా పొలిటికల్ సంక్షోభం వచ్చింది. ఈ పరిస్థితులలో ఎప్రోప్రియేషన్ బిల్లు ప్రిపోన్ అయినా చేసుకోమని ప్రతిపక్షంవాళ్లు అందరు చెబుతూనే ఉన్నారు. ఇటువంటి పరిస్థితులలో కనుక ఈ బిజినెస్ కొనసాగినట్లయితే, ఒకవైపు హరిజనుల మీద అనేక అత్యాచారాలు జరిగినాయి. రెండు గంటల చర్చకోసం మేమే నోటీసు ఇచ్చాము. తెలంగాణలో అనేక సమస్యలు ఉన్నాయి. వాటిమీద చర్చకోసం మేము అందరం అడుగుతున్నాము. ఇటువంటి పరిస్థితులలో ఏ ముఖ్యమంత్రిని పెట్టుకుని అడగాలి అధ్యక్షా? మీరే చెప్పండి. దానికొరకు క్రొత్త ముఖ్యమంత్రి వచ్చిన తరువాత ఈ ఆలోచనను వారికి చెబితే ఇంప్లిమెంటు చేయడానికి అవకాశం ఉంటుందే తప్ప, ఇప్పుడు పోయేటువంటి ముఖ్యమంత్రిని పట్టుకుని ఈ సభలో మనం ఊగులాడితే ఏమి ఉపయోగం అధ్యక్షా? అందుకని దయచేసి, ప్రిపోన్ చేసుకుని, ఎప్రోప్రియేషన్ బిల్లు పాస్ చేసుకుని, సభను 20 రోజులు నడిపించాలని కోరుతున్నాను.

శ్రీ ఎన్. వి. కృష్ణయ్య (సిరిసిల్ల):- అధ్యక్షా, ఈరోజు ప్రజల దృష్టిలో ఇది సర్వసాధారణమైన రాజీనామా కాదు. This Government has been dismissed. ప్రజలు ఈరోజు అర్థం చేసుకుంటున్నారు. ఈ గవర్నమెంటు బర్తరఫ్ చేయబడింది అని సర్వే సర్వత్రా అర్థం చేసుకుంటున్నారు కాబట్టి అధ్యక్షా, ఒక్కక్షణం కూడా ప్రభుత్వం అధికారంలో ఉండడానికి వీలులేదు. మోరోవర్, చీఫ్ మినిస్టర్ ఇంకా అధికారంలో ఉండ డానికి వీలులేదు. ఇది బయట పరిస్థితులు. మన అసెంబ్లీ ప్రజలయొక్క అభిప్రాయాలను ప్రతిబింబించేటటువంటిది. అందుకని ఈరోజు అధికారపక్ష సభ్యులు గజం మిధ్య, పలాయం మిధ్య అంటున్నారు. ఒక స్వామివారు ఊళ్లోకి వచ్చాడు. అయ్యా, గజం వస్తోంది, పిచ్చెత్తి వస్తోంది అన్నారు. లేదు, లేదు, గజం లేదు అంటున్నారు కాని, గజం రానే వచ్చింది. స్వామివారు భయపడి వెళ్లిపోయారు. తరువాత మళ్లీ వచ్చాడు. అయ్యా, గజం మిధ్య, పలాయనం మిధ్య అంటున్నారు.

ఈరోజు వాస్తవమైన విషయం ఏమిటంటే, ఈ అసెంబ్లీకి ఏ అధికారం లేదు. కాకపోతే, ఏదైనా ఎప్రాప్రియేషన్ బిల్లు అప్రూవ్ చేసుకోవడానికి, ఒకటి, రెండు రోజులలో, ఈరోజు, రేపు లోపల పూర్తి చేసుకోమనండి. క్రొత్త గవర్నమెంటు వచ్చిన తరువాత, క్రొత్త చీఫ్ మినిస్టర్ వచ్చిన తరువాత, ఆయన పాలసీలు ఆయనకు ఉంటాయి. అందుకని అనేక విషయాలు ఉన్నాయి. ఈరోజు తెలంగాణాలో ప్రభుత్వం లేదు. తెలంగాణాలో పోలీసు, మిలిటరీ రాజ్యం చేస్తోంది. అందువల్ల దీనిని వెంటనే ఆపాలి. లేక ఇట్లాగే కొనసాగించినట్లయితే....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మా పార్టీపరంగా మా అభిప్రాయం చెప్పాము సర్. మా అభిప్రాయం చెప్పడంతోపాటు because we want the House to use the slightest opportunity in a democratic system. దాని మీద మేము డిఫర్ అవుతున్నాము. మిగతా సభ్యులతో అధ్యక్షా తెలుగుదేశం కాని, మిగతా సోదరులు అందరూ స్పెషల్‌గా చెప్పినారు, 28 వరకు ఆగితే, ఇది అధికార దుర్వినియోగం అవుతుంది. ఇది ఒక స్టేట్ మెసేజ్డ్ డ్రామా మాదిరిగా ఉంటుంది. మేము అందరం వచ్చి ఈ ప్రొసీడింగ్స్ చేయడం, డిమాండ్స్ పాస్ చేయడం, ఇది అంతా స్టేట్ మానేజ్డ్ డ్రామా. ఓన్లీ వెయిటింగ్ అప్ టు 28,-అంతేకాకుండా డెడ్ ప్రభుత్వం ఉంది. దీనిని మార్చురీలో పెట్టిన తరువాత 28 వరకు ఏడ్చుకుంటూ కూర్చోడం మంచిది కాదు అనే అభిప్రాయం కూడా వస్తుంది కాబట్టి, దీనిని కానిస్టిట్యూషనల్ క్రైసిస్‌లో రిజాల్వ్ కావడానికి అడ్వకేట్ జనరల్‌ను నేను....

(అంతరాయం)

మీకు తెలియదు, నాకు తెలియదు, దీనిని స్టడీ చేయాల్సిన అవసరం ఉంది. పార్లమెంటు ఉంటే, ఈ బడ్జెట్ పార్లమెంట్‌లో పాస్ చేసుకుంటున్నాము. మరి ఇప్పుడు ఇమ్మీడియట్‌గా ప్రెసిడెంట్ రూల్ ఇంపోజ్ చేస్తే మరి బడ్జెట్ పాస్ చేసుకునే అవకాశం ఉంటుందా అన్నది చూడాలి. బికాజ్, ఇమ్మీడియట్‌లీ ఆఫ్టర్ డిస్మిసల్ ఆఫ్ గవర్నమెంట్. ఇది చూడాలంటే మీరు రూలింగు చెప్పద్దు. Immediately you summon the Advocate General to the Assembly. మీరు సభకు స్పష్టంగా చెప్పండి. ఒకవేళ ప్రభుత్వానికి కాని, హై కమాండుగాని, కేవలం ముఖ్యమంత్రిగారికి ఉద్వాసన పలకడానికోసం దీనిని పునాదిగా వేసుకుపోవాలనే పరిస్థితి ఏర్పడినట్లయితే, పాపం హై కమాండు వాళ్లకు సహాయం చేయడానికి You summon the Advocate General to the House. We will discuss thoroughly and take a decision.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- ఈ సమస్యపై ప్రొద్దున్నే గౌరవసభ్యులు లేవనెత్తారు. చాలా వివరంగా చర్చించాము. దానిపై తమరు రూలింగు కూడా ఇచ్చారు. రూలింగు ఇచ్చిన తరువాత మళ్లా దీనిని ప్రస్తావించడం అంత భావ్యంగా లేదు. అధ్యక్షా, నా మనవి ఒకటే. ఈ రోజు రాష్ట్రంలో ప్రభుత్వం ఉన్నది. ముఖ్యమంత్రి రాజీనామా రాజ్యాంగబద్ధంగా గవర్నరుకు ఇచ్చి, ఆమోదించబడనంతవరకు రాజీనామా ఇచ్చినట్లుగా లెక్కకాదు. ఇది చట్టరూపకంగా ఉన్నటువంటి విషయమని నేను గౌరవసభ్యులకు మనవి

చేస్తున్నాను· ఇకపోతే, ప్రిపోనింగ్, పోస్ట్‌పోనింగ్ – ఇదేదో గౌరవసభ్యులు లేవనెత్తారు·. నేను ఒకటే మనవి చేస్తున్నాను· తమరు బిజినెస్ అడ్వయిజరీ కమిటీలో గౌరవప్రతిపక్ష నాయకులు, ప్రతిపక్ష సభ్యులు, ప్రతిపక్షాలకు సంబంధించిన ప్రతినిధులతో, వారందరితో కూర్చొని మాట్లాడిన పిదప ఏద్కైతే నిర్ణయించడం జరిగిందో– మనకు కొన్ని సిద్ధాంతాలు ఉన్నాయి· రూల్సు అండ్ ప్రిసిడెంట్స్ రెండూ చూశాను కూడా, ఎక్కడ కూడా వాటిని పోస్ట్‌పోన్ చేసుకుంటూ, లేకుంటే ప్రిపోన్ చేసుకుంటూ పెట్టినటువంటి పరిస్థితి నాకైతే కనిపించదు· రూల్ 130 క్రింద తమ దృష్టికి తీసుకువస్తున్నాను, అధ్యక్షా, బడ్జెట్ ప్రెజెంటేషన్ అయినాక, అధ్యక్షా,

(Interruptions)

We are discussing an issue. Kindly have patience. Under Rule 133 six days shall be allotted for the general discussion of the Budget. That we have complied with. Later 18 days for the Voting of Demands for Grants. If you go to Rule 137(3)' After the completion of the Voting on Demands, the Appropriation Bill shall not withstanding anything contained in sub-rule(4) of Rule 90 be introduced on the next day and disposed of on the same day'. Government is a continuing body. It will continue. Whatever assurances are there, will be there as it stands today till the Chief Minister is there. I once again repeat, till he is there. I once again repeat that till he submits his resignation to the Governor it cannot be taken that he had quit the office or out of office. Till then he will continue as lawful Chief Minister. Nobody can question it. ఈ రెండు రూల్సు దృష్టిలో పెట్టుకుని మనం ఏద్కైతే బిజినెస్ అడ్వైజరీ కమిటీలో నిర్ణయం తీసుకున్నామో, ఆ ప్రకారం జరపడానికి రాజ్యాంగబద్ధముగా ఎలాంటి ఇబ్బంది కరమైనటువంటి పరిస్థితులు లేవు· I once again repeat that till he submits his resignation to the Governor it cannot be taken that he had left the office or out of office. Till such time he would continue as the lawful Chief Minister. Nobody can question it. అని మళ్ళీ గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను· What all has transpired he has sought the permission of the High Command. కాబట్టి లెటజ్ గెట్ లాంగ్ అని గౌరవసభ్యులతో మనవిచేస్తున్నాను· ఇకపోతే, కొందరు కొన్ని కొన్ని సమస్యలు ప్రస్తావించారు· ఇప్పుడు ద్వాపరయుగంలో *** అనే ఒకపాత్ర ఉంది· ఆ *** ఉపయోగించుకుని, అవతలి వాళ్ళను కొట్టడానికి ప్రయత్నం చేశారు· కాని ఇప్పుడు *** ఎట్లా తయారయ్యారంటే, ఇవతలివాళ్ళనే కొట్టే పద్ధతిలో ఉన్నారు· అది మేము బేర్ చేస్తాము· ఏం చేస్తాం? మా ఖర్మ అనుకుంటాం· ఇంతకంటే మేం ఏం

*** Expunged as ordered by the chair.

చేస్తాం? We will bear with the nuisances and nonsenses. I have heard him patiently.

(Interruptions)

సర్, నేను ఏమి చేస్తానండి? నేను దాని విషయంలో ఏమి ప్రస్తావించానో, లెటజ్ గెట్ లాంగ్ విత్ ది బిజినెస్ అని మనవిచేస్తున్నాను.

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- *** అనే మాటను రికార్డులనుంచి తీసేస్తున్నానండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అయ్యా, నేను వారిని అన్నానాండి? ద్వాపర యుగంలో *** ఆ పాత్ర ఉంటే, కలియుగంలో *** ఇంకో రకమైన పాత్ర ఉంటుందని మనవి చేస్తున్నాను. అంతకన్నా నేను ఏమి చెప్పమంటారు?

Mr. Deputy Speaker:- Anyhow it is removed from the records.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, *** అనే పదం అన్‌పార్లమెంటరీ కాదు. నేను ఎవరిని ఉద్దేశించి పిన్‌పాయింట్ చేస్తూ చెప్పలేదు. అది ఎవరికి తగులుతుందో వారికే తగులుతుంది. దానికొరకు మీరు రికార్డులోనుంచి పోరాదు అంటే, కాస్త తమరు ఆలోచించండి. అని సవినయంగా మనవిచేస్తున్నాను. గుమ్మడికాయలు దొంగ అంటే బుజాలు తడుము కొన్నట్లుగా ఉంది ఇది. నేను ఎవరిని అనలేదు. పేరుపెట్టి, మీరే ఆలోచించండి, కలియుగం పరిస్థితి ఏమిటో చెప్పాను. వి ఆర్ ప్రిపేర్డ్ టు బేర్ విత్ ఆల్ టైప్స్ ఆఫ్ న్యూసెన్స్ అండ్ నాన్సెన్స్. ఎందుకంటే కొందరు ఎక్కడ ఉంటే అక్కడ న్యూసెన్స్. ఎక్కడ ఉన్నా న్యూసెన్స్. ఇంతకు ముందు పి. జనార్ధనరెడ్డిగారు చెప్పారు. పాపము ఆయన ఎంతో బాధతో చెప్పారు. అక్కడ ఉన్న న్యూసెన్స్ ఇక్కడ ఉన్నన్యూసెన్స్, న్యూసెన్స్ మేము తప్పించు కొంటాము అంతే కాకుండా భరించుకుంటాము. ఎందుకంటే 100 సంవత్సరాల చరిత్ర గల పార్టీ మాది. మేము భరించాలి ఎటువంటి వాళ్ళనయినా. అక్కడ పోయి కూర్చున్నవాళ్ళు, వీ ఆర్ బేరింగ్ దెమ్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రికార్డింగ్ చేశారు వారు అన్నమాట.

(అంతరాయం)

There cannot be any debate. I have given you an opportunity. No further opportunity will be given.

శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి:- అధ్యక్షా, నాకు *** అని శాసనసభ్యుడు అంటే రికార్డులో పోయాయండి... తొలగించాలి..

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- *** అనేమాట రికార్డులోంచి చెరిపేస్తామండి, తీసేస్తామండి.

*** Expunged as ordered by the chair.

శ్రీ యం. నర్సింహులు:- శ్రీనివాసులురెడ్డి గారికి మైక్ ఇవ్వండి అని మాట్లాడ సాగారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నాకు మీ రికమండేషన్ అక్కరలేదు. ఐ డోంట్ ఏక్సెప్ట్ యువర్ రికమెండేషన్. మిమ్మల్ని అన్న రెండు మాటలు తొలగించాను.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ముఖ్యమంత్రిగారిని అన్నట్లు ఉన్నవి రికార్డులోంచి తొల గించండి. ఆయన అన్నమాట కూడా తొలగించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ముఖ్యమంత్రిగారిని రోజూ అంటున్నారు... శ్రీనివాసులు రెడ్డిగారూ దీనిమీద డిస్కషన్ అక్కరలేదు.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- ఆయన బొచ్చె.. అన్నారండి. ఏమి మాటలు మాట్లాడారో మీరు రికార్డులో చూడండి. అనరాని పదాలు అన్నారు. నేను మీకు దయచేసి ఎందుకు చెబు తున్నాను అంటే శ్రీ శ్రీనివాసులురెడ్డిగారి విషయంలో నేను ఆయనను 1978 నుండి...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ చరిత్ర వద్దండి. వారు అన్న మాటలు ఏమో చెప్పండి.

శ్రీ పి. జనార్ధనరెడ్డి:- అయితే ఇంతకు ముందు కూడా ఆయన తెలుగుదేశంలో ఉన్నప్పుడు రామారావుగారి కాబినేట్‌లో ఉన్నప్పుడు రామారావుగారిని దేవుడు అని పొగిడిన శ్రీ శ్రీనివాసులురెడ్డి రామారావును ఎన్నో మాటలు తిట్టారండి. అదేవిధంగా తెలుగుదేశం పార్టీనుండి కాంగ్రెస్ పార్టీలోకి వచ్చారు. కాంగ్రెస్ పార్టీలోకి వచ్చిన తరువాత చెన్నారెడ్డి ముఖ్యమంత్రి అయిన తరువాత వారిని పొగిడారు. తరువాత వారిని తిట్టారు. ఇప్పుడు ఈ ముఖ్యమంత్రిగారిని అన్నమాటలు తొలగించండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అబ్జెక్షనబుల్ అయితే తొలగిస్తాను.

శ్రీ యన్.టి.రామారావు(హిందూపూర్):- ఇప్పుడు వారు చెప్పిన రూల్స్ అన్నీ కూడా, తమ నిర్ణయానికి రూల్ 317 ప్రకారంగా అన్నిటినీ కూడా సూపర్‌సీడ్ చేస్తుంది. నేను చదువుతాను దయచేసి వినండి. "Any Member may, with the consent of Speaker, move that any Rule may be suspended in its application to a particular motion before the House and if the motion is carried, the rule in question shall be suspended for the time being. కాబట్టి మీకు స్వేచ్ఛ ఉంది. కేవలం ఇప్పుడు గౌరవనీయులు చెప్పారు. అది ***, *** ఉంచాం.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ***.

శ్రీ ఎన్.టి. రామారావు:- ఈ ప్రభుత్వం కనుక మేము చెప్పిన దానిని అంగీకరించ పోతే, కావాలంటే అప్రాప్రియేషన్ బిల్లు తీసుకురండి మీరు, దానిని పాస్ చేస్తాము, తరువాత హౌస్ సాంక్టిటీ ఉండకపోతే, చీఫ్‌మినిస్టర్ వచ్చి వారి సిద్ధాంతాలు చెప్పి ఇప్పుడు

*** Expunged as order by the chair.

ఉన్న పరిస్థితిలో ఓప్రక్క ఆడవాళ్ళు సారా పాటలమీద ఏ విధంగా ఇబ్బందులు పడుతున్నారు. దానిమీద చర్చ జరుగుతోంది. మనము చూస్తూనే ఉన్నాము. అదేవిధంగా రైతుల సమస్యలూ ఉన్నాయి మైనారిటీల సమస్యలూ ఉన్నాయి. ఎన్నో ముఖ్యమైన సమస్యలున్నాయి. కొత్త విధానాలు తెలుసుకుంటే తప్ప సరిఅయిన పద్ధతిలో మనము నిర్ణయాలు తీసుకోడానికి వీలులేదు కాబట్టి దయచేసి మేము కోరిన విధంగా, ప్రతిపక్షాలు అందరూ కోరిన దానికి ఇప్పుడున్న ప్రభుత్వవర్గం అంగీకరించినట్లయితే ఇది సక్రమంగా నడుస్తుంది. లేకపోతే వారు అదేవిధంగా మొండిపట్టుపడితే చేసుకోనివ్వండి, మేము వెళ్ళిపోతున్నాము. రెస్టు ఆఫ్ ది సెషన్ వుయ్ ఆర్ బాయ్‌కాటింగ్. మీ ఇష్టం వచ్చినట్లు ప్రజాస్వామ్యాన్ని వాడుకోదలిస్తే వాడుకోండి. సిగ్గులేకుండా వ్యవహరించండి. మేము మాత్రం దీనికి భాగస్వాములం కాము. we are not taking part in the deliberations for the rest of the session.

(తెలుగుదేశం పార్టీ గౌ. సభ్యులు వాకౌట్ చేశారు).

శ్రీ సి. నాగేశ్వరరావు:- అధ్యక్షా, ప్రభుత్వంవారు వారి విధానాలు చెప్పుకొనే అవకాశం వాళ్లకు ఉంది. నా విజ్ఞప్తి అరణ్యరోదనలా అయిపోయింది. దురదృష్టవశాత్తు ఇటువంటి పరిస్థితి రాకూడదని అనుకొన్నాము. ఏది ఏమయినా ప్రభుత్వం ఇచ్చే అస్యూరెన్స్‌కి. కాన్‌క్రీట్‌గా ఇచ్చే అస్యూరెన్స్‌కి అర్థం లేనటువంటి పరిస్థితి ఏర్పడింది. కాబట్టి ఈ హవుస్‌లో పాల్గొనడం అనవసరమని రెస్టు ఆఫ్ ది సెషన్ మేము బాయ్‌కాట్ చేస్తున్నాము. మీకు నమస్కారం.

(సి.పి.ఐ.కి చెందిన గౌ. సభ్యులు వాకౌట్ చేశారు).

శ్రీ కె. వెంకటేశ్వరరావు:- అధ్యక్షా, తమద్వారా ప్రభుత్వానికి పదే పదే విజ్ఞప్తి చేశాము. దీనికి ఉన్నటువంటి చట్టబద్ధత ఏమని ప్రశ్నిస్తూ, ఏమయినా విజ్ఞప్తితో ఆలోచిస్తారని చెప్పి మేము పదే పదే విజ్ఞప్తి చేసినా వారు పెడచెవిన పెట్టారు. కాబట్టి, గత్యంతరం లేని దశలో, మేము ఇందులో భాగస్వాములం కాదలచుకోలేదని మేము బాయ్‌కాట్ చేస్తున్నామని చెప్పి, తమకు నమస్కారం చేస్తూ సెలవు తీసుకుంటున్నాము.

(సి.పి.ఐ.(ఎం) గౌ. సభ్యులు వాకౌట్ చేశారు).

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, కానిస్టిట్యూషనల్ ప్రొవిజన్ నేను ఇంతకు ముందు చెప్పినాను. అడ్వకేట్ జనరల్‌ని సమ్మన్ చేయాలని చెప్పాను. గౌరవనీయులు యన్.టి.రామారావుగారు, వాళ్ళు రూలింగ్‌ని చూపించారు. దాని ప్రకారంగా మీకు పవర్స్ ఉన్నాయి. యూ కెన్ సస్పెండ్ ఎనీ రూల్. మన బిజినెస్ రూల్స్‌లో ఏదయినా చేయవచ్చు. కానీ బడ్జెట్ పాస్ చేయడం అనేది అప్రాప్రియేషన్ బిల్ అనేది కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్. దీనిని కూడా సస్పెండ్ చేయాలా. వద్దా అనేది మనము చర్చించాల్సిన అవసరం ఉంది., గౌరవనీయులు సమరసింహారెడ్డి గారు చెప్పారు. ఇది మన కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్.

వీ కెన్ సస్పెండ్ ఎనీ రూల్· మనకున్న లిటిల్ మెజారిటీతో మనము సస్పెండ్ చేసుకోవచ్చు· కానీ వీ హావ్ టు ఫుల్‌ఫిల్ కాన్‌స్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్· దానిని కూడా సస్పెండ్ చేయవచ్చా, చేయరాదా? అనేటటువంటి ఈ ప్రతిస్పంధన ప్రధాన ప్రతిపక్షం శాసనసభలో లేకుండా మిగతా అంశాలు చర్చించడం అంత సమంజసంగా లేదు మాకు, అని నేను మనవిచేస్తున్నాను· కాబట్టి మీరు కొద్ది క్షణాలు శాసనసభను అడ్జర్న్ చేసి అడ్వకేట్‌జనరల్ ఒపీనియన్ తీసుకోండి· ఎవరి ఒపీనియన్ తీసుకోకుండా, మీరు కూడా కానిస్టిట్యూషనల్ ఆబ్లిగేషన్స్ ఫుల్‌ఫిల్ చేయాల్సిన అవసరం లేదు· ఆక్ట్ పరిధి రూల్స్· ఏవైనా ఆబ్లిగేషన్స్ వుంటే మీరు రూలింగ్ ఇవ్వండి· చంద్రశేఖర్‌గారి (ప్రభుత్వం)కి ఉద్వాసన జరిగినప్పుడు పార్లమెంట్‌లో ఈ విధంగా చర్చించడానికి·····

(అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రిపిటీషన్ వద్దు·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- కాబట్టి, మీరు హవుస్ అడ్జర్న్ చేయండి· అడ్వకేట్ జనరల్‌గారిని సమ్మన్ చేయండి· అంతవరకూ ఏ చర్చ తీసుకున్నా బాగుండదు· హుందాతనంగా ఉండదు· ప్రధాన ప్రతిపక్షం ఎవరూ లేనప్పుడు వన్‌వే ట్రాఫిక్‌గా పోవడం సమంజసం కాదు· కాబట్టి వెంటనే యూ మస్ట్ సమ్మన్ అడ్వకేట్ జనరల్, అంతవరకూ హవుస్ అడ్జర్న్ చేయండి·

శ్రీ యం· నర్సింహులు:- రాష్ట్రంలో హరిజన, గిరిజన, బలహీన వర్గాలమీద జరిగినటువంటి అనేకహత్యలూ, మానభంగాలకు సంబంధించినటువంటి విషయాలు చర్చించవలసిఉంటే, అదేరకంగా తెలంగాణా సమస్యలు చర్చించవలసిన అవసరం ఉంటే వీటన్నింటినీ చర్చించడానికి వీలులేని పరిస్థితిలో ఈ ప్రభుత్వం కొనసాగుతుంది కాబట్టి ఈ రెస్ట్ ఆఫ్ ది పీరియడ్ నేను కూడా బాయ్‌కాట్ చేస్తున్నాను·

(వాకౌట్ చేశారు)·

శ్రీ వి· శివరామకృష్ణారావు(బద్వేల్):- ఈ సభలో ఎప్పుడూ కూడా విచిత్రమయిన పరిస్థితిలో మనము కొనసాగుతున్నట్లుగా అర్థము అవుతుంది· నా మాట వినండి·

శ్రీ యన్·వి· కృష్ణయ్య:- అధ్యక్షా, ఈ ప్రభుత్వం *** 10·20 ఉ·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఐ ఎక్స్‌పంజ్ ఇట్ ఫ్రంది రికార్డ్స్·

శ్రీ యన్·వి· కృష్ణయ్య:- ప్రజాసమస్యలు చర్చించవలసిన ఈ అసెంబ్లీలో ఏనాడూ ప్రజల సమస్యలు చర్చించ లేదు· చర్చించడానికి సిద్ధముగా లేరు· అందుకని వెంటనే ఒక సజీవమైన ప్రభుత్వం ఏర్పాటు కావాలి సజీవమైన ప్రభుత్వంతో చర్చించాలి కాని ఈ *** 107 డిగ్రీల జ్వరంతో ఉన్నటువంటి ఈ ప్రభుత్వం ఇక్కడ ఉన్న ఈ పరిస్థితులలో మేము

*** Expunged as ordered by the chair.

ఇక్కడ ఉండలేము అధ్యక్షా. ఈ రెస్టు ఆఫ్ ది పీరియడ్ సి.పి.ఐ. (యం.ఎల్.) పార్టీకి సంబంధించిన మేము ఇద్దరం కూడా వాకౌట్ చేస్తున్నాము.

(సి.పి.ఐ. (యం.ఎల్.) గౌ. సభ్యులు వాకౌట్ చేశారు)

శ్రీ వి. జగపతిరావు (కరీంనగర్):- అధ్యక్షా, అపోజిషన్ లీడర్స్ పెద్దలు మళ్లీ ఒకసారి అడ్జర్న్మెంటు చేయమని కోరారు. దానికి నా సూచన ఏమంటే 22 రోజుల సభా సమావేశాలు దాదాపు 68 శాతం సమయం బిజినెస్ అడ్వయిజరీ కమిటీ రూంలో స్పెండ్ చేయడం జరిగింది. మరి 32 శాతం సమయం మాత్రమే అసెంబ్లీలో చర్చలకు సమాధానాలు ఇవ్వడం జరిగింది. మరొకసారి అడ్జర్న్మెంటు అడిగారు దానికి నేను టోటల్‌గా వ్యతిరేకిస్తున్నాను. దీనిప్పై పేపర్స్‌లో ఎడిటోరియల్స్ కూడా వ్రాస్తున్నారు. పార్లమెంటేరియన్స్ వచ్చి నవ్వుకొంటున్నారు. దాదాపు 70 శాతం సమయాన్ని హౌస్ అడ్జర్న్మెంట్ చేస్తూ పోతే గంటలు గంటలు రోజులకు రోజులు ఈ సభాసమయాన్ని ముఖ్యమైన అంశాలు ఏవీ చర్చించకుండా డిమాండ్స్ అన్నీ గిలెటిన్ చేసి ఒకటో రెండో సబ్జెక్ట్స్ వారాల తరబడి రోజుల తరబడి చిన్న సమస్యలను పట్టుకొని గంటల తరబడిగా సమయం వేస్టు చేయడాన్ని నేను టోటల్‌గా ప్రొసీజర్‌కు పార్లమెంటరీ డెమాక్రసీకి విరుద్ధంగా చేస్తున్నారు కాబట్టి మిమ్ములను అడ్జర్న్ చేయవద్దని మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగర్‌రావుగారు మీరు రెయిజ్ చేసిన పాయింట్ ఆఫ్ ఆర్డర్‌లో చెప్పినటువంటి కాన్స్టిట్యూషనల్ డెడ్ లాక్ వచ్చింది. అడ్వకేట్ జనరల్ ఒపీనియన్ తీసుకొని సూచించమన్నారు. మరి పొజిషన్ అంతా క్రిస్టల్ క్లియర్‌గా కనబడుతోంది. హైపోతెటికల్‌గా మరి ఫ్యాక్ట్స్ అనుకొని క్రైసెస్ వచ్చాయి. దాని గురించి అనవసరంగా సమయం వ్యర్థము చేసుకోవలసిన అవసరం నాకు కనబడడం లేదు. గవర్నమెంటు రిజైన్ చేసిందా అన్నారు, రిజిగ్నేషన్ అంటే గవర్నర్ గారికి ఇస్తే తప్ప అది కాదు. వారు పార్టీ అధ్యక్షునికి పర్మిషన్ అడిగారు. ఆయన పర్మిషన్ ఇచ్చారు. అంత మాత్రం చేత రిజైన్ చేసినట్లు కాదు. ఇట్ ఈజ్ ఎ ఫుల్ ప్లెడ్జ్డ్ గవర్నమెంటు. మరి బిల్స్ అడ్వాన్స్ చేసి అప్రొప్రియేషన్ బిల్లు పాస్ చేయమంటున్నారు, ఎందుచేత అంటే ఇప్పుడు పాస్ చేసే అటువంటి వాటికి సాంక్టిటీ లేదు, వచ్చే గవర్నమెంటు అప్రొప్రియేషన్ బిల్లు పాస్ చేస్తే మరి దానికి సాంక్టిటీ వస్తుందా, అమలు జరుపుతుందా అని అన్నారు. బడ్జెట్‌ను మనము ఈ గవర్నమెంటు ద్వారా పాస్ చేసుకొంటే మిగతా విషయాలు ఆ గవర్నమెంటుతో చర్చించుకొంటే తప్పేముంది, అందుకోసం సెల్ఫ్ కాంట్రడిక్టరీగా ఉంది. బడ్జెట్‌ను అడ్వాన్స్ చేయవలసిన పరిస్థితి లేదు. బడ్జెట్ అడ్వాన్స్ చేయడం అంటే అన్ యూజువల్ సర్కమ్‌స్టెన్సెస్‌లో రూల్స్ సస్పెండ్‌చేసి చేయవచ్చును. రూల్స్ సస్పెండ్ చేయవలసిన అవసరం కనబడడం లేదు. హౌస్ అంతా రూల్స్ సస్పెండ్ చేయడానికి అగ్రీ కావాలి, అగ్రీ అయ్యే పరిస్థితి లేదు. It is a fullfledged Government carrying a majority. I have already given my ruling on that. Therefore, all these doubts are unfounded and founded only on illusory facts , and hypothetical facts.

Sri Ch. Vidyasagara Rao:- Whether they want to sack the Minister for that only not to pass the appropriation bill?

Mr. Deputy Speaker:- Do you want to sack the Minister?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు మీ అభిప్రాయాన్ని నిష్పక్షపాతంగా వెలిబుచ్చారు. అడ్జర్న్ చేయవలసిన అవసరం లేదన్నారు. ఆ కాంగ్రెస్ పార్టీవారు 28వ తారీఖునే చూస్తున్నారు మధ్యలో ఉన్న రోజులు చూడడం లేదు. సమస్యలు చేపట్టడం లేదు. డిమాండ్లు చేపట్టడం లేదు. దే వాంట్ టు సాక్ ది గవర్నమెంట్ అండ్ మినిస్టర్స్. మాకు సమాధానాలు చెప్పేటటువంటి గౌరవనీయులైన సమరసింహారెడ్డిగారు రోశయ్యగారు బ్రహ్మాండంగా సమాధానాలు ఇస్తారు, కాని రోశయ్యగారు బయట సత్యాగ్రహము చేస్తున్నారు. Whether he boycotted the Session? లేక వారు కూడా మిగతా శాసనసభ్యులు పోయినట్లు ప్రభుత్వానికి వ్యతిరేకముగా పోయినారా? అనుకూలముగా పోయినారా, ఏమిటీ గందరగోళ పరిస్థితి? ఇక్కడ గందరగోళ పరిస్థితి ఉంది కాబట్టి మీరు అడ్వకేట్ జనరల్‌ను పిలిచి ప్రెసిడెంట్ రూలే శరణ్యమా మరి ఏమి చేయాలి అసలు ఈ ప్రభుత్వం సమర్థవంతంగా సమాధానం ఇచ్చే పరిస్థితిలో లేదు, ముఖ్యమంత్రిగారు 28వ తారీఖు పోతున్నారంటే వారి కౌన్సిల్ ఆఫ్ మినిస్టర్స్ మనస్సులో ఏముంటుంది? వారు అభిప్రాయాలు సమాధానాలు ఏవిధంగా ఇస్తారు? అసలు ఈ శాసనసభ ముఖ్యమంత్రిగారిని మార్చడానికా? మరొక క్యాబినెట్ తేవడానికా లేక ప్రజల కార్యక్రమాలను నడపడానికా, అధ్యక్షా సభను అడ్జర్న్ చేసి అడ్వకేట్ ఒపీనియన్ తీసుకొని సరైన సమాధానం చెప్పించండి.

డా. వి. శివరామకృష్ణారావు:- అధ్యక్షా, ప్రతిపక్ష నాయకులు ప్రతిపక్ష పార్టీలు ఈ శాసనసభ మిగతా కాలాన్ని బాయ్‌కాట్ చేస్తున్నారు. మీరు ఏదో ఒక నిర్ణయం తీసుకొని ఇప్పుడు ఉన్న పరిస్థితిలో మీరు చెప్పినట్లుగా అప్రోప్రియేషన్ బిల్లు. It is a constitutional obligation and it is not just like you can take it away or you can weed it away. కాబట్టి నేను చెప్పేదేమంటే బిజినెస్ అడ్వయిజర్ కమిటీ నాయకులతో చర్చించి సభను వెంటనే వాయిదా వేసి సరైన సముచిత మైన నిర్ణయం తీసుకోవాలని కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- All right. Now, we shall have an informal meeting with the floor leaders.

Sri Mohammed Amanullah Khan (Chandrayanagutta):- There is no need to have the Session now.

Mr. Deputy Speaker:- There is every use.

## వివరణ నిమిత్తం కోరిన అంశం:
## వైద్య, ఆరోగ్యశాఖామంత్రి శ్రీ రోశయ్యగారి సత్యాగ్రహం గురించి.

Sri Mohammed Amanullah Khan:- One Senior Minister is sitting in front of the entrance gate to the House. సార్ సీనియర్

మంత్రి శ్రీ రోశయ్యగారు గేటుదగ్గర కూర్చున్నారు, ఇది హౌసా, ఏమన్నానా? ఇది సెషనా, దిల్లగినా, మజాకా అయిపోయింది. ఆయన అగేనెస్ట్ ది చీఫ్ మినిస్టర్ కూర్చున్నారా, లేక ఎగ్‌నెస్ట్ హై కమాండ్ కూర్చున్నారా ఏంది ఇది, ఎందుకు కూర్చున్నార్ సార్?

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు కూర్చోండి నేను తెలుసుకొని చెపుతాను.

శ్రీ డి.కె సమరసింహారెడ్డి:- అమానుల్లాఖాన్ వెలిబుచ్చిన అభిప్రాయంతో వారి ఆవేదనతో నేను ఏకీభవిస్తున్నాను. ఈ బడ్జెట్ సెషన్ స్టార్ట్ అయినప్పటినుంచి పరిస్థితి చూస్తే క్వశ్చన్ అవర్‌లో మాట్లాడనివ్వరు, డిమాండ్స్ డిస్కస్ చేయనివ్వరు, గవర్నమెంటుని రిప్లై చేయనివ్వరు. ప్రధాన ప్రతిపక్షం వాళ్లు ముఖ్యంగా మిగతా ప్రతిపక్షాల వారు మాట్లాడే సమయాన్ని అంతా వాళ్లే మాట్లాడి టైమ్ కాజేసిన సంఘటనలు ఈ బడ్జెట్ సెషన్‌లో మొదటినుంచి జరిగినటువంటి అంశం. నిన్న మీరు కీలకమైన చర్చకు రెండు గంటల సమయం ఇచ్చినప్పుడు వారు 5 గంటలకు పైగా చర్చ జరిపారు. ఇక మిగతా ప్రతిపక్ష నాయకులు విసుగుచెందిన పరిస్థితిలో ప్రభుత్వ పక్షంనుంచి జవాబు కూడా ఇవ్వ నీయడం లేదు శాసనసభాధ్యక్షులుగా మీరు రూలింగ్ ఇచ్చినా మీ స్థానాన్ని గౌరవించరు. శాసనసభ్యులను అవమానపరుస్తారు. న్యాయవ్యవస్థను కించపరుస్తారు. ఈ పద్ధతిలో వారు ప్రవర్తిస్తున్నప్పుడు మాకు శక్తి లేక కాదు సంఖ్య లేక కాదు మాకు శక్తి ఉంది. సంఖ్య ఉంది. తీసిపడేయాలంటే ఎక్స్‌పెల్ చేయాలంటే చేయవచ్చు. ఇంతకు పర్యాయం
10.30 మూడుసార్లు చేశాము. వాళ్లలో మానసిక మార్పు వస్తుందని, మానసిక ప్రక్షాళన
ా. జరుగుతుందని నియమనిబంధనల ప్రకారం నడుకొంటారని అనుకొంటే అదికూడా ఆశలు అడియాశలు అయిపోయినాయి అధ్యక్షా. ఇంకా ఆ పరిస్థితులలో రోశయ్యగారు పాపం విసుగుచెందారు. ఈ పరిస్థితివల్ల. He got vexed. ఇంకా పద్ధతిలో ప్రరిస్థితులలో పక్షంవాళ్లు ఉంటే పాపం మిగతా ప్రతిపక్షం వాళ్లపరిస్థితి ఎలా అయిపోయింది అంటే ద్వాపరయుగంలో నాడు కౌరవ మహాసభలో ద్రోణుడు, భీష్ముడు, కృతవర్మ పాపం ఏమి జరుగుతున్నాయో కళ్లు మూసుకొని కూర్చొని అక్కడ కౌరవులు ఏమి అన్నా కొంచెం ఏది అయితే లేచి నిలబడిచెప్పారు. అట. ఆ పద్ధతి లోపల ఉండగా కలియుగంలోపల అక్కడ వాళ్లపట్ల ఆ పద్ధతిలో ముగ్గురు వాళ్లు అయిపోయినారు. విద్యాసాగరరావుగారిని నేను ఏమీ అనడం లేదు.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- సమరసింహారెడ్డిగారు వారు సభలో లేనప్పుడు....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- నేను ఏమీ అనడం లేదు. నేను చాలా గౌరవంగా మాట్లాడుతున్నాను.

మిస్టర్ డిప్యూటీ స్పీకర్:- మీరు గౌరవంగా రిఫర్ చేయాలి తప్ప. మీరు అగౌరవంగా రిఫర్ చేయకూడదు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, వాళ్లను నేను భీష్మాచార్యుడు, ద్రోణాచార్యులు, కృతవర్మలతో పోలుస్తున్నాను. అంటే అంత ఘనత వహిస్తున్నారు వాళ్లు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు అంటే నాకు ఏమీ అభ్యంతరం లేదు....

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, రోశయ్యగారు విసుగుచెంది ఈ శాసనసభ సమావేశాలు పూర్తి అయ్యేవరకు ప్రతిపక్షాల ఆత్మప్రక్షాళన అయ్యేవరకు వారు ఆత్మ ప్రక్షాళన చేసుకోవాలని ఆత్మపరిశీలన చేసుకోవాలని అప్పటికైనా సాంప్రదాయ బద్ధంగా రూల్సు నియమనిబంధనలు వర్తించే పద్ధతిలో భగవంతునియొక్క ఉపదేశంవారికి కలుగ చేయాలని ప్రార్థిస్తూ ఆయన నిరాహారదీక్షలో కూర్చున్నారు. మరి ఈ పద్ధతిలో ఎప్పటికైనా వాళ్ళకు నచ్చచెప్పి వాళ్ళలోపల మానసిక విశ్లేషణ కల్గించే ప్రయత్నంచేయాలి. సక్రమంగా ఇక్కడ శాసనసభలో ప్రవర్తించే పద్ధతిలో .... రోశయ్యగారికి ఇక్కడకు తీసుకురావడానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా! గవర్నమెంట్‌లో ఒక సీనియర్ మినిష్టర్ అక్కడ, పోయి కూర్చుంటే, ఈ హౌస్ ఎందుకు ఈ బిజినెస్ ఏమిటి ఇది... క్యాబినెట్ ఉందా లేదా? చీఫ్ మినిస్టర్ ఉన్నారా, లేరా ఏమిటి ఇది?.....

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- క్రిటికల్ ప్రాబ్లెమ్. మీ ఆవేదన అందరూ అర్థంచేసుకున్నారు. దానిమీద సమరసింహారెడ్డిగారు చెప్పారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా! చెప్పలేదు. సమరసింహారెడ్డిగారు అంటే నాకు చాలా గౌరవం కాని ట్విస్టు చేసినారు. ఎందుకంటే రోశయ్యగారు ఎగెనెస్టు హైకమాండ్ డెసిషన్ కూర్చున్నారా? ముఖ్యమంత్రికి ఎగెనెస్టుగా కూర్చున్నారా? ఎందుకు కూర్చున్నారు? ఆయన చెప్పాలి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆయన ఇన్‌ఫర్‌మేషన్ నాదగ్గర ఉన్నది. దయచేసి కూర్చోండి. ఈరోజు ఉదయం రోశయ్యగారు నాకు ఒక లెటరు పంపినారు అండీ. నిన్న శాసనసభలో జరిగిన మెడికల్ బిల్లుపై ఆయన రిప్లయ్‌కు సంబంధించిన అడ్డుగురించి జరిగిన సంఘటనవల్ల ఆయన మనస్సు వికలం చెంది లోగడ ఈ శాసనసభలో సంఘటనలు దృష్టిలో పెట్టుకొని ప్రధాన ప్రతిపక్షం మానసిక పరివర్తన చెందాలి అని చెప్పి గాంధేయ మార్గంలో సత్యాగ్రహం చేయాలని ఉద్దేశ్యం కల్గింది. నేను నిరాహారదీక్షకు కూర్చుంటాను అని చెప్పి నాకు ఇన్‌ఫర్‌మేషన్ పంపినారు. ప్రధాన ప్రతిపక్షం తప్పు, రోశయ్యగారి తప్పు దానిజోలికి నేను వెళ్ళడం లేదు. మరి రోశయ్యగారు బాధకల్గి నిరాహారదీక్షలో కూర్చున్నారు. ఏమైనా ఈరోజు శాసనసభలో జరిగిన పరిణామాలు, పార్టీల మధ్యజరిగిన పరిణామాలు ఇప్పుడు జరిగిన ఈవెంట్సు వీటిని దృష్టిలో పెట్టుకొని రోశయ్యగారు ఈ సెషన్ అయ్యేదాకా నిరాహారదీక్షకు కూర్చుంటాను అని నాకు లెటరు పంపారు. ఆ నిరాహారదీక్షను విరమించుకొని సభకువచ్చి కార్యక్రమాలను జరిపించవలసిందిగా నేను అపీలు చేస్తున్నాను. కాబినెట్టు మినిస్టర్లు సభలో అందరూ ఆ విధంగా అపీలుచేసి వారికి తోడ్పడవలసిందిగా అందరినీ రిక్వెస్టు చేస్తున్నాను. ప్రతిపక్ష పార్టీలను కూడా రిక్వెస్టు చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, మీరు ఎలా చేయడంలో శాసనసభ నడుస్తున్నప్పుడు వారికి బాధ కల్గిస్తే,, దానికి కాదు అనడం లేదు because we wanted that he should answer. శాసనసభ కార్యక్రమాలు నడిచి ఏదో ఒక సత్యాగ్రహం చేయడం కాని, సన్యాసం పుచ్చుకోవడం కాని మంచి పద్ధతి కాదు. సమనసింహారెడ్డిగారు హైప్రెజర్ గ్రూప్ అండీ వారు తట్టుకొంటారు. రోశయ్యగారు లోప్రెజర్ గ్రూప్ అండి వారు తట్టుకోలేరు. మేము అపీల్ చేస్తున్నాము. Minister should come. వచ్చి జవాబు చెప్పాలి. మరి జవాబు ఇచ్చేలోపల మిమ్ములను కూడా కోరుతున్నాను. అడ్వకేటు జనరల్‌ను తెచ్చి కానిస్టిట్యూషనల్ క్రైసిస్ మీరు రిజాల్వు చేయండి. దానికి హౌస్ ఎడ్జర్న్ చేయండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- బాపిరాజుగారు, సమరసింహారెడ్డిగారు, శ్రీనావాస్‌గారు వెళ్లి రోశయ్యగారిని తీసుకొని రండి.

శ్రీ కె. బాపిరాజు:- అధ్యక్షా! మీ ఆదేశాన్ని అనుసరించి రోశయ్యగారు ఎన్ని అడ్డంకులు వచ్చినా ఎంతో హుందాగా ఉండేవారు. బాలాబాధపడి.... మీ ఆదేశాల ప్రకారం వెళ్లి ఆయనను ప్రాధేయపడి తీసుకురావడం జరుగుతుంది. విద్యాసాగరరావు వస్తే మంచిది సంతోషిస్తాము.

డా. ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి (ఆలంపూర్):- అధ్యక్షా, ఈ మౌనపోరాటాలు, నిరాహారదీక్షలు ఇవి అన్నీ అపోజిషన పార్టీవాళ్లు చేయాలి వాళ్ల ప్రెరగేటివ్. ఎందుకంటే ఏదైనా మాకు ప్రభుత్వంనుంచి ఏమైనా వాగ్దానము, ఎస్యూరెన్సు కాని లేకపోతే మేము చేయాలి. అధికారపార్టీ వాళ్ల అధికారంలో ఉండి, వాళ్లు సమస్యలు తీర్చుకోగల్గే శక్తి ఉండి బయట నిరాహారదీక్షలు, మౌనపోరాటాలు చేస్తే ఎట్లా. అందుకని ఇప్పుడు రోశయ్యగారిని తీసుకువచ్చి తిరిగి సమాధానం చెప్పించాలి. వారు పోయి అక్కడ కూర్చోవడం ఎంత మాత్రం సబబుగా లేదు. ఇప్పుడు రోశయ్యగారు సమాధానము చెప్ప వలసిన అవసరం ఉన్నది. 5 గంటలు డిస్‌కషన్, దానిమీద సమాధానము రావలసిన అవసరం ఉంది. మాకు అనుమానాలు ఉన్నాయి. వాటిని అన్నిటిని తీర్చవలసిన అవసరం ఉంది. తరువాత మెడికల్ బిల్లు విషయాలు, లేకుంటే సాయంత్రం రాబోయే బిల్లు విషయాలు ఉన్నాయి. వాటికి అన్నిటికి సమాధానం చెప్పవలసిన అవసరం ఉంది. వారు బయట కూర్చుంటే మెడికల్ హెల్తు విషయాలు ఎవరూ చెప్పడానికి వీలులేదు. నల్లబిల్లు తిరిగి రాబోతున్నది, అందుకని వారిని విరమింపచేసి మరి అసెంబ్లీ లోపలకు తిరిగివచ్చి మిగతా విషయాలు చెప్పి అన్నివిషయాలు సమాధానం చెప్పింది అదేవిధంగా భవిష్యత్తు కార్యక్రమాలు ఏవి అయితే ఉన్నాయో అలాగే మెడికల్ హెల్త్ విషయాలు, దాని విషయాలు చెప్పించ నేయండి.

౧.40 శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఒక టెక్నికల్ పాయింటు. నిన్న మెడికల్ కాలేజీల గురించి 2 గంటల చర్చ 5 గంటలు జరిగింది. అది కరెక్టు. మంత్రిగారు జవాబు ఇచ్చేప్పుడు క్లారిఫికేషన్స్‌కు అవకాశం కావాలి. ఇప్పుడు టైం లేదు, సాయంత్రం కాని రేపు కాని పెట్టండి అని తమరిని అపోజిషను పార్టీలవారు అంతా రిక్వెస్టు చేశారు. Discussion is deemed to have been answered అని చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఇప్పుడు ఆ మెరిట్సులోకి పోవడం లేదు. మీరు వేరే ఇష్యూలోకి తీసుకొని వెళుతున్నారు. ఫ్లోర్ లీడరు అయి ఉండి కూడా మీరు డీవియేట్ అవుతూ ట్రెంవేస్ట్ చేస్తే ఎలాగ?

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- నేను ఏమి చెబుతానో వినండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమిటి వినేది? మీరు డీవియేట్ అవుతున్నారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- చెప్పనీయండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పద్ధతిలో చెప్పండి. సమయం వ్యర్థం చేయబోకండి. Several times you have taken. But you have not gone into the subject.

Sri Mohd. Amanullah Khan:- You have given the ruling that the discussion was deemed to have been answered

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఆ సబ్జక్టులోకి వెళ్ళడం లేదండి. That issue is not before the House. Please leave it there.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- వినండి సార్.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- సమయం వ్యర్థం చేస్తున్నారు.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, ఒక్క నిమిషం. డీమ్డ్ టు హావ్ బీన్ ఆన్సర్డ్ అని మీరు చెప్పారు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ఏమి చెప్పినప్పటికీ ఇప్పుడు నేను వినను. ఆ ఇష్యూ ఇప్పుడు మనముందు లేదు. ఆ ఇష్యూ వచ్చినప్పుడు దానిని గురించి నేను ఆలోచిస్తాను. మిమ్ముల్ను వింటాను. తగు నిర్ణయం తీసుకుంటాను. That is not the issue now. Please leave it there.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- ఆ విషయం గురించి నేను చెప్పడం లేదు. ఒక టెక్నికల్ పాయింటు గురించి చెబుతాను. You have spoken that it was deemed to have been answered. Is he going against your ruling?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అది రోశయ్యగారితో సంప్రదించిన తరువాత చెబుతాను.

శ్రీ మహమ్మద్ అమానుల్లాఖాన్:- అధ్యక్షా, మీ రూలింగుకు వ్యతిరేకంగా పోయి ఆయన అక్కడ కూర్చున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- ప్రధాన ప్రతిపక్షంవారి యాటిట్యూడ్‌కు వ్యతిరేకంగా వెళ్ళి కూర్చున్నానని ఆయన చెప్పాడు.

శ్రీ కె సాయిరెడ్డి (హుజూరాబాద్):- అధ్యక్షా, శ్రీ రోశయ్యగారు చాలా దశాబ్దాలుగా రాజకీయాలలో ఉన్నవారు. నారు సీనియర్ నాయకులు. ప్రస్తుతం ఆయన మనకు ఆరోగ్యశాఖామాత్యులు. నిన్న రెండు గంటల చర్చ అనుమతించిన తరువాత ఒక్క ప్రధాన ప్రతిపక్షంవారు 2 గంటలు సమయం తీసుకున్నారు. మిగిలిన పార్టీలవారు 2, 2 1/2 గంటలు తీసుకున్నారు. మొత్తంమీద 5 గంటలు మేము ఓపికగా విన్నాము. ప్రభుత్వం ఏ పరిస్థితులలో మెడికల్ కాలేజీలు కొత్తగా స్థాపించడం గురించి ఆలోచన చేసిందో శ్రీ రోశయ్యగారు చెబుతారు విందామని అనుకున్నాము. కాని మాకు నిరుత్సాహం కలిగింది ఈనాడు ఉదయం రాగానే శ్రీ రోశయ్యగారు ఎండలో కూర్చున్నారు. వారిది బట్టతల. ఇప్పుడు అది మెరుస్తున్నది. కాని ఒకటి, రెండుగంటలు మిట్టమధ్యాహ్నం అయితే అది మాడిపోయే పరిస్థితి ఉంది వారి ఆరోగ్యం చెడిపోతే మొత్తం రాష్ట్రం అనారోగ్యానికి గురి అయ్యే పరిస్థితి ఉంది. ఈనాడు రాష్ట్రంలో పరిస్థితి బాగా లేవు. కరువు పరిస్థితులు ఉన్నాయి రాజకీయంగా సంక్షోభం ఏర్పడింది. దయచేసి మీరు, మేము - అందరం కూడా వారిని సభకు వచ్చేటట్లుచేసి ఈ సభా కార్యక్రమం నడిపించ వలసిందిగా కోరుతున్నాను.

Mr. Deputy Speaker:- I request the Floor leaders of the Opposition, Sri Bapiraju, Sri Samarasimha Reddy and Sri D. Srinivas to kindly go to Sri Rosaiah and convince him to come to the House.

శ్రీ వి. జగపతిరావు:- అధ్యక్షా, నేను కూడా ఛెయిర్‌కి అప్పీల్ చేస్తున్నాను. నేను తమరిని అభ్యర్థిస్తున్నాను.

శ్రీ కె. బాపిరాజు:- పంపించారు. మేము వెళ్లి వస్తాము. విద్యాసాగరరావుగారికి మేము మెసేజ్ పంపిస్తాము. విద్యాసాగరరావుగారూ - మీరు అసెంబ్లీని జాగ్రత్తగా చూసుకోండి.

(నవ్వులు)

శ్రీ వి. జగపతిరావు:- నేను తమరిని అభ్యర్థిస్తున్నాను అధ్యక్షా, మీ రిప్రజంటేటివ్‌గా కొంతమందిని సభనుంచి పంపించి వారిని నిరాహారదీక్ష మాన్పిస్తే బాగుంటుంది. ప్రభుత్వం వైపునుంచి ఉన్న బిల్లుమీద, డిమాండ్సుమీద వారు మాట్లాడాలి. మీరు నామినేట్ చేయండి. మేము వెళ్లి వారిని రిక్వెస్టు చేస్తాము.

Mr. Deputy Speaker:- Sri V. Jagapathi Rao also.

శ్రీ వి. జనార్ధనరెడ్డి:- హౌసు ఎడ్జర్న్ చేసి మీరు వెళ్లిరండి అధ్యక్షా.

శ్రీ కె. ఎర్రన్నాయుడు (హరిశ్చంద్రాపురం):- అధ్యక్షా, నిన్న శాసనసభలో జరిగినటువంటి పరిణామాలమీద గౌరవనీయులైన ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ రోశయ్యగారు గాంధేయవాద సిద్ధాంతంతో నిరాహారదీక్ష చేస్తున్నారు. తమకు తెలుసు. నిన్న 2 గంటల డిస్కషను మీరు ఎలొచేసారు. ప్రధాన ప్రతిపక్షం అంటే తెలుగుదేశం పార్టీవారు 2 గంటలు

తీసుకున్నారు· తరువాత అన్ని పార్టీలవారు మధ్యాహ్నం 2-30 ని·ల వరకు రిప్లయి వస్తుందని వెయిట్ చేశాము· ప్రత్యేకంగా ఈ సెషనులో జరిగినటువంటి పరిణామాలు అందరికీ అటువంటి మనస్తాపాన్నే కలిగిస్తున్నాయి· ఇవి పత్రికలద్వారా ప్రజలందరూ తెలుసుకొంటున్నారు· అసెంబ్లీలో ఏమి జరుగుతున్నదో పత్రికలద్వారా ప్రతిఒక్కరూ తెలుసుకొంటున్నారు· కనుక గౌరవనీయులైన ఆరోగ్యశాఖామాత్యులు నిరాహారదీక్ష విరమించి శాసనసభలో పార్టిసిపేట్ చేసి -శాసనసభద్వారా, పత్రికలద్వారా ప్రజలకు ఆ విషయాన్ని తెలియజేయాలని కోరుతున్నాను· అధ్యక్షా, మీరు ఆరోగ్యశాఖామాత్యులతో రిప్లయి ఇప్పించాలని మనవిచేస్తున్నాను· ఆరోగ్యశాఖామాత్యులు శ్రీ రోశయ్యగారికి కూడా విజ్ఞప్తి చేస్తున్నాను· వారు నిరాహారదీక్ష విరమించి శాసనసభలో పార్టిసిపేట్ చేసి చెప్పవలసింది ఏదో శాసనసభద్వారా ప్రజలకు సందేశం ఇవ్వాలని కోరుతున్నాను·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- శ్రీ రోశయ్యగారికి ఎప్పీల్ చేశాము· ఆ ప్రయత్నం ఇప్పుడు చేద్దాము· The questions are deemed to have been answered.* I adjourn the House for tea break for half an hour.

(The House then adjourned at 10.48 a.m.)

సభ తిరిగి మధ్యాహ్నం 12-10 గంటలకు సమావేశమైనది·
(ఉపసభాపతి అధ్యక్ష స్థానములో వున్నారు)·

**ప్రకటనలు**

(Interruptions)

Mr. Deputy Speaker:- All the Papers are deemed to have been laid on the Table. All the Reports of the Committee on Public Accounts are deemed to have been presented. All the Demands listed for today are deemed to have been moved and all the cut motions are deemed to have been moved.

**సభా సమక్షములో వుంచిన పత్రములు·**

1. re: Amendment issued to the A.P. Foreign Liquor and Indian Liquor Rules, 1970.

A copy of the Amendment issued to the Andhra Pradesh Foreign Liquor and Indian Liquor Rules, 1970 vide G.O.Ms.No.897, Rev. (Ex. III) Dept., dt. 28.8.1992, as required under sub-section (4) of Section 72 of the Andhra Pradesh Excise Act, 1968.

2. re: The 6th Consolidated Report of the Hon. Lokayukta of Andhra Pradesh for the period from 1.1.90 to 31.12.90.

---

* అనుబంధములో చూడనగును·

A copy of the 6th Consolidated Report of the Honourable Lokayukta of Andhra Pradesh for the period from 1.1.1990 to 31.12.1990 together with memorandum, in pursuance of Section 12(6) of the Andhra Pradesh Lokayukta and Upa-Lokayukta Act, 1983.

3. re: Report of the Commission of Inquiry on the death of Vinjamuri Sagar Babu.

A copy of the Report of the Commission of Inquiry on the death of Vinjamuri Sagar Babu, under the suspicious circumstances in Government Hospital, Guntur on 4.5.1991 together with the memorandum of action taken thereon, in accordance with Section 3, sub-section (4) of Commissions of Inquiry Act, 1952.

4. re: Report of the Commission of Inquiry on the suicide of Sri K. Chittibabu, Sub Inspector of Policy, Chillakallu Police Station.

A copy of the Report of the Commission of Inquiry on the suicide of Sri K. Chittibabu, Sub-Inspector of Police, Chillakallu Police Station and opening of fire by police on 28.11.1990, together with memorandum of action taken thereon, in accordance with Section 3, sub-section (4) of the Commissions of Inquiry Act, 1952.

5. re: Report of the Commission of Inquiry on the death of Kavuri Vinayababu in Policy custody of Amruthaluru Police Station, Guntur District on 9.3.1991, together with the memorandum of action.taken thereon.

A copy of Report of the Commission of Inquiry on the death of Kavuri Vinayababu in Policy Custody of Amruthaluru Police Station, Guntur District on 9.3.1991, together with the memorandum of action taken thereon, in accordance with Section 3, sub-section (4) of Commissions of Inquiry Act, 1952.

6. The Annual Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1989-90.

A copy of the Annual Administration Report of the Andhra Pradesh State Electricity Board for the year 1989-90, as required under sub-section (1) of Section 75 of the Electricity (Supply) Act, 1948.

7. G.O. containing an Amendment to rules relating to the regulation of restriction of Buildings under A.P. Gram Panchayats Act, 1964.

A copy of G.O.Ms.No. 405, PP & RD (Mandal-I) Dept., dt. 5.8.1992, containing an Amendment to rules relating to the regulation of restriction of Buildings and the use of sites for Buildings, as required under sub-section(5) of Section 217 of the Andhra Pradesh Gram Panchayats Act, 1964.

8. Finance Accounts for 1990-91, Appropriation Accounts 1990-91 and Report of the Comptroller and Auditor General of India for the year 1990-91.

A copy in each of the Finance Accounts for 1990-91, Appropriation Accounts 1990-91 and Report of the Comptroller and Auditor General of India for the year 1990-91 No. 2 (Civil) and No. 3 (Revenue Receipts) under clause (2) of Art. 151 of the Constitution of India.

9. Report of the Comptroller and Auditor General of India for the year ended 31.3.1991 No. 1 of 1992 (Commercial of the Govt. of Andhra Pradesh.

A copy of the Report of the Comptroller and Auditor General of India for the year ended 31.3.1991 No. 1 of 1992 (Commercial) of the Government of Andhra Pradesh, as required under clause(2) of article 151 of the Constitution of India.

Mr. Deputy Speaker:- Papers laid on the Table.

(2) ప్రభుత్వ లెక్కల సమితి నివేదికలు (1991-92) సమర్పణ.

1. Special Report (Eleventh Report) on Tirumala Tirupathi Devasthanam.

2. Special Report (Twelfth Report) on Andhra Pradesh Government Guest House, New Delhi.

3. Thirteenth Report on Excess Requiring Regularisation 1984-85 and Appropriation Accounts 1984-85.

Mr. Deputy Speaker:- Reports presented.

1992-93 సం. నకు బడ్జటు గ్రాంట్లకొరకు అభ్యర్థన.

అభ్యర్థన నెం. XLIII - చిన్నతరహా రేవుల అభివృద్ధి
అభ్యర్థన నెం XV - ప్రజాపనులు
అభ్యర్థన నెం. XLIV - రోడ్లు, వంతెనలు
అభ్యర్థన నెం IX - రవాణాశాఖ

"That the Government be granted a sum not exceeding Rs.15,66,23,000 under Demand No. XLIII--Minor Port Development."

"That the Government be granted a sum not exceeding Rs.72,10,78,000 under Demand No. XV--Public Works."

"That the Government be granted a sum not exceeding Rs.266,71,34,000 under Demand No. XLIV--Roads and Buildings."

"That the Government be granted a sum not exceeding Rs.8,55,61,000 under Demand No. IX--Transport Department."

Mr. Deputy Speaker:- The Demands moved. Now cut motions.

DEMAND No . IX - TRANSPORT DEPARTMENT, Rs. 8,55,61,000/-.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

రాష్ట్రప్రభుత్వం మిగిలిన రహదారులపైన బస్సు సర్వీసు నడిపించుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

మిగిలిన రహదారులను జాతీయంచేసి బసుసర్వీసులో నడిపించుటలో విఫలమైనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

నల్లగొండజిల్లా నార్కట్‌పల్లి నుండి అమ్మనబోలు, నకిరేకల్ నుండి గిరిజాల, సూర్యాపేట నుండి మిర్యాలగూడెం వయా కొపోలు టిమారం మీదుగా నడిచే బస్సులపైన చాలమంది ప్రయాణీకులు కూర్చుని వెళ్లే బస్సులు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ప.గో.జిల్లా పోడూరు మండలము పండితవిల్లూరు గ్రామములో ఊరులోపలి నుండి మార్టేరు నుండి కోడేరు వెళ్లే అన్నిబస్సులు నడపక, ఆపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ప.గో.జిల్లా ఆచంట నుండి వయా మార్టేరు, అత్తిలి, తాడేపల్లిగూడెం మీదుగా హైదరాబాద్ ఆర్.టి.సి. బస్సు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

కృష్ణాజిల్లా ఘంటసాలమండలం చినకళ్లేపల్లికి ఆర్.టి.సి. బస్సును తిప్పనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For not allotting Fund to construct Bus-Shelters at important centre in Wadharnapet area.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For not sanctioning Satellite Bus Depot at Alampur 'X' Roads in Alampur Constituency.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For not taking up Bus-Station and Bus-Shelter in Alampur Constituency.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

హైదరాబాదు పాతనగరంలో రాత్రి 9 గంటల తరువాత ఎ·పి·యస్·ఆర్·టి·సి· బస్సులు నడపకపోవడానికి నిరసన తెలియజేస్తున్నాను· వేసి గ్రాంట్ల కొరకు అభ్యర్థన·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

గౌలిగూడ కొత్తబస్సు డిపోలో ప్రయాణీకులకు తగినన్ని సౌకర్యాలు కల్పించక పోవటానికి నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ఎ·పి·యస్·ఆర్·టి·సి· వారు హైదరాబాదు నగరంలోని కేశవగిరి నుండి ఉప్పల్ బస్సు రూట్ నెం· 71 కె· ఎన్ని విజ్ఞప్తులు చేసినా పునరుద్ధరణ చేయనందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

కారవాన్ నియోజకవర్గంలో ఎ·పి·యస్·ఆర్·టి·సి·వారు తగినన్ని బస్సులు వేయ నందులకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ఒకవైపు ఆర్·టి·సి·లో నష్టం వస్తున్నదని అంటూ ఆర్·టి·సి·ని· పది డివిజనులు చేసి, పదిమంది ఛైర్మన్‌లను వేసి నష్టాలు పెంచి ప్రయాణీకులపై భారం వేస్తున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో ప్రయివేటు బస్సురూట్లలో ఆర్.టి.సి. బస్సులు నడపనందుకు, మారుమూల గ్రామాలకు రవాణా సౌకర్యము కలిగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం ఆర్.టి.సి. తాత్కాలిక బస్సు డిపోలో, పాత బస్సుల వలన, బస్సుల మరమ్మత్తుకొరకు అదనపు పరికరములు లేక, బస్సులు సక్రమంగా నడవక ప్రయాణీకులకు అసౌకర్యము కలుగుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ప.గో.జిల్లా ఆచంటలో ఆర్.టి.సి. బస్సుస్టాండ్ నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For not introducing the Electrovan manufactured by the BHEL and this savo scarco Petroleum products by the APSRTC.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For not implementing the anounced scheme of CARGO CUM BUS SERVICE through the APSRTC to facilitate GIRIJANS to sell their product.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For not preventing the fraud of bogus driving licences which has resulted in making A.P. most accident prone State in the country.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For not nationalising the Private Buses in and around Vijayawada.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

కుప్పం నియోజకవర్గంలోని కుప్పమ్ నుంచి ఇంటర్‌స్టేట్ బస్సులు నడపనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

We regret for not allocating sufficint funds to complete the RTS Bus Stations in the State.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

For increasing abnormally the fares in the APSRTC and thus causing hardships to the Comman Man.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము కాముటూరు గ్రామానికి, ఏడేయు విద్యార్థుల రవణా సౌకర్యార్థము సబర్బన్ బస్సు వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా యాచారం మండలము, మంతన్‌గౌరెల్లి మారుమూల గ్రామ ఆర్.టి..సి. బస్సు సక్రమంగా నడపనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము ముచ్చర గ్రామము మారుమూల గ్రామము, ఆర్.టి.సి. వారికి ఎన్నిసార్లు బస్సు సౌకర్యము కల్పించవలెనని కోరినా వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము చిప్పలపల్లి గ్రామానికి బస్సుసౌకర్యము ఆపివేసినందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలము తిమ్మాపూర్ గ్రామానికి బస్సు రెండవ ట్రిప్పు కొనసాగించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

బస్సులను శుభ్రముచేయుటలో కంట్రాక్టు విధానాన్ని ప్రవేశపెట్టి బస్సులను అపరిశుభ్రముగా తయారుకావడానికి అవకాశం కల్పించిన విధానాన్ని అరికట్టలేనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

హుస్నాబాద్ ఆర్·టి·సి· బస్ డిపో నిర్మిస్తామని ఆర్·టి·సి· మరియు ప్రభుత్వం ప్రకటించి కూడా నిర్మాణం చేపట్టబడనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

బొమ్మనపల్లి బస్‌స్టాండ్ నిర్మించమని కోరిన, మంత్రిగారు వాగ్దానంచేసి పిదప డిలే అవుతున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

హన్మకొండ నుండి వంగర వయా బొమ్మనపల్లి, కరీంనగర్ మీదుగా వేములవాడకు గతంలో నడపబడిన ఆర్·టి·సి· బస్‌ను బంద్‌చేసి తిరిగి నడపలేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

జాతీయం చేయబడిన రూట్లలో బస్‌లు సక్రమంగా టైములో నడపకపోవడం అట్టి బస్‌లపై పని చేయబడిన అందరిని ఆర్·టి·సి·లో నియామకం చేయనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ఆర్·టి·సి· బస్సులలో ఎం·ఎల్·ఎ·లకు కేటాయించబడిన సీట్లపై రిజర్వేషన్ గుర్తులు చూపించకపోవడమే కాకుండా బస్‌లు స్టేజీనుండి కదిలే వరకు సీట్లను అట్టిపెట్టే విధానం అవలంబించనందువల్ల, ప్రయాణీకులు కబ్జాచేయడం ఎమ్·ఎల్·ఎ· వచ్చిన తరువాత వారిని లేపటంమూలాన ప్రాముఖ్యత తగ్గి, అవమానము అవుతున్నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

కండక్టర్ల యొక్క ఉద్యోగ పక్షనావకాశాలు కల్పించబడనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ఆర్·టి·సి·కి కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కల్పించబడే ఋణసౌకర్యంను అదేవిధంగా వికలాంగుల, విద్యార్థుల రవాణా సౌకర్యాలయొక్క ప్రతిఫలాన్ని ఆర్·టి·సి·కి జమ చేయబడుబలేనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ప్రభుత్వంపై ద్వేషంతో ఆర్.టి.సి. బస్సులను రాడికల్స్ ఉద్యమకారులు లేదా విద్యార్థి ఉద్యమకారులు లేదా ఇతర ప్రజా ఉద్యమాల సందర్భాలలో నష్టపరుస్తున్న నష్ట పరిహారాన్ని ప్రభుత్వం ఆర్.టి.సి.కి ఇవ్వబడనందువలన, సంస్థ మూతపడే ప్రమాదం కలిగేదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.8,55,61,000/- for Transport Department by Rs. 100/-

ఆర్.టి.సి. బస్‌స్టాండ్‌లలోకల హోటళ్లలోని కల్తీ ఆహారాన్ని తయారుచేసి, విక్రయించే పద్ధతిని, అపరిశుభ్రత, అధిక ధరలను ప్రోత్సహించే పద్ధతిని అరికట్టబడుట లేనందుకు నిరసనగా.

DEMAND NO. XV - - PUBLIC WORKS : Rs. 72,10,78,000/-

To reduce the allotment of Rs.72,10,78,000/- for Public Works by Rs. 100/-

For not making any Provision in the budget for construction of over bridge across Chalivayu at Takumetla in Parkal Assembly Constituency.

To reduce the allotment of Rs.72,10,78,000/- for Public Works by Rs. 100/-

For not allocating in the amount to widen the narrow bridge at Kamareddypally near Parkal, Warangal District.

To reduce the allotment of Rs.72,10,78,000/- for Public Works by Rs. 100/-

For not taking steps to improve the roads condition by the Road and Buildings in Parkal Assembly Constituency.

To reduce the allotment of Rs.72,10,78,000/- for Public Works by Rs. 100/-

రాష్ట్రంలో చాలా రోడ్లు అధ్వాన్నంగా ఉండినా తగిన నిర్వహణకు సరిపడ డబ్బు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.72,10,78,000/- for Public Works by Rs. 100/-

జెడ్.పి.పి.ల నుండి స్వాధీనం చేసుకొన్న రోడ్లను ఏండ్ల తరబడి రిపేరు చేయకుండ ఉంటున్నదానికి నిరసనగా.

To reduce the allotment of Rs.72,10,78,000/-for Public Works by Rs. 100/-

పి.డబ్ల్యుడి. రోడ్డు ఆగపల్లి నుండి శ్రీశైలం లింకురోడ్డు వరకు సుమారు 20 సంవత్సరముల నుండి రోడ్డు మరమ్మత్తు కొరకు డబ్బు కేటాయించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.72,10,78,000/-for Public Works by Rs. 100/-

ఆగపల్లి, కల్వకుర్తి లింకురోడ్డు మధ్యన ఉన్న గుమ్మడవెళ్లి గ్రామసమీపములో ఉన్న బ్రిడ్జి నిర్మాణము చేపట్టనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.72,10,78,000/-for Public Works by Rs. 100/-

చిగురుమామిడి గ్రామంకు మంజూరి అయిన ఎ.ఆర్.డబ్ల్యు. స్కీమును అదేవిధంగా ఇందుర్తి నియోజకవర్గములోని అన్ని గ్రామాలలో మంచినీటి కొరత నివారణ గురించి నిధులకొరతను అధిగమించి అదనంగా 72 లక్షల రూపాయలు మంజూరి అడిగిని యివ్వబడ నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.72,10,78,000/-for Public Works by Rs. 100/-

ముల్కనూరు గ్రామంలోకల పాత ఐ.బి. గెస్టుహౌసు రిపేరు చేయడానికి డబ్బు మంజూరి యివ్వనందుకు గెస్టుహౌసు శిథిలము కావడముతోపాటు దాని స్థలముకూడ రక్షించుకునే ఏర్పాట్లు విఫలమవుతున్నందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.72,10,78,000/-for Public Works by Rs. 100/-

మండల సెంటర్సులలో పి.హెచ్.సి. సబ్‌సెంటర్స్ బిల్డింగ్‌లు నిర్మాణం చేపట్టబడ నందులకు మరియు హుస్నాబాద్‌లోని 30 పడకల హాస్పటల్‌కు కాంపౌండ్‌వాల్, ఆపరేషన్ గది, మంచినీటి వసతులు కల్పించబడనందులకు నిరసనగా.

To reduce the allotment of Rs.72,10,78,000/-for Public Works by Rs. 100/-

హుస్నాబాద్ గ్రామజనాభా పెరుగుదలరీత్యా అదనపు మంచినీటి సోర్స్ రిజర్వాయర్ కల్పించుటకు ఎన్నియోసార్లు విజ్ఞప్తి చేసినా ప్రభుత్వం యివ్వబడనందుకు నిరసనగా.

**DEMAND NO. XLIII--MINOR PORT DEVELOPMENT: Rs. 15,66,23,000/-**

To reduce the allotment of Rs.15,66,23,000/- for Minor Port Development by Rs. 100/-

రేవులు దాటడానికి శిథిలమైన నాటు పడవలకు అనుమతిచ్చి ప్రజల ప్రాణాలను బలి కొంటున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,66,23,000/- for Minor Port Development by Rs. 100/-

For abolishing the Shore Development Authority in the State.

To reduce the allotment of Rs.15,66,23,000/- for Minor Port Development by Rs. 100/-

కాకినాడ రేవుద్వారా జపాన్ ఎగుమతి చేయనుద్దేశించిన రొయ్యలు ఎగుమతిలో అక్రమాలకు పాల్పడిన వారిపై తగుచర్యలు గైకొననందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,66,23,000/- for Minor Port Development by Rs. 100/-

1978 నుండి ఈనాటికి బోర్ వెల్సు పెరిగినా రిగ్ రిపేరర్స్ కార్మికులు పెరగనందువలన రిపేర్సులలో జాప్యం చేయబడుచున్నందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,66,23,000/- for Minor Port Development by Rs. 100/-

24 సంవత్సరాలుగా టెక్నికల్ పోష్టులలో పనిచేస్తున్న వారికి టెక్నికల్ స్కేల్ యివ్వ బడనందుకు 10 సంవత్సరాలకు పూర్తి అయిన ఉద్యోగులను కూడ ప్రమోషన్ యిస్తామని, రెగ్యులర్ చేస్తామని చేయబడనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs.15,66,23,000/- for Minor Port Development by Rs. 100/-

రిగ్గులను రిపేరు చేయించమని జిల్లాకు ఒక క్రొత్త రిగ్గును కొనమని కోరినా ఈ విధంగా చేయకపోవడానికి నిరసనగా.

To reduce the allotment of Rs.15,66,23,000/- for Minor Port Development by Rs. 100/-

ఎన్నికలు జరగకుండానే ప్రాక్టికల్‌గా గుర్తింపువున్న యూనియన్లను పొరపాటున రద్దుఅయినట్లు ప్రకటించిన తప్పుడు ప్రకటనలపక్షపాత విధానానికి నిరసనగా.

DEMAND NO. XLIV - ROADS AND BRIDGES: Rs. 266,71,34,000/-

To reduce the allotment of Rs.266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా జి.హెచ్.కె. రోడ్డు చిట్యార్పు, వక్కడగడ్డ పరిధిలో లోతైన పెద్ద గోతులు పడి వాహనముల రాకపోకలకు అంతరాయం కలుగుతున్నప్పటికి ఆ గోతులను పూడ్చి రోడ్డును అభివృద్ధి పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లాలో ఆర్.ఎన్. రోడ్డులో కె.యం. 3/8 దేవరకోట సమీపంలో గుండేరు వద్ద, కె.యం. 9/6 లో కొత్తపల్లి వద్ద 15/8లో తెలుగురావుపాలెం వద్ద రీనిట్ మెంట్లు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by - Rs. 100/-

కృష్ణజిల్లా మచిలీపట్నం డివిజన్‌లోని చల్లపల్లి మచిలీపట్నం రోడ్డును అభివృద్ధి పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా ఐ.ఎన్.కె. రోడ్డు కూచిపూడి నుండి నిడుదవోలు వరకు చెడిపోయి వున్నప్పటికీ అభివృద్ధి పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా మచిలీపట్నం డివిజన్‌లోని రామానగరం - నడికుదురు (వయా) ఘంటసాల చల్లపల్లి - శ్రీకాకుళం (వయా) నడికుదురు, జి.హెచ్.కె. రోడ్డు అయ్యంకి చల్లపల్లి (వయా) కూచిపూడి, కొడాలిమోవ్వ - మచిలీపట్నం (వయా) కాజవగ్గిరా రోడ్లు అభివృద్ధి పర్చనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లాలో ఆర్.ఎన్. రోడ్డులో కె.యం. 3/8 దేవరకోట సమీపంలో గుండేరు వద్ద కె.యం. 7/6 లో ఘంటసాల, పాలెంవద్ద కె.యం. 9/6 లో కొత్తపల్లి వద్ద.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లాలో రామానగరం – నడికుదురు రోడ్డులో కె·యం· 13/6 గోగినేని పాలెంవద్ద చెడిపోయివున్న స్లేప్ కల్వర్టును అమర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లాలో యం·వి· రోడ్డు టు శ్రీకాకుళం రోడ్డులో కె·యం· 24/8 గూడపాడు వద్ద చెడిపోయివున్న కల్వర్టును పున: నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లాలో జి·హెచ్·కె· రోడ్డు ఫిట్జార్చు చెరువువద్ద (కె·యం· 35/2 వక్కలగడ్డ చెరువువద్ద (కె·యం· 36/2 వద్ద రిటయినంగు వాల్ను పున:నిర్మించ నందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లాలో జి·హెచ్·కె· రోడ్డు కె·యం· 23/6 వద్ద కూచిపూడి మలుపులో పడిపోయిన రిటయినింగు వాల్ను పున:నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా పెదపూడి, కూచిపుడి, చల్లపల్లిలో ఆర్· అండ్ బి· రోడ్డుకు ఇరు వైపులా సైడ్డ్రైన్లు నిర్మించనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కృష్ణాజిల్లా బందరు మండలం చిన్నాపురం – పెదయాదర, చిన్నాపురం – భవానీ పురం రోడ్లను తారురోడ్డుగా అభివృద్ధి పర్చనందుకు నిరసనగా·

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం మధిరరోడ్డు కలికోట నుండి వయా రాయనపేట, మోటుమర్రి రోడ్డు మరమ్మతు చేయనందుకు మరియు మోటుమర్రి మధ్య వున్న సాగుకు కాజ్‌వే నిర్మించి నందు కు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం టు అశ్వారావుపేట మిట్టపల్లి నుండి వయా పెదకోరుకొండ రోడ్డును కుర్నవెల్లి నుండి పెదకోరుకోండ వరకు మెటల్ వేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

_ ఖమ్మం టు అశ్వారావుపేట రోడ్డు అంజనాపురం నుండి వయా బల్లుపాడు, రామచంద్రాపురం, గూడూరులో కొంతవరకు రోడ్డు వేసి అక్కడక్కడ వున్న వాగులకు కాజ్‌వేలు నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

ఖమ్మం జిల్లా వైరాటు విజయవాడ రోడ్డు (వయా) ఎర్రుపాలెం వెడల్పు చేయుట మరియు గుంటలు పడి చెడిపోయినా మరమ్మతులు చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

For not attending to the maintenance works of several roads in Karimnagar, Mahaboobnagar and Warangal Districts so as to introduce the RTC Buses.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

For not alloting necessary funds to overbridge and by-pass road near Sangam Mandal Head quarter, Warangal District.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కారావాన్ నియోజకవర్గంలో రోడ్లు పూర్తిగా బాగుపరచనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

For not laying a road by-passing two railway level crossings near Aleru town on Hanumkonda - Hyderabad road.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

For not allowing necessary funds to lay black tap road in Warangal District taken from P.R. Department.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

మూసీనది పై యింకొక క్రొత్త వంతెన నిర్మించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

Sufficient funds are not allotted for Ayacut Roads in Alampur Constituency.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

Sufficient Budget allocations are not made for widening of Roads and Buildings Roads in Alampur Constituency.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

చార్మినార్ ఫలక్‌నామా రోడ్డును వెడల్పు చేసేపని పూర్తిగా చేయనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

Kuppam Constituency zone Roads Black Topping.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

For not being able to keep up the road infrastructure in reasonable ratio to the vehicle population.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

రాష్ట్రంలో 11,865 గ్రామాలకు రోడ్డు సౌకర్యం లేదు. ఈ సౌకర్యం కల్పించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కొత్తపల్లి ముల్కనూర్, హుస్నాబాద్ వరకు గల ఆర్. అండ్ బి. రోడ్డుపై 32 లక్షల రూపాయలు మంజూరి అయినను డబ్బుతో డాంబరు చేయుటకు టెండర్లు పెట్టి పనులు చేపట్టుటకు ఒక సంవత్సరం గడిచినా సి.టి.ఒ. నుండి ఆమోదము రానందుకు, వచ్చిన ప్రారంభించనందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

శనిశరం నుండి కరీంనగరం గోదావరిఖని రోడ్ రాజీవ్, గాంధీ రోడ్డును ఏ.డి.బి. బ్యాంకు అప్పు ద్వారా పూర్తి చేయుటకు సంవత్సరం గడిచిన పనులు ప్రారంభం కానందుకు నిరసనగా.

To reduce the allotment of Rs. 266,71,34,000/- for Roads and Bridges by Rs. 100/-

కరీంనగర్ అల్గునూరు మధ్య గల మానేరు నదిపై కొత్త వంతెన నిర్మాణం ప్రారంభించి 4 సంవత్సరాలుగడిచినా ప్రారంభ దశలోనే యుండుటయు రోడ్ బ్యాంక్ కావటం గంటల తరబడి వాహనాలు నిలిచిపోవుచున్న దానికి నిరసనగా.

Mr. Deputy Speaker:- The Cut motion moved.

---

సభ తిరిగి మధ్యాహ్నం 12-10 గం॥లకు సమావేశమైనది
(ఉపసభాపతి అధ్యక్షస్థానములో వున్నారు)

## వివరణ నిమిత్తం కోరిన అంశం:
## సీట్లను గంగాజలముతో ప్రక్షాళన చేయుట గురించి

(శ్రీమతి పి. శమంతకమణి తెలుగుదేశం పార్టీ సభ్యుల సీట్ల మీద గంగాజలం సంప్రోక్షించుచూ పాపము శమించుగాక అని అంటూ, తిరిగి వారి స్థానములోనికి పోయి కూర్చున్నారు)

శ్రీ ఇబ్రహీం బిన్ అబ్దుల్లా మస్కతి.– ఏమిటండి అధ్యక్షా....

(ఇంటరప్షన్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– ఆ విషయం మన అందరికి తెలుసు. మనం అందరం చూశాము.

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– ఇది సరియైన పద్ధతి కాదు. ప్రధాన ప్రతిపక్ష పార్టీకి సంబంధించిన సీట్ల మీద శమంతకమణిగారు ఏమి చేసినారు అక్కడ ఏమి కూడ చేసినారు? క్షుద్రపూజ చేసి పోయినది మేము మాయమైపోతామేమో... ఏమైపోతామో పూజా ఫలితాలు ఏవిధంగా ఉంటాయో.....

శ్రీమతి పి. శమంతకమణి (సింగనమల).– అధ్యక్షా, ఈ రోజున.....

శ్రీ సి.హెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, తమరు వారికి మాట్లాడడానికి పర్మిషను యిచ్చినారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నేను పర్మిషను యివ్వాను. తరువాత మీకు కూడా పర్మిషను యిస్తాను.

శ్రీమతి పి. శమంతకమణి:– అధ్యక్షా, ఈసారి అసెంబ్లీ సమావేశాలు మొదలు అయినప్పటి నుంచి యిక్కడ కూర్చున్న ప్రతి గౌరవసభ్యుడు చూస్తూనే ఉన్నారు. వింటూనే ఉన్నారు. ప్రతి రోజూ కూడా తెలుగుదేశం పార్టీ సభ్యులు ప్రతి గంట గంటకూ అడ్డము తగలడం – వారు వారి విషయాలు వచ్చినప్పుడు అయితే అతి వినయం ప్రదర్శించడం –

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.– వారు సభలో లేనప్పుడు మీరు విమర్శించకూడదు.. అందుకు నేను ఎలౌ చేయడం లేదు....

శ్రీమతి పి. శమంతకమణి:– అందువలన ప్రజా సమస్యలు గాని, రాష్ట్ర సంబంధిత సమస్యలుగానీ, జిల్లా సమస్యలు గాని ఏ ఒక్క సమస్య కూడా పరిష్కరించుకోవడానికి వీలు లేకుండా వారు అల్లర్లు చేయడం జరిగింది. పాపము నిన్నటితో పరిపక్వము చెందింది.

— — — — — —

ఒక ప్రక్కన మహిళా శాసనసభ్యులను తిట్టారు. ఒక ప్రక్కన కోర్టు జడ్జిమెంటును తిడుతున్నారు. పాపము పరిష్కారము గురించి గంగాజలములో, తులసీదళంతో ఆ సీట్లను పాపము క్షమించుటకు ప్రక్షాళన చేసినాను. యిప్పటికైనా ఆ సీట్లలో కూర్చుని ఉంటే వాళ్ల పాపము క్షమించి...

— — — —

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— నేను మైక్ విత్‌డ్రా చేస్తున్నాను. నేను కూర్చోమంటే మీరు వినిపించుకోవడం లేదే...

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— తులసీదళంతో మీరు కూడా మీ నెత్తిమీద చల్లుకుని, రోశయ్యగారి నెత్తి మీద కూడా చల్లండి. యిక్కడ సమస్య ఏమిటంటే మీకు అయిదు సంవత్సరాలు పరిపాలించండి అని అధికారం యిచ్చారు, ప్రభుత్వాన్ని నడపమన్నారు, అటువంటిదిపోయి - మంత్రిగారు యిక్కడ ఏదో రూపములో ఏదో విధంగా చర్చకు సమాధానం యివ్వవలసింది పోయి — మంత్రిగారు నిస్సహాయతతో స్పీకర్ ఆదేశాలు లెక్క చేయకుండా ధర్నా చేయడం — తెలుగుదేశం పార్టీ సభ్యులు బోయ్‌కాట్ చేయడం చాలా విచిత్రంగా ఉంది. రోశయ్యగారు పోవడంలో, definitely some action should be taken against him. అయన మంత్రిగా ఉండి నిస్సహాయతగ ఉంటే రాష్ట్రాన్ని పరిపాలించే యోగ్యత ఏవిధంగా ఉంటుందని ప్రజలు అనుకుంటారు.

— — — —

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— విద్యాసాగరరావుగారూ ప్రతి విషయం కూడా ప్రశయంగా ఉంటుంది...

— — — — — —

**Sri Ch. Vidyasagara Rao:- Because we are in the House...** తమరు అన్నారు కాబట్టి చెబుతున్నాను. మీ దృష్టికి తీసుకునిరావడం మా బాధ్యత కాబట్టి మీ దృష్టికి తీసుకునిరావడం జరుగుతున్నది. తులసిదళం వేస్తే కాస్త ధైర్యం వస్తుంది కాబట్టి మంత్రిగారు నెత్తి మీద కాస్త తులసీదళంతో పోయండి. మంత్రిగారికి సమాధానం చెప్పడానికి అవకాశం ఉంటుంది. అధ్యక్షా, ప్రధాన ప్రతిపక్షం ఎటూ లేదు కనుక ఎడ్వకేట్ జనరల్‌ను పిలిపించండి. వారిని పిలిపించడం చాలా అవసరం. యిది కానిస్టిట్యూషనల్ క్రైసెస్ కాదు అనేది టెక్నికల్‌గా కాదు... Technically, they say that they are functioning as Ministers... It is a strange affair. ముఖ్యమంత్రిగారు ఉన్నారు. మేము చేస్తామంటున్నారు. ఈ విధంగా 28వ తేది వరకు సాగితే ఆంధ్ర రాష్ట్రంలోని బొక్కసాన్ని ఖాళీ చేయడానికి — మీరు తలుచుకుంటే మీరు

ఏమైనా చేయవచ్చు· హైకమాండు ఏవిధంగా ఉందో, కాంగ్రెసు పార్టీ విధానం ఏవిధంగా ఉందో చూస్తూనే ఉన్నాం· యిక్కడ కానిస్టిట్యూషనల్ క్రైసిస్ ఏర్పడింది· మానసికంగా, నైతికంగా —

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- గవర్నమెంటు మీద నో కాన్ఫిడెన్సు మోషను పాసు కాలేదు· మెజారిటీ ఉంది· ఫుల్‌ఫ్లెడ్జ్‌డ్‌గా ఉంది· ఆఫీసులో ఉన్నారు· At his own will and pleasure, he wanted to step down. For that, you cannot say 'Constitutional breakdown'.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- మెజారిటీ ఉన్నప్పటికీ — హైకమాండ్ చెప్పిన ప్రకారం — ఏ ఫైల్ మీద ఏ మంత్రిగాని సంతకము చేయడానికి వీలు లేదు· కాని వారు జి·ఒ·లు ఇష్యూ చేయడం, కార్పోరేషన్ల పదవులు యివ్వడం యిటువంటి ఎన్నో చేస్తారు· అదుపు ఆజ్ఞ లేకుండా ఉంటారు· ఎప్రోప్రియేషను బిల్లు ఎడ్వాన్సు చేయండి అని వారు అడిగి ఒక అబ్జెక్షను లేవదీసి ప్రధానప్రతిపక్షమే బయటకు పోవడం జరిగింది· వారు ఎప్రోప్రియేషను బిల్లు కావాలి అన్నారు· మేము ఒప్పుకోలేదు· క్రైసెస్ ఏర్పడినవి· ఎడ్వకేట్ జనరల్‌ను పిలిపించాలి· వారు కన్వెన్సు చేయాలి· వారు చెప్పినది కరెక్టా? వీరు చెప్పినది కరెక్టా, ఏది కరెక్టు? తెలుగుదేశం పార్టీ మెయిన్ అపోజిషను పార్టీ····· The main opposition party is prepared to participate in the discussion...

Mr. Deputy Speaker:- We cannot compel them. They have taken their own decision.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:- వాళ్ళు డిస్కషన్ చేయడానికి సిద్ధంగా ఉన్నారు· వాళ్ళు సిద్ధంగా ఉన్నప్పుడు ఈ విధముగా యింకా రెండు మూడు రోజులు కొనసాగడం మంచిది కాదు, బాగుండదు· ఈ విధంగా కన్ఫ్యుజనులో ఉండకూడదు· కానిస్టిట్యూషనల్ క్రైసెస్·····

శ్రీ కె· రోశయ్య:- అధ్యక్షా, సోదరీమణి శ్రీమతి శమంతకమణి సంప్రోక్షము చేస్తున్నట్లుగా తెలియలేదు· తెలిసి ఉన్నట్లయితే విద్యాసాగరరావుగారి సలహాతో నిమిత్తం లేకుండానే చల్లించుకునేవాడిని· అధ్యక్షా, తమరికి తెలుసు· గ్రామాలలో గంగాజలం తెచ్చినా, గోదావరిజలం తెచ్చినా కృష్ణాజలం తెచ్చినా తల వంచుకుని ఉదకరించండి అని కోరుతారు· ఆయన అది గంగా జలం అని తెలిసినప్పుడు విద్యాసాగరరావుగారు కూడా నాకు కూడా సంప్రోక్షించండి అని అడుగుతారేమోనని అనుకున్నాను· ఆయనకు విశ్వాసం లేకపోతే నాకు అభ్యంతరం లేదు· కాని పాపము విద్యాసాగరరావుగారి పార్టీ ఎటువంటిదంటే గంగాజలాన్ని కలశంలో పెట్టి ఊరంతా ఊరేగించిన పార్టీ· ఆయనకు విశ్వాసం లేదని నేను అనుకుంటున్నాను·

(ఇంటరప్షన్స్)

రాములవారి చిత్రపటాన్ని, అయోధ్యలోని యిటుక రాళ్ళను విశ్వాసంతో పవిత్రంగా భావించి నమ్మినటువంటి పార్టీ. అట్లాంటిది వారి విశ్వాసాన్ని కించపరచడానికి కాదు. నాకు కూడా దేవుడంటే విశ్వాసం ఉంది. నాకు గంగాజలం పవిత్రమైన నీరు అని నమ్మకం ఉంది. నేను ఏమనుకున్నానంటే — రోశయ్యగారి నెత్తిన సంప్రోక్షణం చేయమేని ఆయన చెబితే నా నెత్తిన నిలవవు ఎటు తిరిగి నీ జుట్టు చిక్కగా ఉంది కాబట్టి నువ్వు కూడా నా దగ్గర కూర్చుంటే యిద్దరికి సంప్రోక్షణం చేస్తారు.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:— యిద్దరూ కూర్చుంటే లాభం.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:— గంగాజలం అని నేను అనలేదు క్షుద్రపూజలు చేస్తున్నారా? అని అడిగాను. వారి సీట్లన్న అన్నింటిలో పోసినారు కాబట్టి ఆ స్థానములో వాళ్ళు రాకూడదనే ఉద్దేశ్యంతో పోస్తే — అది చాలా ప్రమాదం ఉంది ఒకవేళ వాళ్ళు అక్కడకు తెచ్చి కూర్చుండే ప్రమాదం ఉంది. గంగాజలం అంటేదానికి సందర్భంగా ఉండాలి కదా. క్షుద్రపూజలు మంచిది కాదు, మీరు అనుమతించినారా? అని అడిగాను.

శ్రీ కె. రోశయ్య:— ఆమెగారు సభలో అందరికి చూపించింది, యిదిగో పవిత్రమైన గంగాజలం అని తీసుకుని వచ్చి సంప్రోక్షణం చేసినానని. మీకు ఆ సందేహం అక్కర లేదు. ఒకవేళ యిదివరలో ఎవరైనా క్షుద్రపూజలు చేసి ఉన్నా వారి నెత్తిన గంగాజలం పడితే పవిత్రమౌతారు. అంతా బాగుపడితే మంచిదే.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:— ఈ విషయంలో చర్చించాము. యిక రెగ్యులర్ బిజినెస్ లోకి పోదాము.

## సభా కార్యక్రమము

شری محمد امان اللہ خان :۔ ڈپٹی اسپیکر صاحب ریگولر بجٹ لینا چاہیئے اس پر پہلے بھی ہم قائم تھے اور آج بھی قائم ہیں لیکن یہاں پر گورنمنٹ ہے یا نہیں ہے معلوم نہیں ۔پہلے تصرف لیں ۔بڑی اپوزیشن پارٹیاں ایوان سے بائیکاٹ کئے ہیں ۔ یہ غلط بات ہے۔گورنمنٹ کیلئے ۔ مائنارٹیز اور دوسرے کئی مسائل ہیں جس پر بحث کرنا تھا ۔۔۔۔

There is no Government at all statutorily.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:— మీరు ఆ విధముగా ఊహించుకుంటే ఎట్లాగు. It is your imagination.

(Interruptions)

Sri Mohd. Amanullakhan:- There is no Government at all statutorily.

(Interruptions)

ఎవరు ఉంటారు? ఎమిటి? హౌస్‌ను ఎడ్జర్న్ చేయండి. రేపు ఎప్రోప్రియేషను బిల్లు పెట్టండి. ఎడ్వకేట్ జనరల్‌ను పిలిపించండి...

Mr. Deputy Speaker:- You have made this demand several times from today's morning. All the parties also made the same demand. We have thoroughly discussed about it and I have given my ruling also. All the other parties have taken their own decision. Similarly, if you are willing to co-operate, co-operate. Otherwise, use your democratic right. But do not stall the proceedings of the House.

Sri Mohd. Amanuallah Khan:- Again, we are appealing, Sir. Please adjourn the House to tomorrow. Otherwise, we will also have to boycott.

(Interruptions)

Mr. Deputy Speaker:- No adjournment. It is for you to decide....

(Interruptions)

Sri Mohd. Amanullah Khan:- Otherwise, we are also boycotting the House for the rest of the Session.

(The MIM party Members staged a walkout)

(ఇంటరప్షన్స్)

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా.... 12-2 మ.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- రవీంద్రనాథ్‌రెడ్డిగారూ, ఇదొక న్యూ సిచ్యుయేషన్‌గా మనకు కనబడుతున్నది. నిజమే. చర్చించడానికి అనుకూలమైందే కానీ, ఇప్పుడు ఇది మనముందు లేదు. దాని అవసరం లేదు.

---

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- రోశయ్యగారు గంగాజలానికి మీకు అబ్జెక్షన్ వుండదు కదా అని అంటున్నారు. మాకేమీలేదు. భారతదేశములో ప్రతి వ్యక్తికి అబ్జెక్షన్ వుండకూడదు, వాడు ఏమి కులం మతం అయినా. అయితే జరిగేవిషయాలు విడ్డూరంగా

కనబడుతున్నది· శమంతకమణిగారు వచ్చి ప్రక్షాళన చేస్తున్నారు, ఈ అసెంబ్లీ ప్రిసింక్ట్స్ లోపల హెల్త్ మినిష్టరుగారు టెంట్ వేసి అక్కడ నిరాహారదీక్ష చేశారు· వారికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు? ఏమి జరుగుచున్నది? అసలు అసెంబ్లీ యొక్క పవిత్రత పోతోంది· రేపు తెలుగుదేశం పార్టీ లేదా యింకో పార్టీలో వచ్చిటెంట్‌వేసి నిరాహారదీక్షలు చేయాలని పెడతారు· మీరు పర్మిషన్ ఇస్తారా? ఇస్తే ఇది ఎగ్జాంపుల్ అవుతుంది కదా? అప్పుడు అసెంబ్లీ పవిత్రత ఏమౌతుంది? ఇప్పుడు మీరు రోశయ్యగారికి పర్మిషన్ ఇచ్చినా, ఒకవేళ అక్కడ నిరాహార దీక్ష చేసి వుంటే రోశయ్యగారు నేరస్తులవుతారు· అప్పుడు వారిని అరెస్టు చేసి, బయటికి పంపించి, బయట నిరాహారదీక్షకు పర్మిషన్ ఇవ్వాలి గానీ···

(ఇంటరప్షన్స్)

రోశయ్యగారి మీద యాక్షన్ తీసుకుంటున్నారా?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– దయచేసి కూర్చోండి····

డాక్టర్ ఆర్· రవీంద్రనాథ్‌రెడ్డి:– మీరు పవిత్రమైన అసెంబ్లీని అపవిత్రం చేశారు· వారికి ఎవరు పర్మిషన్ ఇచ్చారు? రేపు యింకొకరు వచ్చి కూర్చొనడానికి పర్మిషన్ అడిగితే ఇస్తారా? రేపు మేము కూర్చోబోతున్నాము· మీరు అనుమతి ఇస్తారా? చెప్పవలసిన అవసర ముంది· రోశయ్యగారి మీద ఏమి యాక్షన్ తీసుకోబోతున్నారు?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– ఎందుకు రిపీట్ చేస్తారు? You cannot go on repeating the same point.

**వివరణ నిమిత్తం కోరిన అంశం:**
**రాష్ట్రంలో ప్రయివేటువైద్య, దంతవైద్య కళాశాలల మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన**

శ్రీ కె· రోశయ్య:– అధ్యక్షా, మొట్టమొదట వారికి కలిగిన సందేహాన్ని నేను నివృత్తిచేయవలసిన అవసరముంది· నేను జవాబు చెప్పేదానికి ప్రయత్నం చేసేముందు· శాసనసభ సమావేశాలు ప్రారంభమైన దగ్గర నుండి కూడా ఇక్కడున్నటువంటి వాతావరణము గౌరవనీయ మిత్రులు చూస్తున్నారు· నేను కూడా చూస్తున్నాను· నేను కూడా విపరీతమైన అవేదన దిగమ్రింగి, ఏ రోజుకారోజు ఓర్పుతో సహిస్తూ, వస్తున్నాను· ఇది అనేక సందర్భాలలో చెప్పాను· ఏ గౌరవ సభ్యుడయినా, వారి ఆలోచనకు ఏది వస్తే అది మాట్లాడమనండి· మేము ప్రశాంతంగా వింటాము· తిరిగి మేము మాట్లాడే

అవకాశాన్ని కలిగించమనండి. నిన్న రెండు గంటల చర్చ అని తమరు అనుమతి ఇస్తే, దాదాపుగా 5 గంటలు ప్రసంగాలు చేసి, ప్రసంగాల పేరుతో వారు ఇష్టమొచ్చిన భాషనంతా వాడి, సత్య దూరమైన స్టేట్‌మెంట్ చేసి, ఇదయిన తరువాత నేను జవాబు చెప్పడానికి మంత్రిగా నాకు అర్హత వుంది. సభ్యుడిగా కూడా —నన్ను పేరు పెట్టి ప్రస్తావనచేసి, అనేకమైన ఆరోపణలు చేసినప్పుడు, as a Member, I have got a right to reply. సాక్టెట్‌ను అడిగినప్పుడు తమరు కూడా ఎంత ప్రయత్నము చేసినా కూడా నాకు అవకాశము కల్పించాలని – గౌరవనీయ విద్యాసాగరరావుగారు మిగిలిన ప్రతిపక్ష నాయకులు ప్రయత్నము చేసినా, సాధ్యముకాని పరిస్థితులలో నిస్సహాయ పరిస్థితులలో తమరు సభను వాయిదా వేశారు. నేను నిన్నంతా తీవ్రంగా ఆలోచన చేశాను. నిబంధన ప్రకారంగా, ప్రభుత్వానికి మెజారిటీ వుంది. కాబట్టి, తీర్మానాన్ని ప్రవేశపెట్టి, ఇలా ప్రవర్తించిన సభ్యులను బయటికి పంపేపద్ధతి ఒకటి వుంది. అది కానప్పుడు, ప్రభుత్వము దానికి తయారుగా లేనప్పుడు, చాలా ప్రశాంతంగా ఆలోచన చేసి, ఇంతవరకు ఎవరు ఏరకంగా వ్యవహారము నడిపినా, సద్దుకొని వస్తున్నాము. ఇప్పుడెందుకు చర్యకు ఉపక్రమించాలని అనుకొన్నప్పుడు మార్గాంతరం ఏమి? మహాత్మగాంధీ సూచించిన మార్గంలో నేను వ్యవహరించాను. ఎంతో మంది ఇక్కడకు వచ్చి, కూర్చొని ఏమోమో చేశారు. వారికి తెలుసు, మీకు తెలుసు. సభ్యులందరికి తెలుసు. పోడియం దగ్గరకు వచ్చి. ఏమి చేశారో తెలుసు. సెక్రటరీగారి రూములో వచ్చి ఎంతెంత సుందరమైన కాండలు చేశారో తెలుసు. కానీ నేను అడ్డగించేదానికి ప్రయత్నం చేయలేదు. అది కూడా తమరికి చెప్పకుండా కూడా కాదు. వ్రాతమూలకంగా నా మానసికమైన అవేదనను తమరికి తెలిపి, గాంధేయ పద్ధతిలో, ఎవరికీ అడ్డము లేకుండా, వచ్చి పోయే వారికి దారికి అడ్డము లేకుండా, అసెంబ్లీ ప్రాంగణములో ఒక శాసనసభ్యుడిగా, అందరి మనస్సుల్లో ఒక ఆలోచన కలగాలని, శాసనసభలో మంచి సంప్రదాయాలు రావాలని అది మాత్రమే కోరుతూ, ఆత్మ పరిశీలన, ఆత్మప్రక్షాళన ఎవరికి వాళ్ళు చేసుకోవాలని కోరుతూ నిరాహారదీక్ష చేస్తే, నేనేమి తప్పుచేశానని? ఏమి చర్యలు తీసుకోబోతున్నారని వారంటారేమిటి అధ్యక్షా, చర్యలు తీసు కోవలసి వస్తే, చట్టప్రకారం న్యాయశాస్త్ర నిపుణుల సలహాలుసూచిన ఏమైనా వుంటే చెప్పండి, నేను ఏ చట్టాన్ని ఉల్లంఘించే వాణ్ణి కాను. తమరి రూలింగును అసలు ఉల్లంఘించే వాణ్ణి కాను. శాసనసభలో సంప్రదాయాలకు విరుద్ధంగా నడవడం నేను ఇంత వరకు – వారంత అనుభవం నాకు లేదు కానీ, నాకున్న కొద్దిపాటి అనుభవంతో నేను నేర్చుకోవాలి. వారిని కూడా కోరేది – అయ్యా. మీరు ఏమి చేశారో ఆలోచన చేయండి. మీ ప్రక్కన కూర్చొన్న స్నేహితులు ఏమి చేశారో ఆలోచన చేయండి. ఈ హౌస్‌లో ప్రొసీడింగ్సు నడవనీయకుండా ఎన్ని రోజులు చేశారు. ఒక్క రోజుయినా వారి మీద చర్యలు తీసుకోండి, ఇదేమిటి? ఇది పద్ధతేనా అని అనకుండా – విద్యాసాగరరావుగారు ఒకటి రెండు సారులు అన్నారు. కానీ గౌరవ సభ్యులు వారికి ఈవాళ బహుశా నేను ఈవాళ చేసింది ఒక నేరంగా అనిపించి వుంటే వుండవచ్చు. తప్పు లేదు. నేను నేరము చేసే మనిషిని కాను. వేర ప్రవృత్తి

నాలోలేదు. ఇక్కడ లేదు, ఇంటి దగ్గర లేదు. బయటా లేదు. వీధుల్లో లేదు. ఎవరయినా ఒక మాట అంటే సర్దుకొని పోయే మనస్తత్వం నాది. మీరన్నా నేను యింకోరకంగా అనుకోవడం లేదు. నాకు డిమాండు లేదు. నాకీ శాసనసభలో శాసనసభ్యుడిగా ప్రస్తావించే అవకాశం లేకుండా పోయింది. నాకు రైట్ ఆఫ్ రిప్లయి లేకుండా కర్టెయిల్ చేశారు. కాబట్టి నేను ప్రశాంతంగా నమస్కారము పెట్టి, కూర్చుంటే అది నేరం కాదు. దయచేసి అది అన్యథాభావించవద్దు. మీకెవరికయినా అపోహ కలిగించి వుంటే సర్దుబాటు చేసుకోండని మీద్వారా మనవి చేస్తున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మాకెవరూ కలిగించ లేదు.

శ్రీ ఏ. నరేంద్ర:- అధ్యక్షా, ఒక క్లారిఫికేషనండి....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- మీకిస్తే మరల అందరికి ఇవ్వాల్సి వస్తుంది. ఇట్లాగే రోజంతా చేసుకొంటూ వుందాము సరిపోతుంది. దయచేసి కూర్చోండి.

శ్రీ ఏ. నరేంద్ర:- ఎవరికయినా ఇవ్వండి నాకభ్యంతరం లేదు. ఈ సభలో ముఖ్యమైన మంత్రిగా వుండి, ప్రతి దానికి లేచి జవాబు చెప్పడం జరుగుచున్నది. అలాంటప్పుడు, మంత్రి వెళ్ళి సత్యాగ్రహము చేయడమో లేకపోతే ప్రొటెస్టు తెలపడానికి చేయడమో ఏదో చేయడం జరిగింది. ఎందుకు జరిగిందనేది సమాధానము చెప్పారు. అంటే వారికి చాలా బాధ కలిగి, తెలుగుదేశం పార్టీ వారు ప్రవర్తించిన ప్రవర్తనకు నిరసనగా చేశారు. అంటే హౌస్‌లో ఒక బాధ్యతాయుత వ్యక్తిగా, మంత్రిగా వుండి, ఆ బాధ్యతను నిర్వర్తించ లేక, నిస్సహాయతను ప్రకటించి, గాంధేయ మార్గముద్వారా సత్యాగ్రహం చేశానని చెప్పడం శోచనీయమైన విషయం. ఎందుకంటే, వారు ప్రభుత్వములో వున్నారు. మంత్రిగా ఒకవేళ వారిని కంట్రోల్ చేసే స్థితిలో మీరు లేనప్పుడు, మీరు ప్రభుత్వములో కంటిన్యూ అవడానికి అర్హత లేదని చెప్పి మనవి చేస్తున్నాను. "You must quit office first. ఆ విధంగా ప్రవర్తించడం సభకు నిజంగా చెడ్డ పేరు తెచ్చే విధానం అవుతున్నది. రేపు సభ్యుడిగా నేను నా హక్కును వినియోగించుకొనడానికి అని అన్నారు. రేపు నాకు ఏమయినా బాధ కలుగుతుంది. నేను కూడా వెళ్ళి కూర్చొని ప్రభుత్వము చేసే చర్యలకు నిరసనగా? ఇది మర్యాద కాదు. అందువల్లనే తమరు రూలింగ్ ఇవ్వాలి ఈ సభలో. రోశయ్యగారి మీద ఏమి యాక్షన్ తీసుకొంటారు? స్పష్టంగా బయటకు రావాలి.

శ్రీ పి. రామచంద్రారెడ్డి:- రోశయ్యగారికి నిన్న జరిగిన సంభాషనల తరువాత, వారిని రిప్లయి చెప్పనీయకుండా పోవడంవల్ల ఒన్‌సైడు రిపోర్టింగ్ వచ్చింది. రికార్డులో కూడా, ప్రెస్‌లో కూడా. వారికి బాధకలిగి వారంతట వారు ఇండివిడ్యువల్‌గా అక్కడొక గాంధీయన్ మెథడ్‌లో సత్యాగ్రహానికి కూర్చున్నారు. ఇంతకు పూర్వం కూడా అనేక సందర్భాలలో శాసనసభ్యులు శాసనసభ ప్రెమిసెస్‌లోకి వచ్చిన తరువాత, ఒక ఇన్సిడెండ్ పైన మేమిక్కడ ధర్నా చేస్తామని పర్మిషన్ తీసుకోకుండా చేసిన సందర్భాలున్నాయి. ఉదాహరణకు తెలుగుదేశం పార్టీ అపోజిషన్‌లోకిరాగానే ఒకసారి వారందరూ లాన్స్‌లోకి వెళ్ళి ప్రొటెస్టు చేస్తూ కూర్చున్నారు. అప్పుడు స్పీకరుగారి ఆదేశం ప్రకారం నేను పోయి వారితో మాట్లాడి ఇక్కడకు లేవడం జరిగింది. అట్లాగే రాయలసీమ సభ్యులు కూడా పోడియంలో ఈ వరండాలో కూర్చోవడం జరిగింది. దాని కొరకు పర్మిషన్ అనేది ఎప్పుడు తీసుకోలేదు. అప్పుడు కాంగ్రెసు సభ్యులు వరండాలో కూర్చున్నారు. ఒక శాసనసభ్యుడు సెషన్ జరిగే టప్పుడు, ప్రెమిసెస్‌లో ఎంటరయి, తాను ఇండివిడ్యువల్‌గా లేక సమిష్టిగా కానీ, కూర్చున్నప్పుడు పర్మిషన్ తీసుకోలేదు. ఇంతకు పూర్వం కూడా జరిగాయి. విద్యాసాగరరావుగారి కోరికపై, వారూ మేమూ అందరం కలిసి రోశయ్యగారిని రిక్వెస్టు చేశాము. స్పీకరుగారి సందేశాన్ని లెటరును ఇచ్చాము. కాని వారి మనసుకు.....

(ఇంటరప్షన్స్)

వారికి వారియొక్క హక్కును వాడుకొనే దీనిలో తనకు మాట్లాడే అవకాశము ఇవ్వలేదనే దీనికిపోయి - స్పీకరుగారి, మా అందరి సెంటిమెంట్స్ కూడా వారికి కన్వే చేసిన తరువాత వారు ఇక్కడకు వచ్చారు. నా రిక్వెస్టు ఏమంటే బిజినెస్ చేద్దాం. ముఖ్యమంత్రిగారి రాజీనామా విషయంలో ప్రొద్దున్నే అడిగారు. లా మినిష్టరుగారు చెప్పారు. ఇప్పుడు బిజినెస్ చేద్దాం. ప్రజలు ఏమనుకుంటారనేది గమనించాలి. కనుక మీరు దయతో మంచి పని చేశారు. ఇక్కడున్నారు. కనీసం మీతో అపోజిషన్‌లో మిమ్మలను కూర్చో బెట్టి, క్వశ్చన్స్ ఎండ్ ఆన్సర్స్ వ్యవహారం, 304 బిజినెస్ తీసుకుంటే బాగుంటుంది. మీ పాయింట్ మీరు రెయిజ్ చేశారు. హౌస్ అటెన్షన్ డ్రా చేశారు. దీనిపై ఇక సంభాషణ అవసరము లేదని మనవి చేస్తున్నాను.

శ్రీ ఎ. నరేంద్ర:- అధ్యక్షా, మేము బిజినెస్ నడవడానికి సిద్ధముగానే ఉన్నాము. 12.30 కాని ఇష్టము వచ్చినట్లు ప్రెమిసెస్‌లో ధరణా చేయడము దానిని మనం వదిలివేయడం మంచిది. సాంప్రదాయము కాదు. అట్లా సాంప్రదాయానికి విరుద్ధంగా చేసిన దానికి మీరు ఏమి చర్య తీసుకుంటున్నారు? భవిష్యత్తులో ఇట్లాంటిని జరగకుండా చేయాలి. రేపు ఎన్.టి. రామారావుగారు వచ్చి కూర్చుంటారు. కాబట్టి దీనిమీద రూలింగు ఇవ్వాలి.

(ఇంటరప్షన్సు)

శ్రీ మహమ్మద్ జానీ:– అధ్యక్షా, ఒక విషయం మీ దృష్టికి తీసుకువస్తున్నాను. విద్యాసాగరరావుగారు వారు ఇంతకుముందు కొన్ని ధరణాలలో వారు 24 గంటలు ఇక్కడ కూర్చున్నారు. వారు సర్ సిల్కు ఫ్యాక్టరీ మూతవేసిన దానికి వ్యతిరేకంగా 24 గంటలు ఇక్కడ తిష్ట వేశారు, అది మీ దృష్టికి తీసుకువస్తున్నాను.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– అధ్యక్షా, వారికి ఇస్తే మాకూ అవకాశం ఇవ్వాలి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:– మీరు కూర్చోండి ఐదుగురు ఉన్న పార్టీకి మీ ఐదుగురుకి ఇస్తే వారికి—

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– పాయింట్ ఆఫ్ ఆర్డర్. భారతీయ జనతా పార్టీ శాసన సభలో ఉన్నది ఆరుగురు, ఐదుగురు కాదు. కాగల కార్యం గంధర్వులే తీర్చారు అన్నట్లు నరేంద్రగారు వచ్చారు కాబోయే చీఫ్ మినిష్టరు శ్రీ జగన్నాధరావుని ఓడించి. రోశయ్యగారు ధరణా చేయడం బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి. అపోజిషన్ పార్టీలు అంటే చేసినవి. మేము చేసినాము. కాని రూలింగు పార్టీకి చెందినటువంటి వారు వారి నిస్సహాయతను ప్రకటించి సత్యాగ్రహం చేయడం మీరు పర్మిషన్ ఇచ్చినా కూడ అది ఖచ్చితముగా ఇర్రెగ్యులారిటీ. మీరు రోశయ్యగారిమీద ఏమి చర్యలు తీసుకుంటున్నారు. రూలింగు ఇవ్వండి.

శ్రీ బి. బాల్‌రెడ్డి:– సభా సాంప్రదాయాలు మనందరము పాటించాలి. ఆ రోజులలో బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా ఆ సామ్రాజ్యానికి వ్యతిరేకంగా మనం బానిసత్వంలో ఉన్నప్పుడు వారిని పారద్రోలడానికి గాంధీగారు సత్యాగ్రహం చేయవలసి వచ్చింది. అప్పుడు బానిసత్వంలో ఉన్నాము. కాని ఇప్పుడు వీరు అధికారంలో ఉన్నారు. వీరు ఎందుకు చేయవలసి వచ్చింది? సర్‌సిల్కు మూసివేసినందుకు అప్పుడు మేము వెల్‌లోకి రావడం జరిగింది. తరువాత మా పార్టీ ఇచ్చిన ఆదేశాల ప్రకారం ఇప్పుడు మేము అటువంటి అప్పుడైనా ఐదువేల మంది గురించి చేశాము. ఇప్పుడు మీకు బుద్ధపూర్ణిమ ఉంది. అంజయ్యగారు నిర్మించింది. దాని దగ్గర చేయవచ్చు కదా. అసెంబ్లీ ఆవరణలో ధరణా చేయడానికి హక్కు ఎక్కడిది?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– అధ్యక్షా, మీరు రూలింగు ఇవ్వండి. ప్రివిలేజి సువోమోటో తీసుకుంటున్నారా లేదా రూలింగు ఇవ్వండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:– ఇప్పుడు బి.జె.పి. సభ్యులు రెయిజు చేసిన ఇష్యూ ఒకటి శమంతకమణిగారు ఏదో గంగాజలం జిల్లారు అనేది అది జోక్‌గా తీసుకున్నదేగాని అంత సీరియస్ కాదు. ఇక రెండవది రోశయ్యగారు ఇక్కడ కూర్చున్నది. దీనిమీద అనేక రకాలైన చర్చలు జరిగాయి. ఎవరైనాగాని ఈ హౌసులోగాని ప్రాంగణంలోగాని ధరణా

చేయడం కూడ మంచిది కాదు. కాని అనేక సందర్భాలలో పోడియం దగ్గర, సభలోను ప్రాంగణంలోను కూడ ఇట్లా చేయడం జరిగింది. ఇది మంచి సాంప్రదాయం కాదుగాని బ్రీచ్ ఆఫ్ ప్రివిలేజి అవుతుందని అనుకోడానికి ఏమాత్రం ఆస్కారం లేదు. ఇటువంటివి సభలోనూ జరగకూడదు, ప్రాంగణంలోను జరగకూడదు అని ప్రతి సభ్యులు గుర్తించి ఆలోచించాలని కోరుతున్నాను. తరువాత ప్రభుత్వంలో ఉండే మంత్రిగారు నిరాహారదీక్ష ఏమిటి సత్యాగ్రహము ఏమిటి లా ఉపయోగించాలిగాని అని అన్నారు. చట్టాన్ని ఉపయోగించాలా, లేక గాంధేయ మార్గాన్ని అనుసరించి సత్యాగ్రహం చేయాలా అనేది వారి ఇష్టానికి వదిలివేయాలి తప్ప ప్రశ్నించే అధికారం లేదు. కాని ప్రభుత్వంలో ఉన్న మంత్రిగారు పరిపాలన వదిలిపెట్టి అక్కడ ఫైల్సు సఫర్ అవుతున్నాయి, చట్టాలు అమలు జరగడంలేదు అనే దాకా వస్తే అప్పుడు అపోజిషన్ పార్టీ కన్‌సర్న్ ఉండవచ్చు. ఇది అంతవరకురాలేదు ఎడ్మినిస్ట్రేషన్ సఫర్ కాలేదు. నిరాహారదీక్ష తప్పుకాదు, చాలా పవిత్రమైనది. మహాత్మా గాంధీ ప్రాక్టీస్ చేసినది, మనకు ఉపదేశించినది. కాబట్టి దానిలో తప్పు ఉందని, నేరము 12. ఉందని అనుకోవలసిన అవసరం లేదు. మీకు ఉన్న సందేహాలను వదులుకొని ఈ సభా మ. కార్యక్రమాలు నడవడానికి సహకరించవలసిందిగా కోరుతున్నాను.

Ch. Vidyasagara Rao:- He has used your premises. Can he use it without permission?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- పర్మిషన్ లేకుండా సభా ప్రెమిసెస్ గతములో చాలా మంది చాలా సార్లు ఉపయోగించారు. అంతమాత్రాన అది నేరం కాదు. కాని, అది మంచి సాంప్రదాయం అని నేను అనడం లేదు. నేరం ఏమీ కాదు, బ్రీఫ్ ఆఫ్ ప్రివిలేజ్ కూడా కాదు.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, గౌరవనీయులైనటువంటి మా మిత్రులు చెప్పినటువంటివి అన్నీ సూక్ష్మల క్రింద అట్టేపెట్టుకొని భవిష్యత్తులో ఆ సూక్ష్మలను గుర్తు పెట్టుకొని అవసరం వచ్చినప్పుడల్లా మరల గుర్తు చేసే దానికి ప్రయత్నం చేస్తాము. నిన్నటి రోజున మిత్రులు అనేకమంది మెడికల్ అండ్ డెంటల్ కాలేజీలు ఇవ్వడం వాటిపైన హైకోర్టు తీర్పు రావడం వాటి విషయం ప్రస్తావన చేస్తూ ఎన్నెన్నో మాటలు మాట్లాడారు. బారెడు అటు బారెడు ఇటు వెళ్ళి కూడా మాట్లాడిన మిత్రులు ఉన్నారు. హైకోర్టు ఇచ్చినటువంటి జడ్జిమెంటు. ఈ జడ్జిమెంటు మాత్రమే కాకుండా గతములో ఈ రాష్ట్రములో పరిపాలన చేసినటువంటి వారి మీద ఇచ్చినటువంటి జడ్జిమెంట్సు, వాటి స్పిరిట్, నేరేషన్ లేకుండానే నా మిత్రులు సహచర మంత్రివర్యులు సమరసింహారెడ్డిగారు తమ అనుమతితో, సభకు వివరించే దానికి ప్రయత్నం చేస్తారు. నేను కూడా వైద్యశాఖా మంత్రిగా నేను ఆ శాఖను చూస్తున్నటువంటి మంత్రిగా జవాబు చెప్పవలసిన అవసరం ఉంది.

వివరణ నిమిత్తం కోరిన అంశం. రాష్ట్రంలో ప్రయివేటువైద్య, దంతవైద్య కళాశాలల మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్మెంట్ మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

నిన్న మాట్లాడినటువంటి మిత్రులు ప్రత్యేకంగా గౌరవనీయులు చంద్రబాబునాయుడుగారు- చంద్రబాబునాయుడు అని అంటేనే ఆంధ్రదేశములో ఇంట్రడక్షన్ అక్కరలేదు. ఆయన పరిపాలనా సామర్థ్యం గురించి, ఆయన నీతివంతాన్ని గురించి, ఆయన చరిత్రను గురించి ఎవరు....

Sri Ch. Vidyasagar Rao:- We are not supporting.

శ్రీ కె. రోశయ్య:- ఆయన ఉంటే నాకు ఏమిటి లేకపోతే ఏమిటి? How am I concerned? నిన్న రికార్డులో ఆయన ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడినటువంటి ప్రతి మాట పోయిన తరువాత నేను మాట్లాడే జవాబు పోవలసిందే, అందుకనే నేను అభ్యంతరం చెప్పింది.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇక్కడ లేని సభ్యుల గురించి....

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- మీరు అనేది నాకు తెలుసు.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు అర్థాంతరంగా నిన్న సభను వాయిదా వేశారు. లేని సభ్యులను గురించి చెప్పేదానికి - సభ్యులను సభలోకి రప్పించి వారికి ఆ అవకాశం కల్పించి మీరు చెప్పే విషయాలు చెపితే బాగుంటుంది. మీకు ఎంత సేపటికి వారిని మార్షల్స్‌తో గెంటి వేయిస్తే వారు మళ్లీ అధికారంలోకి వస్తారనే భయముతో మీరు ఉండిరి. వారు ఎంతసేపు మమ్ములను వీరు గెంటించాలనే ప్రయత్నములో వారు ఉండిరి. ఇప్పుడు సభ్యులు లేనప్పుడు చెపితే అంత సమంజసముగా లేదని నా మనవి.

శ్రీ కె. రోశయ్య:- విద్యాసాగరరావుగారికి ఆ భయం ఏమీ అక్కరలేదు. వారు వచ్చే పనిలేదు, మీరు ఏదో కలగనవలసిన పని లేదు. ఒక్క మాట. సభలో లేనటువంటి సభ్యుల గురించి ప్రస్తావన చేయడం ఉచితం కాదు, నేను కూడా అంగీకరిస్తున్నాను. సభలో సభ్యులై ఉండి బయటకు వాకౌట్ అని వెళ్లిపోతే వారి గురించి ప్రస్తావన చేయ కూడదు అంటే ఇది ఎక్కడి నిబంధన? నిన్న, విజయకుమారరాజుగారు ఈ సభలో సభ్యుడు కాదు, ఆయన ఎమ్.పి., అయినప్పటికి, ఆయన ప్రస్తావన చేశారు. భారతీయ ప్రధాన మంత్రి అయినటువంటి వ్యక్తిని గురించి కూడా వారిని కూడా సభలో ప్రస్తావన చేయడం జరిగింది. ఎవరైతే అధికారులు ఉన్నారో ఈ రాష్ట్రములో, శాసనసభలో వారికి వారి వాదన చెప్పుకొనే అవకాశం లేదు. వారి పేరు, పేరు పెట్టి విమర్శ చేసిన సందర్భాలు ఉన్నాయి. నేను అప్పుడు కూడా ఒక్క మాట అనలేదు. అభ్యంతరం చెప్పే దానికి ప్రయత్నం చేయలేదు. నేను ఇప్పుడు మనవి చేస్తున్నది ఒకటే. వారు కావాలని అసలు ఈవేళ ఎందుకు

బాయ్‌కాట్ చేశారో తెలుసాండి. నేను, సమరసింహారెడ్డిగారు గతములో హైకోర్టు ఇచ్చి నటువంటి తీర్పులలో వారి బండారాన్ని అంతా బయటపెడితే, ఇది ప్రజల చెవికి వెడితే మనకు పుట్టగతులు ఉండవనే భయంతో గుండెపగిలి బయటకు పరుగుతీశారు. కాని ఇంక ఏమీ ఉంది అధ్యక్షా? నిన్న నేను జవాబు చెప్పే దానికి ఎందుకు అడ్డుకున్నారు అధ్యక్షా? అయిదు గంటలు చర్చ తరువాత నేను ప్రాధేయపడి మాట్లాడతాను, నన్ను సమాధానం చెప్ప నివ్వండి అంటే ఎన్నో ఆరోపణలు చేసినటువంటి మనుష్యులు బల్లలు గుద్దుతూ శాసనసభలో ఒక విచిత్రమైన వాతావరణాన్ని తయారుచేసి, తమరు కూడా కంట్రోలు చేసే దానికి ఎన్నో సార్లు ప్రయత్నం చేసినా సహకరించకుండా చేసిన పెద్దమనుష్యులు ఈవేళ రాకపోవడానికి వేరే కారణం ఏమీ లేదు. ఈవేల కూడా అదే భయం రేపు కూడా అదే భయం. ఒక్కటే మాట. నేను మొట్టమొదటి నుంచి ఒక మాట చెప్పాను. తమరు రికార్డులు తిరగవేయండి. వారిని కూడా పరిశీలన చేయమని కోరుతున్నాను. బయటకు వెళ్ళినటువంటి మిత్రులను కూడా. హైకోర్టులో తీర్పు ఉన్నది. తీర్పు రానివ్వండి అదే సంబంధమైనటువంటి సుప్రీం కోర్టులో కొన్ని వ్యవహారాలు కూడా పెండింగులో ఉన్నాయి. నేను మాట్లాడిన రికార్డు చూడండి. సుప్రీంకోర్టు ఫైనల్‌గా ఏ తీర్పు అయితే ఇస్తున్నదో ఆ తీర్పుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని చెప్పాము. అంతేకాని ఒక రోజు ఒక మాట మరొక మాట చెప్పలేదు. అసలు ఈవేళ హైకోర్టు తీర్పు తరువాత మనం శాసనసభలో చర్చించవదగిన అంశం ఏమిటి? ప్రభుత్వ నిర్ణయాల మీద చర్చించాలి. నిర్ణయాల మీద హైకోర్టు ఇవ్వడం జరిగిపోయింది. తీర్పు మంచి కాని చెడ్డ కాని నేను ఏమీ వివాద పడే దానికి తయారుగాలేదు. హైకోర్టు తీర్పును శంకించే దానికి, అభిశంసించే దానికి గాని, ఒక్క మాట అనే దానికి నేను తయారుగా లేను. నాకు అనుకూలంగా ఉంటే హైకోర్టు తీర్పులను మలచి కాషాయగుడ్డలో పెట్టి నెత్తిన పెట్టుకొని ఊరంతా తిరగడం కాని నాకు వ్యతిరేకముగా వస్తే దానిని ఎక్కడో పెట్టుకోమని చెప్పి దుర్భాషలు అడడం కాని, ఈ అలవాటు పడిన వాడిని కాదు. హైకోర్టు కాని, ఏ కోర్టు అయినా న్యాయస్థానాలు అంటే గౌరవం ఉన్నటు వంటి వ్యక్తిగా మనవి చేస్తున్నాను. తిరిగి ఇప్పుడు మనవి చేస్తున్నాను. హైకోర్టు తీర్పు ఇచ్చింది. నేను కాదనలేదు. హైకోర్టు ఏమి చెప్పిందో తెలుసు. హైకోర్టులో వచ్చినటు వంటి దానిపైన సుప్రీంకోర్టుకు వెళ్ళాలని ప్రభుత్వం ఆలోచన చేసి, పరిశీలన చేసి సుప్రీం కోర్టుకు తిరిగి వెడుతూ ఉన్నప్పుడు తీర్పుపైన శాసనసభలో చర్చ చేయడం ఎంతవరకు సాంప్రదాయబద్ధంగా ఉంటుందో నేను ఆ జోలికి వెళ్ళడం లేదు. నావరకు నేను తీర్పు మంచిచెడ్డల గురించి కాని, ప్రభుత్వానికి వ్యతిరేకముగా ఉన్నటువంటి మాటను ఖండించే దానికిగాని, ప్రభుత్వాన్ని గురించి, లేకపోతే నన్ను గురించి, మరొకరి గురించి ఒక మంచి మాట ఏదైనా వస్తే ఆహా చూడండి అని చెప్పే దానికి తయారుగా లేను. అధ్యక్షా తీర్పు అయిపోయింది. తీర్పుపైన సుప్రీంకోర్టుకి అపీలు చేసే దానికి ప్రయత్నిస్తున్నాము. వారు మాట్లాడినటువంటి మాటలు ఎన్నో – ఒక్కో మెడికల్ కాలేజీ ఒక్కొక్కరు తీసుకున్నారా? ఒక్కో మంత్రి తీసుకున్నారా? నాకు ఒక డెంటల్ కాలేజీ క్రింద నిన్న ఒక గౌరవనీయ సభ్యులు

చెప్పారు. నేను తమ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈ సమస్య పైన హైకోర్టు తీర్పుకంటె ముందుగానే శాసనసభలో చర్చ జరిగిన తరువాత చర్చకు సమాధానం చెపుతూ నేను చెప్పాను. గుంటూరులో బొమ్మిడాల బ్రదర్స్ ట్రస్ట్అనేటటువంటిది 1977వ సంవత్సరములో ఏర్పాటు అయినటువంటి ట్రస్ట్. ఆ జిల్లా వాస్తవ్యుడిగా ఆ సంస్థ తరఫున వారు చేస్తున్నటువంటి ప్రజాహిత కార్యక్రమాలు అంతో ఇంతో తెలిసినటువంటి వాడిని. వారు దరఖాస్తు పెట్టుకున్నారు, దరఖాస్తు పరిశీలన చేసిన తరువాత ఇన్స్ రోశయ్యగారి బంధువులనే ఆరోపణ చేశారు. నేను అనాడే చెప్పాను. శాసనసభలో ఏ ఇరువురు ప్రతిపక్ష నాయకులను అయినా వెళ్ళి విచారణ చేసి నాకు దగ్గరగాగాని, నా బంధువులలో ఎవరికైనా దూరంగా గాని బంధుత్వము ఉన్నది, నాకు ప్రమేయం ఉంది, నాకు దానిలో భాగస్వామ్యం ఉన్నదని రుజువు చేస్తే నేను రాజీనామా చేస్తానని చెప్పడమే కాకుండా ఇక్కడ చాలా ప్రగల్భాలు పలుకుతూ ఉంటారు ఉత్తరకుమార ప్రతిజ్ఞలు అన్నీ చేసే మహానుభావులు ఉన్నారు. అహహా మేము అంతా చేస్తాము రిజైన్ అనే వారు చేశారాండి. నేను స్పీకర్ గారికి సభసమావేశం కాగానే రిజిగ్నేషన్ వ్రాసి ఇచ్చాను. తమరిని రికార్డు వెరిఫై చేయమని కోరుతున్నాను. మీకు విశ్వాసము ఉన్నటువంటి ఇరువురు ప్రతిపక్ష నాయకులను, తెలుగు దేశం వారు అయినా ఫరవాలేదు పంపించండి విచారణ చేయించండి. విచారణ చేయించి ఆ కాలేజీలో నాకు ఏదయినా ప్రమేయం ఉన్నది, భాగస్వామ్యం ఉన్నది నాకుగాని నా కుటుంబ సభ్యులకు నా బంధువులకుగాని అని తేలితే నాకు చెప్పవచ్చు అధ్యక్షా, నా రాజీనామా శాసనసభ్యత్వానికి, మంత్రిగా కాదు శాసనసభ సభ్యత్వానికి ఈ లేఖనే మీరు అంగీకరించండని కోరుతూ నేను లెటర్ ఇచ్చాను. ప్రగల్భాలు పలికినటువంటి వారు మా పార్టీ చేస్తుంది మేము అంతా చేస్తాము అని చెప్పిన వారు ఎవరు ఇచ్చారో లెటర్ చెప్పమనండి. లెటర్ నేను ఇచ్చాను because my hands are clean and my conscience is clear. నాకు ఏ రకమైన సంబంధమూ లేదు. అంతేకాకుండా వారు వెలిగిపడినప్పుడు ఏమేమి చేశారు అధ్యక్షా? అబ్బబ్బ చిత్ర విచిత్రాలు చేశారు. నేను ఇదివరకు కూడా చెప్పాను. మరల రిపీట్ చేయవలసి వస్తోంది. అధ్యక్షా, ఒకాయనకు ఇంజనీరింగు కాలేజీ ఇస్తే 146 మంది విద్యార్థులను అడ్మిట్ చేసి రూ. 15 లక్షలు వసూలు చేస్తే గవర్నమెంటు ఆ విద్యార్థులకు సరయినటువంటి వసతులు లేవని తేల్చి అడ్మిషన్స్ స్టాప్ చేసి ఆ 146 మందిని కూడా వివిధ ఇంజనీరింగు కళాశాలల్లో వారిని సర్దుబాటు చేశారు. అధ్యక్షా, మూడు నెలలుకూడా కాలేదు. మూడు నెలలు అయిన తరువాత మరల ఆయనే ఒకరోజు వచ్చి ఏ రకంగా కలిసినాడో ఆ మహానుభావులను వారికి ఎలా ప్రియత్వం వచ్చిందో నాకు తెలియదు, వచ్చి ఒక దరఖాస్తు ఇచ్చాడు నాకు మళ్ళీ కాలేజీ ఇవ్వండని. సాంక్షన్డ్ అని దాని మీద వ్రాస్తే, పరిశీలనే లేదు. ఎక్స్‌పర్ట్ కమిటీ ఎక్స్‌పర్ట్ కమిటీ అని ఏదేదో మాట్లాడుతున్నారు, ఎక్స్‌పర్ట్ కాదని, సరిగా ఇచ్చారు, సరిగా ఇవ్వలేదని, అసలు ఏ కమిటీ లేదు, ఏ ఆఫీసర్నీ అడగలేదు అతను. కనీసం ప్రక్కన ఉన్న క్యాంప్ క్లార్కును కూడా అడగకుండా ముఖ్యమంత్రిగారు సాంక్షన్డ్ అని వ్రాసేసాడే. వ్రాసేసిన తరువాత మరల గలాభా అయితే చివరకు జె.ఎన్.టి.యు వారు ఆ కాలేజీ పర్మిషన్ రద్దు చేశారు.

వివరణ నిమిత్తం కోరిన అంశం: రాష్ట్రంలో ప్రయివేటువైద్య, దంతవైద్య కళాశాలల మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.



శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఇప్పుడు ఆ సబ్జెక్టు రిలవెంటు కాదు.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- కంపేరటీవ్‌గా చెపుతున్నారు.

శ్రీ కె. రోశయ్య:- బహుశా వారు విన్నారో లేదో, ఏమేమో మాట్లాడారు. మీరు వింటే ఏది రిలవెంటో ఏది రిలవెంటు కాదో తెలుస్తుంది. నిన్న వారు మాట్లాడుతూ ఉన్నప్పుడు ఏదయితే రిలవెంటు కాదో వాటిని గురించి దయచేసి మీరు చెప్పే దానికి ప్రయత్నం చేయకుండా నేను మాట్లాడుతూ ఉంటే మీకు ఉన్నటువంటి మిత్రుత్వంలో ఏదయిన ఇబ్బంది వస్తుంది అని - విద్యాసాగరరావు నీవు కూర్చున్నావు నీవు ఎందుకు అభ్యంతరం పెట్టలేదు అని అంటారని నీవు ఇట్లాంటి వాటికి అడ్డంగా లేస్తే ఎట్లాగయ్యా...

శ్రీ ఎ. నరేంద్ర:- అధ్యక్షా....

(ఇంటరప్షన్స్)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్.- తరువాత ఇస్తాను క్లారిఫికేషన్స్‌కి

శ్రీ కె. రోశయ్య:- నరేంద్రగారు దయచేసి అర్థం చేసుకోండి. నేను మాట్లాడు 12.50 తున్నప్పుడు రిలవెన్సీ, ఇర్‌రిలవెన్సీ చూడకుండా, మీరు మౌనంగా కూర్చొని ఉంటే, ఈవేళ మ నేను మాట్లాడుతుంటే — మిమ్మల్ని గురించి కాదు - ఎవరైతే ప్రస్తావించారో, ఎవరైతే దుర్భాషలాడారో, ఎవరైతే అనేక ఆరోపణలు చేసి, జవాబులు వినే యోగ్యత లేకుండా పారిపోయారో వాళ్ల గురించి ప్రస్తావన చేస్తే మీకేమిటండీ ఇబ్బంది? దయచేసి కొంచెం ఓపిక పట్టండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- రోశయ్యగారు *** అనేది తీసేయండి. విద్యాసాగర్‌రావు గారు సభలో నిన్న మాట్లాడుతూ ఎక్స్‌టెన్సియస్‌గా అటు చాల దూరం, ఇటు చాల దూరం వెళ్లారు. మేము ఎంత ప్రయత్నించినా సబ్జక్టు మీద చర్చ జరుగలేదు. అందుచేత సబ్జక్టు నాలుగున్నర, అయిదున్నర గంటల సమయం ఇస్తే, మరి వాటికి రిప్లయి చెప్పవద్దంటారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు.- వారిని రిప్లయి చెప్పమనండి. మీ ముందరే మనవి చేస్తున్నాను గౌరవనీయులైన ముఖ్యమంత్రి జనార్ధన్‌రెడ్డిగారు మొదటే చెప్పారు -

*** Expunged as ordered by the Chair.

హైకోర్టు నా మీద ఎటువంటి స్ట్రిక్చర్స్ పాస్ చేయలేదు అని కాని పేపర్లో స్పష్టంగా చెప్పారు హైకోర్టు తీర్పుకి శిరసావహించి నేను రాజీనామా ఇస్తాను అన్న తరువాత, రోశయ్యగారు చెప్పేది రిలవెంట్ ఎలా అవుతుందో మీరు రూలింగ్ ఇవ్వండి అధ్యక్షా· As a Cabinet Minister he has forfeited the right of giving reply. I am not coming in his way to give the reply. The resignation is going to be tendered by the Hon'ble Chief Minister. As a Cabinet Minister how can he defend his case when the Chief Minister says something?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు డిబేట్ కోసం నోటీసు ఎందుకు ఇచ్చారు, మీరు చర్చ ఎందుకు చేశారు?

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మేము నిన్న ఇచ్చాము సార్· అప్పటి పరిస్థితులు వేరు· అప్పుడు ముఖ్యమంత్రి అన్నారు హైకోర్టు నన్ను ఏమి అనలేదు అని He has defended himself. Today's position is different. There is a change in the circumstances.

Mr. Deputy Speaker:- Please leave the matter. The Government have to give reply. Leave it there. Let him reply.

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– మేము నోటీస్ ఇస్తే, మీరు అలో చేసినందుకు మేము ధన్యులం సార్· కాని అప్పటి పరిస్థితులు వేరు· అప్పుడు ముఖ్యమంత్రిగారు డిఫెండ్ చేసుకొన్నారు· ఇప్పటి పరిస్థితులు వేరు;

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– మీరు చేసిన ఆరోపణల మీద రిప్లయి చేసే బధ్యత హక్కు ప్రభుత్వానికి ఉంది·

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– ఆ రైట్ అప్పుడు, ఇప్పుడు ఉంది· చెప్పమనండి· సార్ ఎప్పుడు అయితే ముఖ్యమంత్రి అంటారో· Is there any confrontation between the Chief Minister and the Cabinet Minister?

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– నో······ నో·····

శ్రీ సిహెచ్· విద్యాసాగరరావు:– చీఫ్ మినిస్టర్ చాల స్పష్టంగా చెప్పారు అధ్యక్షా హైకోర్టు తీర్పునను సరించి·····

Mr. Deputy Speaker:- I withdraw mike to Vidyasagara Rao. I cannot help it. You are taking time for hours together. Every time you are misusing the mike. Now, I ask the Hon'ble Minister to give reply.

Sri Ch. Vidyasagar Rao:- No.
(బి.జె.పి. గౌరవ సభ్యులు ఒక్కసారి లేచి మాట్లాడానికి ప్రయత్నం చేశారు)

Mr. Deputy Speaker:- Please resume your seats. అప్పుడు లేదు ఇప్పుడు లేదు. Vidyasagara Rao garu, every time you are taking the mike and misusing it. You are diverting the subject.

Sri A. Narendra:- We are not diverting.

Mr. Deputy Speaker:- You are diverting. Let him finish. ఏ రోజు కూడ ఏ విషయాన్ని సవ్యంగా మాట్లాడనీయరు, ముగించనీయరు కదా ఈ ప్రక్క నుండి

(అపోజిషన్ బెంచీల నుండి)

ఇంతకుముందు ఎన్నో ఆరోపణలు చేసిన దానికి ప్రభుత్వం రిప్లయి చేయవద్దంటారా? ఇ.. ఏమి న్యాయం అండీ? ఇది ఏమి సాంప్రదాయమండీ?

శ్రీ టి. బాల్‌రెడ్డి:- మేము ఏమి అన్యాయం చేస్తున్నాం సార్.

శ్రీ కె. రోశయ్య:- అధ్యక్షా, నేను మీ ద్వారా విద్యాసాగరరావుగారికి, మిగిలిన మిత్రులకు అపీలు చేసేదేమిటంటే, నిన్నటి వాతావరణం ఈ వేళ రాకుండా చేసుకొందాము. అధ్యక్షా, నేను మంత్రిగానే కాకుండా వారితోబాటుగా నేనూ ఒక శాసనసభ్యుడిని. నాపైన ఆరోపణలు చేస్తే జవాబు చెప్పడానికి యోగ్యత, అవకాశం నాకు ఉండక్కరలేదా? పైపెచ్చు వారికి జవాబు చెబుతూ ఉంటే మీకు మీరు ఆపాదించుకోవద్దు - దయచేసి - మిమ్మల్ని గురించి కానే కాదు. ఎవరైతే ప్రస్తావన చేశారో....

(బి.జె.పి. గౌరవ సభ్యులు నుండి అంతరాయం)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- విద్యాసాగరరావుగారు మీరు న్యాయంగా ఆలోచించండి. ఈరోజు మీకు ఎన్ని దఫాలు ఇచ్చాను? ఈ సబ్జెక్టు మీద కూడ ఎన్ని దఫాలు ఇచ్చాను? మీ ఉద్దేశంతో రిప్లయి అక్కర్లేదనా? అది సబబేనా? You are wasting the time of the House. You are also testing the patience of the Chair. ఒకవేళ మీ ఉద్దేశం అదే అయితే I am giving the ruling once again that the Government has a responsibility and also a right to reply. Let him reply.

వివరణ నిమిత్తం కోరిన అంశం: రాష్ట్రంలో ప్రయివేటువైద్య, దంతవైద్య కళాశాలల మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి దృష్ట్యా ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్ ఇందులో రెండు అంశాలు ఉన్నాయి. మంత్రి గారు చెప్పదలచుకొన్నట్లయితే ఖచ్చితంగా చెప్పవచ్చు. అధ్యక్షా మంత్రిగారు బయట కూడ చెప్పవచ్చు. వారి స్టాండ్ చెప్పడంలో మాకేమీ అభ్యంతరం లేదు. ఇందులో ఒకటి ఏమిటంటే సార్, వారు ఈ హైకోర్టు జడ్జిమెంట్ ప్రకారం ఏ విధంగా డిఫెండ్ చేసుకొంటున్నారు? మీరు చెప్పండి.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:– విద్యాసాగరరావుగారు లెక్కవేసుకొంటే ఈవేళ కనీసం మీకు మూడు సార్లు మైక్ ఇచ్చాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:– సార్ అప్పటికి, ఇప్పటికీ దేర్ ఈజ్ ఏ ఛేంజ్ ఇన్ ఆల్ ది సర్కమ్‌స్టాన్సెస్. అప్పుడు ముఖ్యమంత్రిగారు అన్నారు హైకోర్టు నా మీద ఏలాంటి స్ట్రిక్చర్స్ పాస్ చేయలేదని. నేను రిజైన్ చేయవలసిన అవసరం లేదన్నారు. ఇప్పుడు ఏమంటున్నారు – నేను హైకోర్టు తీర్పుననుసరించి, దానికి శిరసా వహించి రాజీనామా ఇచ్చాను అన్న తరువాత రోశయ్యగారి సమాధానంలో ఔచిత్యం ఏమి ఉన్నది అధ్యక్షా? How can he defend the case as a Minister? He has no right to defend it. ఇది క్లారిఫై చేసిన తరువాత రోశయ్యగార్కి చెప్పమనండి మేము వింటాము. We wish that he should say.

శ్రీ కె. రోశయ్య:– అధ్యక్షా, బహుశా వారు మరల ఒక్కసారి నేను 5 నిమిషాల ముందు ఏమి మాట్లాడినది దయచేసి గుర్తు పెట్టుకోమని కోరుతున్నాను. హైకోర్టు తీర్పు పైన నేను వ్యాఖ్యానించడం, అనుకూలంగా వస్తే జబ్బలు చరచుకోవడం గాని, వ్యతిరేకంగా వచ్చే మాటకి అభిశంసించే దానికి నేను తయారుగా లేను. హైకోర్టు తీర్పు గురించి నేను ప్రస్తావించడం లేదు. ఆ తీర్పు తరువాత ఉత్పన్నమైన పరిస్థితుల పేరుతో గౌరవ సభ్యులు ఏవో ఏవో మాట్లాడితే అవి అన్నీ సాల్వ్ చేయమంటారా? ఏదైనా తప్పు ఉంటే సరిదిద్దండి. తప్పు లేకుండానే – అందులో కూడ తప్పు చేసినటువంటి మనుషులు – అధ్యక్షా నిన్న ఒక ఆయన ఐ.పి.సి.లో ఉన్నటువంటి సెక్షన్‌లు మొత్తం చదివి, రోశయ్య గార్ని, ఛీఫ్ మినిస్టర్‌గార్ని ప్రాసిక్యూట్ చేయమన్నారు. అధ్యక్షా నేను ఒక మాట మనవి చేస్తున్నాను – నాకు న్యాయశాస్త్ర పరిజ్ఞానం లేదు. సమరసింహారెడ్డిగారికో, విద్యా సాగర్‌రావుగారికో, ప్రముఖులైన న్యాయవాదులందరికీ, మీకు కూడ ఆ ఏ సెక్షన్ ఏమిటో తెలుసు. కాని రెండవది, కొంతమందికి మరొక రకంగా ఈ సెక్షన్ల గురించి తెలుస్తుంది. బాగా నేరాలు చేసిన వాడికి, అలవాటుపడిన వాళ్లకి అనుభవరీత్యా ఏ సెక్షన్ ఏమిటో తెలుస్తుంది. నేను ఒక మాట మనవి చేస్తున్నాను – ఆంధ్రప్రదేశ్‌లోనే కాదు భారతదేశంలో మొత్తం ఉన్నటువంటి న్యాయస్థానాలను కలిపినా కూడా ఆ మహానుభావుడి మీద ఆరోపణలను, కేసులను విచారించడానికి అవి చాలవు మరికొన్ని వందల, కోట్ల కోర్టులు

వస్తే తప్పు, అవి చాలవు. మరొక ఆయన అంటాడు వీళ్ల చేతులకు బేడీలు వేయమంటారు. నేరం రుజువు ఆయన తరువాత తప్పు చేసిన వారికి తప్పకుండా బేడీలు వేయాలి. "నీవు దోషివి, దోషివి" అని హైకోర్టు, సుప్రీంకోర్టులు కర్రకాల్చి వాతలు పెడితే, ఆయన బొమ్మను నెత్తిన పెట్టుకొని ఓహో, ఓహో అని తిరుగుతుంటే, అభిమానం లేని మనుషులు, ఏ మాత్రం పనికిరాని మనుషులు చదువుకొన్నా కూడ, ఎట్లా చదువుకొన్నారో ఎట్లా డిగ్రీలు వచ్చాయో, ఏ మహానుభావుడు ఆ డిగ్రీ ఇచ్చాడో తెలియదు కాని, అటువంటి మహానుభావుడు మా చేతులకు బేడీలు వేయాలంటాడా? తప్పు చేస్తే, ఆ తప్పు నిర్ధారణ అయిన తరువాత, బేడీలు కాదు అధ్యక్షా, చార్మినార్ దగ్గర నిలబెట్టి కాల్చివేయగలిగే మనుషులు కూడ ఉన్నారు. ఈవేళ కాకపోతే రేపు అయినా తీర్పు వస్తుంది. అధ్యక్షా, ఒక పుస్తకం ఖరీదు 12 పైసలు అయితే, ఆ ప్రక్కనే రెండు రూపాయిలకు అమ్ముకొన్న వాడు, అనేకమైన ఆరోపణలు ఈ శాసనసభలో వస్తే, జవాబు చెప్పలేకుండా, "మీకు చేతనైతే విచారణ చేసుకోండి" అని చెప్పిన పెద్ద మనిషి, ఏ ఆరోపణ లేకుండానే, ఏ తీర్పు లేకుండానే, మా ఇద్దరికి బేడీలు వేయమంటాడా? "నాకు బేడీలు వేయాలో, వాళ్లకి బేడీలు వేయాలో" ప్రజలు గమనిస్తున్నారు, ప్రజలు చెప్పుతారు. అధ్యక్షా, అంతేకాకుండా, వాళ్లు "ఒక వైపున మీ మంత్రులందరూ కాలేజీలు తీసుకొన్నారు" అని, మరొక వైపున" 50 కోట్లు తీసుకొన్నారు" అని ఎన్నో ఆరోపణలు చేస్తున్నారు. ఆ కోట్లు, ఆ లెక్కలు అలవాటు ఉన్న వాళ్లకు తెలియాలి తప్ప, అది నాకు తెలిసేటటువంటి మాట కాదు అధ్యక్షా. అధ్యక్షా, నాకు ఒక సామెత గుర్తుకొస్తున్నది. కొందరు ఇండియన్ జర్నలిస్టులు అమెరికాకు వెళ్లారు. ఒక రోజు సాయంత్రం గ్రామీణ ప్రాంతాలకు బస్‌లో వెళ్లారు. బాగా మంచు తుంపరలు పడుతున్నాయి. వెస్ట్రన్ కంట్రీస్‌లో విపరీతమైన చలి ఉంటుంది. ఒక రకమైన వణుకు పుడుతున్నది. మన ఊళ్లవలే, ఆ ఊరి వెలుపల సమాధులు ఉంటాయి అధ్యక్షా. నేను ఎప్పుడు వెళ్లిన వాడిని కాదు, వెళ్లివచ్చిన కొందరు మిత్రులు అంటారు. ఆ గ్రేవ్‌యార్డ్‌లో ఒక సమాధి దగ్గర 32 ఏండ్ల వయస్సులో ఉన్న ఒక వనిత మంచి ముఖవర్చస్సు గల్గిన ఆవిడ విసనకర్రతో విసురుతూ ఉన్నది. అది చూచిన ఇండియన్ జర్నలిస్టులకు అమాంతంగా ఆశ్చర్యం వేసింది. మన ఇంతవరకు సీత, సావిత్రి, సత్యవతి వంటి పవిత్ర చరిత్ర కల్గి ఉన్న భారతదేశంలో భారతీయ స్త్రీల పాతి వ్రత్యం పట్ల ప్రపంచంలో ఉన్న దేశాల కంటే కూడ మంచి పేరు తెచ్చుకొన్న వాళ్లు వీళ్లంతా. పాపం – విద్యాసాగరరావుగారి లాంటి జర్నలిస్టు ఒకరు ఉన్నారు. ఆయనకు 1.00 ఆసక్తి కలిగింది. వెంటనే ఒక పెద్ద కేక పెట్టారు. పాపం డ్రైవరు కూడా అదిరిపోయారు. మ. సమాధి దగ్గర కూర్చున్న ఆమె దగ్గరకు పోయి మాట్లాడారు మేము భారతదేశం నుంచి వచ్చిన జర్నలిస్టులము – ఏమిటి మీ పవిత్ర చరిత్ర? మేము కేవలం సీత, అహల్య గురించి విన్నాం – వారు మీ ముందు బలాదూర్ – వారు బ్రతికుండగానే భర్తకు సేవ చేశారు పవిత్రురాలుగా చరిత్ర ప్రసిద్ధిపొందారు. . మా దేశంలో అంతా వారి పేర్లు చెప్పుకుని, ఇప్పటికికూడా పరంపరగా పేర్లు పెట్టుకుంటారు. అలాంటి చరిత్రలో ఆ పేరుతో తెలుసు కుంటారు – మీ చరిత్ర ఏమిటి? మీ తల్లిదండ్రులు ఎవరు? మీ భర్తఎవరు? మీ

పుట్టుపూర్వోత్తరాలు ఏమిటి? మేము మాదేశానికి ఉత్తరాలు వ్రాయాలి. ఎందుకంటే, భర్త సమాధికి విసరకర్ర ఊపుకంటే, మీ చరిత్ర కావాలి అంటే ఆమె ఏమి అన్నది అంటే.

(ఇంటరప్షన్స్)

నా మీద చరిత్ర ఏమీ లేదు. నిన్న నా భర్త చనిపోయాడు. పెళ్లి అయిన దగ్గర నుంచి నా దారి నాది, ఆయన దారి ఆయనది. మా యిద్దరికి సంబంధం కూడా లేదు. కాని చనిపోయే ముందు నన్నుపిలిచి, చేతిలో చేయి ఒకసారి వెయ్యి, ఇంతవరకు నీవు ఏమి చేసినా ఏమి అనను లేదూ, ఆఖరి మాటగా, ఆఖరి శ్వాసపోయే ముందు — చచ్చిపోతున్నాను — కనీసం యీ మాట అయినా చెప్పమన్నాడు — మొగుడు కదాయని, తాళికట్టినవాడు అని చేతిలోచేయి వేశాను. నేను చనిపోయిన తరువాత రెండవ పెళ్లి చేసుకుంటావని నాకు ఖాయంగా తెలుసు— కాని నా సమాధి సిమెంటు ఆరిన తరువాత చేసుకోమన్నాడు. అదే రాత్రి నుంచి విసురు తున్నాను — కాని నా పవిత్రత కానే కాదు అన్నది. అలాగే నిన్న కూడా ఒక మహానుభావుడు పవిత్రతను గురించి చెప్పినట్లుగా యీయనగారు ఇక్కడ పురుషపవిత్రతను గురించి చెప్పడం ప్రారంభించాడు.

శ్రీ ఎ. నరేంద్ర:— అధ్యక్షా, మన భారత దేశంలో అనేకమంది పాతివ్రత్యం వహించిన స్త్రీలు వున్నారు. వారు ఎవరు అనేటటువంటిది ఎవరికి తెలియదు. అయినా మంత్రిగారు చెప్పిన ఉపమానం ఏది అయితే ఉన్నదో అదిమన భారత జాతి స్త్రీని అవమాన పరచేదిగా వుంది.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:— అమెరికా విషయం అన్నారు....

శ్రీ ఎ. నరేంద్ర:— విదేశ స్త్రీలు అనేది భారత జాతిలో వుండె సంస్కృతిలో ఒక భాగం కూడా కాదు. యీ సమాధి ఎండేలోపల లేచిపోతాను అయకని విసరకర్ర వేస్తున్నాను అని చెప్పింది అన్నారు. అంటె మన భారత జాతి సంస్కృతిని కించపరచే విధంగా కాంగ్రెసు పార్టీ అన్నది నిదర్శనము.

శ్రీ కె. రోశయ్య:— కథ బాగా తెలుసు అంటే — నిజం అనుకున్నాను. పొరపాటున కూడా భారతీయ స్త్రీని కించపరచేవిధంగా మాట్లాడలేదు. దయచేసి ఆ ఇంప్రెషన్ కలుగ కూడదు. మీ మిత్రులను అడిగి తెలుసుకోండి. నేను చెప్పింది ఒక పరాయి దేశంలో జరిగింది. అక్కడ వున్న సమాధి ఆరిన తరువాత, లేచిపోతుంది అని అనలేదు. 'వివాహం చేసుకొమన్నాడని' మొగుడు అన్నాడు అని అన్నాను. ఇటువంటి మాటలు నా వల్ల కాదు. ఒక మహానుభావుడు, ఆయన పాతివ్రత్యం గురించి చెప్పడంమొదలు పెట్టారు. ఇది ఏమి చెప్పారు అధ్యక్షా? ఆయన మాట్లాడుతుంటే నాకు కరెక్టుగా యీ కథ గుర్తుకు వచ్చింది. ఇన్ని కోర్టులు, ఎన్నోసార్లు డైరెక్టుగాగాని, ఇండైరెక్టుగా గాని వారి మిత్రులు చెప్పారు.

I leave it to them. I do not want to go into details. డైరెక్టుగా, మిత్రులు చదివి వినిపిస్తున్నారు – ఎగ్జాక్టివి వర్డింగు – 58 ఏళ్ల వరకు గల ప్రభుత్వ ఉద్యోగుల సర్వీసును అర్ధరాత్రి వేల, మరొకరితోమాట్లాడకుండా 55 ఏళ్లకు తగ్గిస్తే సుప్రీంకోర్టు కూడా ఛీ కొడితే, ఛీ తగలంది లేదు కాని, ఆంధ్రప్రజానీకం తాము చేసినటువంటి నిర్ణయానికి 100 కోట్ల రూపాయలు ప్రజాధనం వృధా చేసినటు వంటి మహానుభావుడు ఆయన తీర్పు – తీర్పు అంటారు. ఏ తీర్పు? నీ తీర్పు – మా తీర్పు అనే సంగతి వద్దు – అది ఎక్కడో పెట్టుకోవాలి – నీ తీర్పు మాత్రం నేను మాట్లాడ తాను. ఇది ఏమి న్యాయం అధ్యక్షా? నేను ఎన్నో సార్లు చెప్పాను – నిన్న కూడా చెప్పాను నాకు అక్కరలేదు నేను సర్వసంగ పరిత్యాగిని, మహానుభావుని, నాకు చాలా గొప్ప చరిత్ర వున్నది. మీరంతా పనికి రానివారు అంటే యిది ఎక్కడిది? కోర్టు తీర్పుయిస్తే నాకు ఒక రకం – నీవు పరిపాలన చేస్తే అభిషింసించడం నాకు ప్రజల కోర్టు కావాలంటావు. సభలో పెట్టి ఎన్ని మాట్లాడారు. నేను కోర్టు తీర్పును జడ్జిలను గురించి ఒక్క మాట కూడా కామెంటు చేయడానికి తయారుగా లేను అనే మాటమనవి చేస్తున్నాను. ఈ విషయానికి సంబంధించినంతవరకు యిక్కడ లేనటువంటి వారిని గురించి కూడా నేను మాట్లాడలేదు. అది అయ్యా వారు చెప్పారు – శ్రీ విద్యాసాగరరావుగారు ఇవాళ అది ఒకరకంగా తీర్పు రావడం కాకుండా ముఖ్యమంత్రి రాజీనామా చేశారు, ఇంకా దాని గురించి ప్రస్తావన చేయ రాదని అనే మాట అన్నారు. ప్రస్తావన చేసి యిది పొడిగించాలని కాదు. గవర్నమెంటులో ఉన్నటువంటివారు శాసనసభ్యులపైన పాతివ్రత్యం వున్న వారిపైన మాట్లాడితే అర్థం వున్నది నిన్నకాకుండా యివాళ చెప్పే అవకాశం వున్నది. లేనివారి మీద, అధికారుల మీద ఎన్నో అన్నారు. యిది న్యాయం కాదు. యీ ప్రభుత్వానికి సంబంధించినంతవరకు, నాకు సంబంధించినంతవరకు నేను ఏ రకమైన తప్పు చేసినా, ఏ రకమైన తప్పు చేసినట్లు పొరపాటుగాని, కోర్టు చేత అభిషంసించడం అదే కాకుండా, మీరు బేడీలువేయాలని బాధతో ఇంకేదో చెప్పారు మహానుభావులు. ఏదో సెక్షన్ చదివారు – ఆ సెక్షన్ క్రింద ప్రాసికూట్ చేయాలన్నారు. దేనికిగాని, ఎప్పుడైనా సమయంవస్తే ప్రజలు జాగ్రత్తగా ఆలోచిస్తే నీవు చదివే సెక్షన్లు అన్ని మహానుభావునికి వర్తిస్తాయి. మీ స్నేహితులకు, నీ గ్యాంగుకు వర్తిస్తాయి. నా వరకు రావని హృదయపూర్వకంగా మనవి చేస్తున్నాను. లీగల్ యాస్పెక్టు ఏదయితే వుందో దానివిషయంలో, ప్రత్యేకంగా హైకోర్టు తీర్పు, ఈ తీర్పుతోబాటు 1.1 మరొక హైకోర్టు తీర్పు. నిన్న జరిగిన సంభాషణల దృష్ట్యా మిత్రులు సమరసింహారెడ్డి మ. గారు మాట్లాడడానికి అనుమతి యివ్వవలసిందిగా కోరుతూ శలవు తీసుకుంటున్నాను.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, గౌరవసభ్యులు చాలామంది ఈ అంశంపై నిన్న మాట్లాడుతున్నప్పుడు, జడ్జిమెంట్ నుండి రిలవెంట్ పోర్షన్స్ ఏవయినా పాయింట్ అవుట్ చేసి చూపుతారేమోనని చాలా ఉత్సాహంగా ఎదురు చూశాను. ఎంతసేపయినా కానివ్వండి తమ స్వంత కవిత్వం. కల్పించుకొని చెప్పే పద్ధతిలో ప్రధాన ప్రతిపక్షం

వ్యవహరించిందే తప్ప జడ్జిమెంట్‌లో వున్న దాన్ని. అందులో వున్న అంశాలను ఎక్కడా ప్రస్తావన చేయలేదు అధ్యక్షా. నేను ఈ సందర్భంగా గౌరవ సభ్యులతో మనవి చేసేది ఏమంటే, వారు ప్రస్తావించినా, ప్రస్తావించకపోయినా జడ్జిమెంట్‌లోని అంశాలు without transgressing my limitations without making any comment on the judgement, just I will pinpoint the relevant paragraphs. అని మనవి చేస్తున్నాను. Before I point out that మూడు డేట్స్ ఈ సందర్భంగా ప్రతి ఒక్కరు గుర్తు చేసుకోవలసిన అవసరం వుంది. date of order of granting of these colleges, date of filing of writ petitions, date of delivery of judgement in Mohini Jain's case. ఈ మూడు డేట్స్ ప్రతిఒక్కరు గుర్తు పెట్టుకోవలసిన అవసరం వుందని గౌరవసభ్యులతో సవినయంగా మనవి చేస్తున్నాను. Date of order of granting of these Colleges is 27-7-1992. Date of filing of writ petitions is 29-7-1992 i.e. the writ petitions were filed within two days. The date of delivery of judgement of the Supreme Court in Mohini Jain's case is 30-7-1992. 30వ తేదీన సుప్రీంకోర్టు తీర్పు వచ్చింది క్యాపిటేషన్ ఫీజు తీసుకునే సందర్భంగా కానివ్వండి, వసూలు విషయం కానివ్వండి, ప్రైవేటుపరం అంశం గురించి కానివ్వండి, కర్నాటక రాష్ట్రంలో ఉత్పన్నమైన ఒక కాలేజ్ సమస్య ప్రస్తావిస్తూ, వేరే రాష్ట్రానికి చెందిన విద్యార్థి పెట్టిన దరఖాస్తుపై, అది చెల్లు తుందా, లేదా అనేది, కాన్స్టిట్యూషన్‌లో ఆర్టికల్ 14ను విశ్లేశిస్తూ యిచ్చిన తీర్పు అది. 30-7-1992 తేదీన సుప్రీంకోర్టు తీర్పువచ్చిన తరువాత, గవర్నమెంట్ వారు ఈ కాలేజెస్ శాంక్షన్ చేస్తూ ఉత్తర్వులు యివ్వలేదు. సుప్రీంకోర్టు తీర్పు రాకముందే ఈ ఉత్తర్వులు యివ్వడం జరిగింది. రిట్ పిటీషన్ వేసిన రోజుకు కూడా సుప్రీంకోర్టు తీర్పు రాలేదనే అంశం గౌరవసభ్యులు దృష్టిలో వుంచుకోవలసిందిగా మనవి చేస్తున్నాను. ఒక్కసారి సుప్రీంకోర్టు తీర్పు వచ్చిన తరువాత. తీర్పులో వారు తీసుకున్న ప్రధాన అంశాలను, నిర్ణయాలను చూసిన తరువాత శాసనాలు తెలిసిన వారు, చట్టాలు తెలిసినవారు, కామన్ సెన్స్ వున్న వారు అపెక్స్ కోర్టు ఈ పద్ధతిలోతీర్పు యిచ్చింది అన్నప్పుడు హైకోర్టులో బైండింగ్ నేచర్‌లో వుంటుందనేది తెలుస్తుంది. హైకోర్టు వేరే చెప్పవలసిన పద్ధతి లేకుండా వుంటుంది. ఖచ్చితంగా రిట్ పిటిషన్స్ ఎలా అవుతాయని శాసనసభ్యులు తమ అభిప్రాయం వ్యక్తపరచారు. శాసనసభ్యులు కానివారు వ్యక్తపరచారు. న్యాయవేత్తలు, న్యాయ మూర్తులు వ్యక్తపరచారు. ప్రధానంగా ఈ యొక్క బ్యాక్‌గ్రౌండ్‌లో చూసినప్పుడు, ఒక జడ్జిమెంట్‌ను విశ్లేషణ చేసినప్పుడు, రెండు అంశాలు ప్రధానంగా వుంటాయనేది మిత్రులు విద్యాసాగరరావుగారికి తెలుసు. ఇంకా చాలామంది న్యాయశాస్త్ర కోవిదులకు తెలుసు. తమకు బాగా తెలుసు. There will be two things. One is called ratio disidendi and the other is called obiter dicta. Ratio

disidendi means rational behind the judgement. Obitar dicta means it is irrelevant, it is just a passing reference. రిలవెంటు చేస్తూ పాసింగ్ రిఫరెన్స్ అనే ధోరణిలో చెబుతారు అర్థకాదు. ఈ రెండింటి గురించి చూసినప్పుడు, నేను ముఖ్యంగా ప్రధానప్రతిపక్షం తరఫున మాట్లాడినటువంటి మిత్రులు చంద్రబాబునాయుడుగారు ప్రస్తావించిన మూడు అంశాలను గురించి చెబుతాను. (1) ఛీటింగ్ చేశారు అని అన్నారు. (2) ఫోర్జరీ చేశారన్నారు. (3) కరప్షన్ అని అన్నారు. జడ్జిమెంట్ మొత్తం త్రిప్పి చూసినా, రెండు జడ్జిమెంట్స్ వున్నాయి. ఒకటి యం.యన్.రావు జడ్జిమెంట్. పూర్తిగా ఆయన కాన్‌స్టిట్యూషనల్ యాస్పెక్ట్స్. ఆ గ్రౌండ్ మీద జడ్జిగారు యిచ్చారు. There is nothing else, except the legal aspect. శివరామన్‌నాయర్‌గారి జడ్జిమెంట్, ముగ్గురు జడ్జెస్ ఫుల్ బెంచ్, ఒకరు ఒకటి, మరో యిద్దరు మరొకటి యిచ్చింది-చూస్తే కొన్ని అంశాల్లో, కొన్ని రిఫరెన్సెస్ చేసిన మాట వాస్తవమేనని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. దానిలో చూసినప్పుడు, రెండు జడ్జిమెంట్స్ జాగ్రత్తగా పరిశీలన చేస్తే ఎక్కడా ఛీటింగ్, ఫోర్జరీ, ప్రస్తావన లేదని మనవి చేస్తున్నాను. కరప్షన్ గురించి వారు ఏదయితే ప్రస్తావించారో దాన్ని గురించి ఒకే ఒక పేరాగ్రాఫ్ గౌరవసభ్యుల దృష్టికి తీసుకురావడం కోసం మనవి చేస్తాను. I will read paragraph 9 of the judgement. Writ Petition Nos. 9824/92 and 9825/92 contain substantially similar submissions. Petitioners and organisations of students represented by their office bearers. They claimed to be interested in opposing the grant of permission to establish 12 medical and 8 dental colleges in the State and the 50% of the seats which are proposed to be filled up by admitting students without reference to EMCET ranking and statutory reservations as unconstitutional. They have alleged that the first respondent granted permission for establishment of Medical and Dental Colleges entirely due to extraneous considerations. Extraneous considerations means.. all of us know. I need not further eleoborate that. The finding is that it is specifically alleged that the 5th respondent i.e. the Chief Minister was personally interested in Janapriya Educational Academy, respondent 8 and 22 of which his brother is the Secretary and his wife is Treasurer and though the petitioners have alleged that grant of permission to respondents 7 and 9 to 25 also is the product

of influence of extraneous considerations, we are not inclined to entertain that submission in the absence of better particulars of such extraneous considerations. This is the categorical finding that is given by the Bench of the High Court. On the face of this finding, can anybody say that there is any corruption in it? That is not the finding at all anywhere. I will read another paragraph. I do not want to trouble the house by going through the entire judgement. I will read paragraph 44. Advocate-General submitted that the writ petition contains irresponsible assertions of serious nature and the original petition containing such irresponsible, vague and general assertions cannot be countenanced. The referred to the decisions of two Supreme Court Judgments. This is the finding - We do not propose to enter this controversial reason for the reason that we are not basing our decision on any allegation of malafide. That is the categorical finding given by the High Court. We have made the position clear even at the commencement of the judgment. The Judges were very clear in their view. But they passed certain remarks against the Expert Committee. I do agree. Comments were made by some of the Members. Sir, there one of the Learned Judges said that the Expert Committee is not before them. I will take you through the relevant paragraph also. They said that they did not want to make any comment.

(Interruptions)

I am just trying to point out some of the findings that were given. I am not trying to make any comments. The Judges made it very clear that the Expert Committee is not before them. So they did not want to pass any remarks. But still they made some references. It is for the Expert Committee.........

Mr. Deputy Speaker:- Are they not parties to the Writ Petition?

Sri D.K. Samarasimha Reddy:- They are not parties to the writ petition. It is contrary to the very principle of audi alterm partem. Anybody has got a right to be heard before he is condemned. As we observed it here that when a person is not before us, as Hon'ble Member Sri Vidyasagar has put it, we cannot speak anything against the people who are not in the House. In the same way, people who are not parties to the writ petitions, cannot be made to suffer by virtue of certain observations. That is exactly my submission to the house. Added to that, Sir...... I will read what is against the Chief Minister. I am not trying to hide anything. "We find from the pleadings of the Government and the file which the Advocate-General produced before us that it was the approval of the 5th respondent as Chief Minister that gave finality to the decision of grant of permission to establish Medical and Dental Colleges, among others, the respondent 8 and 22 of which his close kin his brother and wife were the moving spirits". Sir, this is the finding. I do not call it as a finding. I call it as an observation. Sir, "he would, in fairness, have avoided associating himself with the decision as he could have done under Rule 5(7) of Rules of Business. His association with that decision cannot but have the effect of vitiating the decision for unfairness due to bias." This is the opinion what they expressed.

(Interruption)

Sri Ch. Vidyasagara Rao:- We have read the Judgement, Sir.... 1·20 మ·

Sri D.K. Samarasimha Reddy:- Let me Complete, Sir....... దాని మీద There was no finding that he has committed mischief or corruption, or anything. They said that he could have avoided.... You cannot treat the entire thing as vitiated.... అనే పద్ధతిలో తీసుకోవడానికి వీలులేదు అని గౌరవసభ్యులతో సవినయంగా మనవి చేస్తున్నాను. నో, సార్, ఆఫ్టర్ ది జడ్జిమెంటు వాజ్ ఓవర్... ఎంటైర్ జడ్జిమెంటు క్లియర్‌గా ఎస్టాబ్లిష్ ఏమి చేస్తుందంటే, it says that the Section 3-A which facilitates for granting of new Medical colleges is totally contrary to the provisions particularly Art. 14 of the Constitution of India. That too the view was taken over the Judgement in Mohini Jain's case.

In the last para, after the Judgement,....... it reads like this, Sir,:--

"Immediately, after the pronouncement of the judgement, the Advocate General, moved an oral application to grant leave to prefer an appeal to the Supreme Court under Act. 134 A of the Constitution of India.

We have rested our decision entirely on the law laid down by the Supreme Court in respect of the different point which have arisen before us......" i.e. in Mohini Jain case,. "We do not, therefore, find that this batch of cases involves a substantial question of law of general importance which needs to be decided by the Supreme Court."

I am thankful to Mr. Vidyasagara Rao. They also shared the view with us with regard to Mohini Jain's case... whether it should be taken for granted or whether that holds good... అనే యాస్పెక్టు మీద ఆలోచించినప్పుడు వారి వ్యూ కూడా మా వ్యూతో అంగీకరిస్తున్నందుకు మాకు సంతోషంగా వున్నది. కాని, సుప్రింకోర్టు జడ్జిమెంటు వున్నది. Solong as the Supreme Court Judgement is there, we have to respect it. We have to respect the judiciary. The Supreme Court has once again taken up the matter. ఆ తీర్పులో తీసుకున్నప్పుడు, the Supreme Court has once again seized the matter by a larger Bench. Let us wait and see the findings.... అని... గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. అటువంటప్పుడు రాష్ట్ర ప్రభుత్వం యీనాడు ఏ జడ్జిమెంటును బేసిక్ చేసుకుని హైకోర్టులో తీర్పు యివ్వడం జరిగిందో, ఆ జడ్జిమెంటు మీద సుప్రింకోర్టు, మళ్లీ మార్చుకోవాలని, ఫుల్ బెంచి కూర్చున్నప్పుడు దీని మీద ఫైల్ చేసుకోవడానికి నిర్ణయం తీసుకోవడం, దీనికి మొత్తం న్యాయశాస్త్రం తెలుసుకుని ఆలోచించవలసిన అవశ్యకత వుందని యీ సందర్భంగా మనవి చేస్తున్నాను. Let us compare the Judgements.....

(Interruptions)

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా...

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- కొంచెం ఓపిక పట్టండి? I am having the judgements. let us see 1988--AIR (AP).... నేను చెప్పాను అధ్యక్షా - నా దగ్గర చాలా జడ్జిమెంట్స్ ఉన్నాయి. యీ జడ్జిమెంటు సభలో మొదలు పెట్టిన మిత్రులు వారు అధికారంలో వుండగా తీర్పులో తీసుకున్న ఫైండింగ్సు చూసిస్తాను. యీ

ఫైండింగ్సు చూడండి? న్యాయ నిర్ణేతలుగా, how anybody can totally say that absolutely the findings that were given on earlier cases will be....

(Interruptions)

నాచారం లాండ్సు గురించి ఫైండింగ్సు చెప్పుతాను. "We, therefore, prima facie of the view that the granting of exemptions in question was due to abuse of power of the first respondent......"

(Interruptions)

స్టీల్‌ప్లాంటులో అదే పద్ధతిలో ఫైండింగ్సు యిచ్చారు. "Abuse of power"

(Interruptions)

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అవన్నీ అందరికి తెలుసు.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- తెలియదు అని కాదు. ఒకసారి రికార్డులోకి తెస్తాను. వారు చేసారు కదా, మేము చేస్తామని అనడంలేదు. జడ్జిమెంటులో క్యాటగారికల్ ఫైండింగ్సు — These people have abused the power. The Chief Minister has abused the power. ఇక్కడ అటువంటి ఫైండింగ్సు లేని చోట కంపేర్ చేసి చూడండి? ఎటుప్రక్క న్యాయం వున్నదో చూడండి? అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. లాల్‌బహదూర్‌శాస్త్రిగారు ట్రయిన్ ఏక్సిడెంటు అయితే - ఆయనకు సంబంధం లేదు - చేయమని చెప్పలేదు. లేకపోతే పట్టాలు తియ్యమని చెప్పారా? రైలును డ్రైవ్ చేశాడా? చక్కటి విధానాన్ని నిలబెట్టాలనే ఉద్దేశ్యంతో తలవొగ్గి తక్షణమే రాజీనామా చేశారు. పట్టాలు, తీర్పు ప్రకారం ఏది లేదు. ముఖ్యమంత్రిగారిపై 1988లో ఆంధ్ర ప్రదేశ్‌లో రామారావుగారిపై ఛార్జెస్ పెడుతూ యిచ్చినప్పుడు అధ్యక్షా కొన్ని అంశాలు చెప్పుతాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అది ఇర్రిలవెంటు సార్.

Sri D.K. Samarasimha Reddy:- The allegations relating to favouritism in granting....

(Interruptions)

సిహెచ్. విద్యాసాగరరావు:- సభ్యులు లేనప్పుడు....... — —

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలిగేషన్స్ చేసి వెళ్లిపోయారు..., రిప్లయి చెప్పుకో వద్దా?.....

Sri D.K. Samarasimha Reddy:- Sir, with regard to the allegations relating to favouritism in granting letter of intent pertaining to Telephone Instrumentation Project in favour of the third son-in-law of the first respondent. i.e., Sri N.T. Rama Rao, the finding is as follows:-

"We, therefore, consider that the material available on record warrants a prima facie finding that in securing the advantages to his son-in-law, Sri Naren Rajan, the first respondent abused his power as Chief Minister." రామకృష్ణకు సంబంధించిన అంశంలో ఆ ఫైండింగ్సు చదువుతాను. "We are, therefore, prima facie of the view that the actions of the State Government in this regard are theresult of abuse of power by the first respondent." క్యాటగారికల్‌గా ఫైండింగ్సు ఎక్కడా లేవు..లేకున్నాకూడా అధ్యక్షా, మాది ఒక వందలాది సంవత్సరాల చరిత్రగలిగిన పార్టీగా ఒక నియమిత సిద్ధాంతాలకు కట్టు బడివున్న పార్టీ మాది. మాకు ఒక హై కమాండు వున్నది. మేము చెప్పిందే వేదమనే పద్ధతిలో మా పార్టీ కాదు. ప్రతి దానికి చెక్ వుండే పద్ధతి మా పార్టీకి వున్నది మరి యీ పద్ధతిలో ఏది ఏమైనాగాని, క్రమశిక్షణాగల నాయకుడిగా, క్రమశిక్షణగలిగిన కార్యకర్తగా తక్షణమే అంగీకారాన్ని తెలిపినంతమాత్రాన యీ రోజు రాజీనామా యిచ్చాడు- ప్రభుత్వంలేదు - అని ప్రస్తావించడం ధర్మంకాదు. ఆయన పార్టీ అంతర్గతంగా తన అంగీకారాన్ని తెలిపినంతమాత్రాన రాజీనామా చేసినట్లుకాదు - గవర్నరుకు రాజీనామా సమర్పించేవరకు ఆయన ముఖ్యమంత్రి. మాకు బాగా గుర్తు వుంది. డాక్టర్ చెన్నారెడ్డి గారు ముఖ్యమంత్రిగా వున్నప్పుడు వారు ఆరోజు ఢిల్లీ నుంచి తక్షణమేవచ్చి చక్కగా రాజ్ భవన్‌కు రాజీనామా సమర్పిస్తారని చెప్పారు. ఆ వివరాలుమాకు చెప్పినప్పుడు, మేమందరం ఏర్‌పోర్టుకు పోయాము వారిని రిసీవ్ చేసుకోవడానికి. ఏర్‌పోర్టులో దిగి తక్షణమే వెళ్లాము. హైకమాండు నుంచి తెలపడం, నాకు రాజీనామా యివ్వవద్దు, ఆగుమని, ఇంకా తరువాత చెప్పుతామని అన్నారు. అప్పుడు చెన్నారెడ్డిగారు తిరిగి ఇంటికి వెళ్లిపోయారు. ఈరోజు హైకమాండు రాజీనామాచేయడానికి సంసిద్ధతను వ్యక్తపరుస్తూ పేర్కొన్నంతమాత్రాన రాజీనామా చేసినట్లుకాదు. He has not resigned. Till them, he will function as lawful Chief Minister. Cabinet will function... అలాగే, చంద్రబాబునాయుడుకు సంబంధించిన ఫైండింగ్సు విషయంలో

రాష్ట్ర కర్షక పరిషత్తుకు రఘుమారెడ్డి విషయంనాకు ఎంతో బాధ కలిగిస్తున్నది. ప్రతి సారి రఘుమారెడ్డిని తియ్యడం. జరిగేది. కర్షకపరిషత్తుకు రఘుమారెడ్డిగారు మొదటి నుంచి వుంటే ఆయనను తీసివేసి - సరే వారు అధికారంలో వున్నారు - వేసుకుంటారంటే మాకు అభ్యంతరంలేదు. కోర్టు మూడు సార్లు.....

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా...

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- అలిగేషన్స్ చెప్పారు కదా... రిప్లయి చెప్పుకోవద్దా? 1.30 మ.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- 1988లో ఆంధ్రా లా టైమ్స్ రిపోర్టులో కర్షక పరిషత్తుకు సంబంధించి హైకోర్టు ఇచ్చిన తీర్పు ఇద్దరు జడ్జీలతో కూడినది జస్టిస్ జీవన్ రెడ్డి అండ్ జస్టిస్ భాస్కరరావుగార్లు ఇచ్చిన తీర్పులో చాలా పేరాలు ఉన్నాయి కానీ ఒక పేరా మాత్రం చదువుతాను. నేను మార్క్ చేసి పెట్టాను. That the fourth respondent, the General Secretary of the Ruling Party in our opinion is hardly relevant. Who is that fourth respondent? Our great friend is the fourth respondent. It is stated by the competent authority that in that capacity the fourth respondent has acquired special knowledge of the problems of the farmers. ఆ పార్టీ జనరల్ సెక్రటరీగా ఉంటూ స్పెషల్ నాలెడ్జ్ ఎబౌట్ ఫార్మర్స్ అట. Indeed that the record shows-that the convenor and President of Telugu Rythu, a body of farmers within the fold of Telugu Desam Party is one Raghuma Reddy, M.P. was there. Sir, I am not saying anything outside the record. From the judgement I am quoting. It is not known how and on what basis the competent authority picked up the fourth respondent or for that matter the other Member. It is evident from the file that he thought of the fourth respondent for the job on the 16th March itself and designated as such. Added to that in the state of affairs the nomination of fourth respondent as Member and President of Rashtra Karshaka Parishad and indeed the nomination of all the members as well, would appear to be arbitrary. It is either the product of the sweet will and pleasure of the competent authority or allowed himself to be dictated by his superiors. It is the specific finding given.

You know the Government at that time was a private limited company. It was purely functioning like private limited company. Only the sweet will and pleasure of one person was prevailing at that time. With his sweet will and pleasure, he dictated. Everybody in the State knows how he held everybody to ransom in the State and how all the norms were flouted and violated in the State. I need not repeat it, Sir. Mr. Vidyasagar Rao knows it very well, because it is they who championed the cause with hundred charges against them. They wanted them to be hanged in the open public street. I am quoting it from the record. Let them not deny it. It is a fact. సర్ ఈ పద్ధతిలో చేసినప్పుడు వాళ్ళు ఈనాడు నీతులు ఇక్కడ చెబుతుంటే దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉంది తప్పమరేది కాదు. ఈ జడ్జిమెంట్ లోపల ఎలాంటిది లేదు. ఇటువంటివి చాలా ఉన్నాయి. సభ్యుల పరిస్థితి చూస్తుంటే పూర్తి ఎక్కువ అయిపోయింది. జీర్ణం చేసుకునే పరిస్థితి కనిపించడం లేదు కాబట్టి గౌరవ సభ్యులతో ఒక్కటే మనవి చేస్తున్నాను. ఈనాడు రాష్ట్రంలో సక్రమంగా పరిపాలన జరగడానికి కాంగ్రెసు పార్టీ కంకణం కట్టుకుని ఉంది. ఏదయినా ఉంటే కాంగ్రెసు పార్టీలో అంతర్గత వ్యవహారం. ప్రజలకు సంబంధించిన అంశాలలో ఎట్టి పరిస్థితులలో ఎటువంటి లోటు వచ్చే ప్రసక్తి ఉత్పన్నం కాదు. ఈనాడు సమావేశాలలో బిజినెస్ అడ్వయిజరీ కమిటీ నిర్ణయించిన ప్రకారం మన బాధ్యతలు మనం నేరవేరుద్దామని గౌరవ సభ్యులతో మనవి చేస్తూ, రాష్ట్రాన్ని పరిపాలన చేస్తున్నది లీగల్లీ ఎలక్టెడ్ గవర్నమెంట్ అండ్ ఇటీజ్ వాలిడ్ గవర్నమెంటని కూడా మనవి చేస్తూ It is legally elected Government and it is a valid Government. There is nothing on record to show any invalidity in the action of the present Government. అని కూడా గౌరవ సభ్యులతో మనవి చేస్తూ సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- అధ్యక్షా, హై కమాండ్ గురించి సమరసింహారెడ్డి గారు చెప్పారు. హైకమాండ్ పై చాలా నమ్మకం ఉంది. భక్తి శ్రద్ధలున్నాయి. గతంలో కూడా హై కమాండ్‌ను అనుసరించి ఏ విధంగా కాంగ్రెస్ మహానాయకులు ప్రవర్తించారో ఈ భారతదేశ చరిత్రలో చాలా సందర్భాలున్నాయి కానీ ఈ కాంటెక్స్టులో - ఐ యామ్ కన్‌ఫైనింగ్ ఓన్లీ టు దిస్ కాంటెక్స్టు. మేము అసలు న్యాయానికి మీతో అడ్వకేట్ జనరల్‌ను సభకు రప్పించి శాసనసభను కొనసాగించడమా కాదా అన్న అంశం మొదలు చర్చించవలసిన అవసరం ఉండె. కానీ నిన్న మేము ఖచ్చితంగా జవాబురావాలి - మీరు డిస్కషన్‌కు దయతో ఎలా చేశారు కాబట్టి ఖచ్చితంగా జవాబు వినాలనే ఉద్దేశ్యంతో మేము విన్నాము. నెంబర్ వన్ - సమరసింహారెడ్డిగారిని అడిగేది హై కమాండ్ నిర్ణయం దానికి కట్టు బడాలి. హై కమాండ్ నిర్ణయం చాలా స్పష్టంగా చెప్పింది. అప్రొప్రియేషన్ బిల్ తరువాత కొత్త నాయకుని ఎన్నిక జరుగుతుందని చెప్పింది. దట్ హి హేడ్ టు క్లారిఫై. ఎంత మంచి హై కమాండో నాకు అర్థం కాదు. శాసనసభ నడుస్తున్నప్పుడు మీ హై కమాండ్ వచ్చి

ఒకసారి వోటాన్ అకౌంట్‌లో ప్లీనరీ సమావేశాలు పెడతారా? బడ్జెటు సమావేశాలలో అబ్జర్వర్స్ వస్తారా?

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- వారు చెప్పారు. I am not finding in this context. ఈ హై కమాండ్ ప్రకారం మీరు అసలు ఏ విధంగా కొనసాగే హక్కు ఉంది?.

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- హై కమాండ్ చెప్పిన దానికి మీ ఇంటర్ ప్రిటేషన్‌తో ఒప్పుకున్నాము. కరక్టే. దాని వల్ల కాన్‌స్టిట్యూషనల్ బ్రేక్‌డౌన్ ఏది? ఇన్‌స్టాబిలిటీ ఏది? There is no constitutional break-down.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సర్, కాన్‌స్టిట్యూషనల్ బ్రేక్ కాదు. హృదయాలన్నీ పగిలిపోయాయి. హృదయాలు పగిలిపోయిన తరువాత ఏమి సంసారం చేస్తారు వీళ్ళు? హై కమాండ్ చాలా స్పష్టంగా చెప్పింది. అప్రాప్రియేషన్ బిల్ ప్రధానంగా వారు చెప్పారు కాబట్టి నైతికంగా కొనసాగే హక్కు లేదు. ప్రెసిడెంట రూలే శరణ్యం అన్న మాట చెబుతున్నాను. రెండవది. వారు చెప్పారు. ఎన్.టి. రామారావుగారు అన్ని తప్పులు చేశారు. ఇన్ని తప్పులు చేశారన్నారు. అందుకే మీరిద్దరూ పనికి రారు. ప్రత్యామ్నాయంగా రాష్ట్ర ప్రజలకు అనుకూలంగా గవర్నమెంటు వచ్చే అవసరం ఉంది. సమరసింహారెడ్డిగారు చెప్పినట్లు ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు విడిచి పెట్టండి. ప్రైవేటైజేషన్ ఏదయితే ఈ ప్రభుత్వాన్ని జనార్ధనరెడ్డిగారిని తప్పించడానికి కారణమో, జనార్ధనరెడ్డిగారు రాజీనామా చేయడానికి దారి తీసిన అంశం అయింది. సుప్రీంకోర్టు నిర్ణయం చేసిన నాటికి ఈ కాలేజీ జీ.ఓ.లు ఇవ్వలేదని మంత్రిగారు చెబుతున్నారు. సుప్రీంకోర్టు నిర్ణయం తరువాతనే మిగతావన్ని చేసారు. మీరు ఉపసంహరించుకోవడానికి అవకాశం ఉంది. మీరు ఎప్పుడయితే ఎక్స్‌పర్ట్ కమిటీ రిపోర్టు కానివ్వండి, కాలేజీలు ప్రారంభించడానికి చర్యలు తీసుకున్నారో వాటి అన్నిటికీ సుప్రీంకోర్టు నిర్ణయం ఉన్నప్పుడు సుప్రీంకోర్టు క్యాపిటేషన్ ఫీ- Capitation fee in any form, if you accept, is illegal. కాబట్టి రు. 40 వేలు ఇంజనీరింగ్ కాలేజిలకు వారు డి.డి. తీసుకుని రిసీట్స్ ఇస్తే మీకు తెలియదా? డైరెక్టర్‌కు తెలియదా? ప్రభుత్వానికి తెలియదా? తెలిసి ఉండీ మీరు స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఇటీజ్ ఇల్లీగల్ అని. ఇటీజ్ ఇల్లీగల్ మీరు జాగ్రత్త వసూలుచేయకండీ అని అన్నప్పటికీ 50 పర్సెంట్ కాలేజీ కోటా అని వసూలు చేస్తారు. రూల్స్ ఫ్రేం చేయలేదు. సమరసింహారెడ్డిగారు ఇంత సమర్థవంతంగా జడ్జిమెంటు మీద చెబుతున్నారు. ఈ 50 పర్సెంట్ కోటాలో ఖచ్చితంగా సీట్లు ఇచ్చారంటే ఏవిధంగా ఇచ్చారు. మీరు రూల్స్‌ఫ్రేం చేయలేదు. కాబట్టి ఒక ప్రశ్న ఇంజనీరింగ్ కాలేజిలకు సంబంధించి వస్తే ఉపసంహరించు కున్నాము. రూల్స్ ఫ్రేం చేయకుండా మేనేజ్‌మెంట్ కోటా 50 శాతం ఇస్తే సీట్లు వేలం

వేయడం కాదా: సుప్రీంకోర్టు తీర్పు ఉన్నప్పుడు మీరు జనార్ధనరెడ్డిగారికి సలహా ఇచ్చి మీరు దాన్ని ఉపసంహారించుకుంటే అసలు రాజీనామా ఉండేది కాదు. దానికి జవాబు చెప్పండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- సుప్రీం కోర్టుకు మళ్ళీ వెంటనే రెవ్యూలోకి వెళ్ళిపోయింది కదా జడ్జిమెంట్. It was under review.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- సుప్రీంకోర్టు జడ్జిమెంట్ ఉన్నప్పుడు మీరు ఇవన్నీ ఎందుకు చేశారు? ఈ తరంగాలు ఎందుకు చేశారు? ఇది కామన్‌సెన్స్. ఎవరయినా సుప్రీంకోర్టు ఇచ్చిన దానికి బైండింగ్ ఉండాలి. బైండింగ్ ఉండకుండా విచక్షణా రహితంగా బంధువులకు, మంత్రులకు కాలేజీలు ఇచ్చారని బయాస్ అని స్టేట్‌మెంట్ వచ్చిందన్నారు. జనప్రియ కానీ మిగతా సంతోష్‌రెడ్డిగారికి సంబంధించిన భూమిలో వచ్చిన కాలేజీ గురించి కానీ ఖచ్చితంగా బయాస్ ఉంది సర్. కాలేజీలకు రూల్స్ ఫ్రేం చేయకుండా ఎక్స్‌పర్టు కమిటీ రిపోర్టు సీక్రెట్‌గా పెట్టి సుప్రీంకోర్టు తీర్పును అనుసరించే ఎక్కువ భాగం ఉంది హైకోర్టు తీర్పు. హైకోర్టు ఈ రాష్ట్ర ప్రభుత్వంలో ఉన్న ముఖ్య మంత్రిని కానీ వివిధ అధికారులను కానీ చాలా అభిసంశించడం జరిగింది. కాబట్టి అధికారుల మీద చర్య తీసుకోవాలంటే ఈ ప్రభుత్వం తీసుకోలేదు. సుప్రీంకోర్టులో వారు అక్కడ

1.40 అప్పీల్ చేసుకోవచ్చు. కేవియట్ కూడా ఫైల్ చేసుకోవచ్చు. హైకోర్టు తీర్పు దృష్ట్యా

మ. ముఖ్యమంత్రిగారి మీద యాక్షన్ తీసుకోవడానికి - వారు రాజీనామా యిచ్చారు - అధికారుల మీద యాక్షన్ తీసుకోవడానికి, ప్రెసిడెంట్ రూల్ తప్ప మరేదైనా ఆలోచన వుందా? జవాబు చెప్పమనండి.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:- ప్రెసిడెంట్ రూల్ పెట్టిస్తారో, ఏమి చేస్తారో? జవాబు చెప్పండి.

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- అధ్యక్షా, ఏమి చెప్పమంటారు దానికి? మరో 50 ఏళ్ళు గడిచినావారికి అవకాశంరాదేమో అని చెబుతున్నాను.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- మీరు యిస్తే.... మేము తప్పించి యింకెవరూ లేరు రోశయ్యగారు పోయారు. మేము తప్ప ఎవరు శరణ్యం రాష్ట్రానికి? మీరే యిస్తారు మాకు. సుప్రీంకోర్టు నిర్ణయం వున్నప్పటికీ వారు ఎందుకు యిచ్చారు? How did you proceed with all these things without framing the Rules?

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:- మొట్టమొదటే డేట్స్ చదివాను. అప్పటికి మోహన్ జయంత్ కేసు రాలేదని మనవి చేస్తున్నాను. జడ్జిమెంట్ వచ్చిన తరువాత కూడా మేము

యిస్తా-He is absolutely justified in making that comment. Now, this is most uncharitable because after we took the decision and gave the orders and after the writ petitions were filed, the judgement of the Supreme Court came. ఒక స్టేజికి వచ్చాక Let us see what is going to be the court's view. He must agree with me, he also shares with my view that this judgement of the Supreme Court definitely requires reconsideration. Even the Supreme Court judges have thought about it. Now they are seized of it. Now the larger Bench of the Supreme Court is considering it and whether they will uphold it or reverse it is a different matter, which we have to wait and see and we cannot make any comment. Sir, with your rich experience, you can appreciate the point much better than many more.

శ్రీ ఎ· నరేంద్ర:- అధ్యక్షా, సమరసింహారెడ్డిగారు చాలా చతురులు· అన్ని విషయాల్లో ఏదో ఒకవిధంగా మభ్యపెట్టి చెప్పడానికి చాలా ప్రయత్నం చేస్తూ ఉంటారు· ఇందాక కోర్టు జడ్జిమెంట్ చదివి చెప్పారు అధ్యక్షా· కోర్టులో ముఖ్యమంత్రి మీద కానివ్వండి, ఎవరి మీద కానివ్వండి ఏమీ లేదని స్పష్టంగా చెప్పారు అంటూ కోట్ చేశారు· ఆ విధంగా మీరు జనప్రియలో యిన్‌వాల్వ్ అయివుండవలసింది కాదు అని చెప్పినట్లుగా చెప్పారు· ఆయన యిన్‌వాల్వ్ అయినారు అనే అంశం కోర్టు దృష్టికి వచ్చినట్లు కాదా? అది సఫిషియంట్ కాదా?

శ్రీ డి·కె· సమరసింహారెడ్డి:- అధ్యక్షా· 'He would have avoided' అన్నారు తప్ప They never gave a positive finding which they have given in the earlier judgement. It is strictly abuse of power' అని చెప్పారు·

శ్రీ ఎ· నరేంద్ర:- అధ్యక్షా· 'He would have avoided' అనే పదం తీసుకున్నా, దాన్ని ఎవాయిడ్ చేయాలికదా· యిన్‌వాల్వ్ అయారు అనే సెన్స్ వస్తుందా, రాదా అనేది చెప్పండి·

మిస్టర్ డెప్యూటీ స్పీకర్:- నా యింటర్ ప్రెటేషన్ అక్కరలేదు· Each Member can have his own opinion.

శ్రీ ఎ. నరేంద్ర:- వారు అందులో యిన్‌వాల్వ్ అయిన విషయం స్పష్టంగా అర్థం అవుతోందా, లేదా? అవునా, కాదా? చెప్పమనండి. అది అంత సింపుల్‌గా తీసివేసేది కాదు కదా. ఎవాయిడ్ చేయవచ్చు అన్నారు. ఎవాయిడ్ చేయలేదు అనేది బయాస్ అర్థం అవుతోంది కదా. అధ్యక్షా, నాకు క్లారిఫికేషన్ కావాలి.

డాక్టర్ ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి:- అధ్యక్షా, ఇప్పుడే మంత్రులు కాన్‌స్టిట్యూషన్ గురించి, లీగల్ యాస్పెక్ట్ గురించి చెప్పడం జరిగింది. జడ్జిమెంట్ 200 పేజెస్ యిచ్చారు. నేను ఆ విషయంలోకి పోవడంలేదు. లీగల్ అండ్ కాన్‌స్టిట్యూషనల్ యాస్పెక్ట్స్‌లోకి పోవడం లేదు. జడ్జిమెంట్ యిచ్చిన తరువాత అడ్వకేట్ జనరల్, జస్టిస్ సమాధానం యిచ్చారు. I have faith in you, but not in your client. మీ ప్రభుత్వం మీద నమ్మకం లేదు. మీ మీద వ్యలమాలిన అభిమానం వుంది అని జడ్జిలు కామెంట్ చేశారు. నేను ఎథిక్స్, మోరల్ విషయంలో మాట్లాడతాను. ఎక్స్‌పర్ట్ కమిటీ ఏమి చెప్పిందో చెప్పమనండి మంత్రిగారిని. 1963లో సంజీవరెడ్డిగారు చిన్న విషయంలో, అంటే రాయలసీమలో, కర్నూలులో నేషనలైజేషన్ ఆఫ్ రూట్స్ విషయంలో – కౌంటర్ అఫిడవిట్ కూడా దాఖలు చేయలేదు – అడ్వకేట్ జనరల్ ఛీఫ్ సెక్రటరీ ద్వారా కౌంటర్ అఫిడవిట్ వేయించడం జరిగింది. ఆ పాయింట్ మీద అతను రాజీనామా చేయడం జరిగింది. ఎప్పుడు చేశారు? రేడియోలో జడ్జిమెంట్ విని, అప్పుడే చేశారు. అప్పటి ప్రతిపక్ష నాయకుడు శ్రీ తెన్నేటి విశ్వనాథం. ఆయన ముఖ్యమంత్రి రాజీనామా చేయాలని చెప్పడం జరిగింది. అప్పుడు సంజీవరెడ్డిగారు కామెంట్ చేశారు 'మీరు లేట్. Already I have given resignation' అని ప్రజలకు ఎంత నీతివంతమైన పరిపాలన యిచ్చారో, మోరల్ గ్రౌండ్స్ మీద ఏ విధంగా రాజీనామా చేశారో మనకు తెలుస్తోంది. అదే విధంగా శ్రీ లాల్ బహదూర్‌శాస్త్రి జనగామలో రైలు యాక్సిడెంటు అవుతే – చిన్న యాక్సిడెంట్. ఫ్లడ్స్ వల్ల ట్రాక్ కొట్టుకుపోతే – 200 మంది చనిపోతే నైతికబాధ్యతను వహించి రాజీనామా చేశారు. అరుణ్‌సింగ్ లాటరీల విషయంలో రాజీనామా చేశారు. నీతివంతమైన విధానం వుండాలనే వుద్దేశంతో వీరంతా రాజీనామాలు చేయడం జరిగింది. అదే పద్ధతిలో, అప్పటి సాంప్రదాయాలను కాపాడాలంటారా, లేదా? హైకమాండ్ ఏ పద్ధతిలో చేసింది? కోర్టు అబ్జర్వేషన్‌ను బట్టి, మోరల్ గ్రౌండ్స్ మీద ముఖ్యమంత్రిని రాజీనామా యివ్వవలసిందిగా ఆదేశిస్తుందా? చెప్పవలసిన అవసరం వుంది. 8 రోజుల్లో కార్పొరేషన్లను నింపడం జరుగుతుంది. ఈ మధ్య చూస్తున్నాము. ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం కార్పొరేషన్లు నిండిపోతున్నాయి. జీవోలు యివ్వబోతున్నారు. లక్షల, కోట్ల రూపాయలు యిన్‌వాల్వ్ అవుతాయని చెప్పడం జరుగుతోంది. 8 రోజుల్లో జరిగే యిర్రెగ్యులర్ యాక్టివిటీసును ఆపు చేయవలసిన అవసరం వుంది. వీటిని కాపాడాలంటే తక్షణమే వీటిని మనం ఆపు చేయాలంటే ప్రెసిడెంట్స్ రూల్ తప్ప గత్యంతరం లేదు. ప్రెసిడెంట్స్ రూల్ అవసరం. మనలో నాన్‌ప్రాక్టీసింగ్ అడ్వకేట్స్ చాలామంది వున్నారు. బ్రహ్మాండంగా మాట్లాడే అడ్వకేట్స్ మన మినిస్ట్రీలో వున్నారు.

ఈ సందర్భంగా అడ్వకేట్ జనరల్ అభిప్రాయం తీసుకోవలసిన అవసరం వుంది. వారిని పిలిపించి అభిప్రాయం తీసుకోవలసిందిగా మనవి చేస్తున్నాను.

Sri D.K. Samarasimha Reddy:- I have answered it in detail already. Sir, a very pertinent point has been raised by Mr. Vidyasagar Rao that as he believed that the view of the Supreme Court is not right and it required reconsideration, as people sitting in the Government why did we not entertain such an idea. We did have such a thought that the judgement requires reconsideration. But, having taken a step, we did not want to go back. We would like to test the judgement. Let us see what the High Court is going to say. Suppose, the High Court distinguished the judgement in their own wisdom, it will be different. If it does not distinguish, but falls in line with the judgement of the Single Bench, there is no finality. The Apex Court is already seized of the matter. They have to give the final verdict on the legal position and until that time nothing is final. I would only submit to my Hon. friend that on the interpretation of Art. 14, the privatisation issue, no finality has come on the legal side. No doubt, so long as the judgment in the Mohini Jain's case is held to be good, in law, it holds good. Now, it is under reconsideration. Unless and until the Supreme Court reconsideres it and takes a decision, no finality will come to that point. Therefore, the Government is justified in proceeding further without withdrawing the case.

శ్రీ సిహెచ్. విద్యాసాగరరావు:- ఎక్స్‌పర్ట్స్ కమిటీలో అధికారులు ఖచ్చితంగా 1.30
అభినందించారు. అధికారులు అభిశంసించిన మాట మీరు చెప్పలేదు. వేటి అన్నిటికి ఎంతమ. సమయం ఇచ్చినప్పటికే దీనికి వారు డిఫెండ్ చేసుకోలేరు. ఈ ప్రభుత్వం అవినీతికి పాల్పడింది. ఆశ్రిత, బంధు పక్షపాతానికి పాల్పడింది. అధ్యక్షా, హైకోర్టు డిసిషన్ తరువాత రోశయ్యగారు నైతికంగా మాట్లాడానికి వీలులేదు. ఈ హైకమాండ్ సామాన్యం కాదని నేను ఇంతకుముందు అనేక సందర్భాలలో చెప్పాను. వారు ఈ కాంగ్రెస్ పార్టీని చావనీయరు, బ్రతకనీయరు. ఎందుకంటే కేంద్రంలో వారు అధికారంలో ఉండాలి. ఇక్కడ

– —

కొంత మందికి కార్బన్-డై-ఆక్సైడ్‌ను, మరికొంత మందికి ఆక్సిజన్‌ను సమాన మోతాదులో ఇస్తున్నారు. కాబట్టి ఇక ప్రెసిడెంట్ పరిపాలనే శరణ్యం. ఈ ప్రభుత్వ వైఖరి ఈ విధంగా ఉంటే మీరు హౌజ్ నడపడానికి వీలు లేదు. ప్రధాన ప్రతిపక్షమైన తెలుగుదేశం, ఇతర ప్రతిపక్షనాయకులు బయట ఉన్నారు. మీరు ఏదో హౌజ్ నడపడం మంచి పద్ధతి కాదు. మీరు వెంటనే ఏ.జి.ని తీసుకొని వచ్చి అడగండి. మళ్ళీ మీరు హైకమాండ్ సలహా తీసుకొని ఈ రాష్ట్రంలో తాత్కాలికంగా రాష్ట్రపతిపాలన విధించవలసిందిగా నేను మీకు మనవి చేస్తున్నాను. ఇప్పుడు మాకు ఇచ్చిన క్లారిఫికేషన్లు సమర్థవంతంగా ప్రజల్ని ఒప్పించే విధంగా ఇవ్వలేదు కాబట్టి మేము వాకౌట్ చేస్తున్నాం.

– – (బి.జె.పి. గౌరవ సభ్యులు సభ నుండి వాకౌట్ చేశారు)

శ్రీ డి.కె. సమరసింహారెడ్డి:– అధ్యక్షా, వాళ్ళు వినకుండా పోయినా, వినేవాళ్ళు కొందరు ఉన్నారు కాబట్టి చెప్పాలి కదా. కొన్ని కాలేజీలు నుండి డబ్బు వసూలు చేశారన్నారు. నాలుగు వారాల్లో, ఆయా సంస్థలకు డబ్బు వాపసు చేయమని జడ్జిమెంట్ లోపలే ఉంది. దట్ విల్ బీ మేయిన్‌టేయిన్డ్ అని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను. జడ్జిమెంట్ హాజ్ టుబి రెస్పెక్టెడ్ అని గౌరవసభ్యులతో మనవి చేస్తున్నాను. ఇకపోతే ఎక్స్‌పర్ట్స్ కమిటీ రిపోర్టు విషయంలో నేను మూడు వాక్యాలు చదివి వినిపిస్తాను. "We would have considered this aspect at great length, but refrain from doing so for the reason that neither the Committee nor its individual Members are parties in the Writ Petition." This is in Paragraph 57, last four lines. They have made it very clear that they did not want to say because they are not parties before the Court అని క్లియర్‌గా చెప్పాను. అయినప్పటికీ వాళ్ళు మాట్లాడితే నేను ఏమి చేప్పగలను. This is the clarification I can give అని గౌరవసభ్యులకు మనవి చేస్తున్నాను.

మిస్టర్ డెప్యూటి స్పీకర్:– నేను సభను రేపటికి వాయిదా వేస్తున్నాను.

(The House then adjourned at 1.53 P.M. till 8.30, Thursday, the 24th September, 1992.)

## అనుబంధము

### సార తయారీ యంత్రం స్వాధీనం

222-

*6944- సర్వశ్రీ ఎస్· యతిరాజారావు, ఎం· ఓంకార్:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) 15-6-1992 తేదీన వరంగల్లు జిల్లా జనగాం పట్టణంలో దొంగసారా తయారీకి ఉపయోగించే యంత్రాన్ని స్వాధీనం చేసుకొన్న విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దొంగసారా తయారీలో సంబంధమున్న వ్యక్తులపై తీసుకొన్న చర్యఏమి?

· సమాధానం

(అ) అవునండీ·

(ఆ) జనగాంలోని పోలీసు సబ్-ఇన్స్పెక్టరు బాధ్యులైన వ్యక్తులపై కేసు రిజిష్టరు చేశారు·

### జంటనగరాలలో ప్రచార ప్రకటన స్క్రీనుబోర్డుల ఛార్జీలు

223-

*1680- సర్వశ్రీ టి· పురుషోత్తమరావు, టి· జీవన్‌రెడ్డి, గంగారాం, కె·ఆర్· సురేష్‌రెడ్డి, పి· నరసింహారెడ్డి, ఎమ్·జి· గడ్డన్న, పి· సుధీర్‌కుమార్, ఎం· ముకేష్, పి· నాగేశ్వరరావు, మహమ్మద్ రజబ్అలి, కె· టిక్కం, వి· నారాయణరావు, ఎం· కోదండరెడ్డి:- పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) ఎం·సి·హెచ్· హద్దులలోపల ప్రచార ప్రకటన స్క్రీనుబోర్డులకు చార్జీ చేస్తున్న రేట్లెవ్వి;

(ఆ) పుట్‌పాత్‌లపై అడ్డంగా ప్రచార ప్రకటన బోర్డులను నిలబెట్టుట వలన సాధారణ ప్రజానీకానికి చాలా యిబ్బంది కలుగుచున్న విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అట్టి బోర్డులను తొలగించుటకు తీసుకున్న చర్యలెవ్వి?

(అ) నెలకు చదరపు మీటరు ఒక్కింటికి రూ· 13·50 రేటు చొప్పున అడ్వర్టైజు మెంటు స్క్రీన్‌బోర్డులకు ఛార్జీ చేయడమవుతున్నది·

(ఆ) లేదండీ.
(ఇ) ఈ ప్రశ్న ఉత్పన్నంకాదు.

**బలహీనవర్గాల గృహనిర్మాణ పథకంలో మేనేజర్లు నిధుల లెక్క చూపకుండుట**

224—

*7295— సర్వశ్రీ టి. రాజేశ్వరరావు, సిహెచ్. విద్యాసాగరరావు, బి. బాల్‌రెడ్డి, ఎ. నరేంద్ర:— కార్మిక, ఉపాధికల్పన, గృహనిర్మాణ శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) బలహీనవర్గాల గృహనిర్మాణ పథకానికి యింతవరకు ప్రభుత్వం విడుదల చేసిన దానినుండి దాదాపు 20 కోట్ల రూపాయలను బలహీనవర్గాల గృహనిర్మాణ, జిల్లా మేనేజర్లు లెక్కచూపని విషయం వాస్తవమేనా;

(ఆ) చాలాకాలం నుండి ఆ సొమ్ము సిమెంటు, ఇనుము కంపెనీలలో డిపాజిట్ల రూపేణా పడియున్న విషయం కూడా వాస్తవమేనా;

(ఇ) అయినచో, సదరుసొమ్మును లెక్క చూపనందుకు, సిమెంటు, ఇనుము కంపెనీల నుండి డిపాజిట్లను తీసికోనందుకు బాధ్యులైన వ్యక్తులెవరు?

సమాధానం

(అ) గృహనిర్మాణం 1979 సంవత్సరంలో ప్రారంభమైనప్పటి నుండి బలహీన వర్గాల గృహనిర్మాణం కోసం ప్రభుత్వం సబ్సిడీ క్రిందనూ, ఋణంగానూ రూ. 817.25 కోట్ల మొత్తాన్ని విడుదల చేయడం జరిగింది. గృహనిర్మాణ జిల్లా మేనేజర్లు, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ కూడా సదరు మొత్తాలకు లెక్కలు చూపాయి.

(ఆ) ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర గృహనిర్మాణ సంస్థ సిమెంటు కంపెనీలకు చేసిన అడ్వాన్సు చెల్లింపులు, నేరు చెల్లింపులు కూడా 1983 నుండి 1988 వరకు గల కాలంలో లెవీ సిమెంటు కొనుగోలుకు సంబంధించి చేసినట్టివి. ఇంకను రూ. 3.70 కోట్ల మొత్తం సిమెంటు కంపెనీల వద్ద సర్దుబాటు కాకుండా నిలిచిపోయి వుంది. ఇదే గాకుండా, వడ్డీగా వసూలు చేయదగిన రూ. 5.95 కోట్ల మొత్తం కూడా ఆ కంపెనీల వద్ద వుండి పోయింది. ఇందు నిమిత్తం అంతర్గత ఆడిటర్లను నియమించడం జరిగింది. ఈ విధంగా సిమెంటు కంపెనీల నుండి మొత్తం రూ. 9.65 కోట్ల ఏకం రావలసివుంది. స్టీలుకు సంబంధించి, సికిందరాబాదులోని మెస్సర్స్ ప్రభు స్టీల్స్ ఇండస్ట్రీస్ వారి వద్ద రూ. 11.21 లక్షల మొత్తం నిలిచిపోయి వుంది. స్టీల్ ఖరీదును వసూలు చేసుకోవడం కోసం కోర్టులో ఒక కేసు పెండింగులో వుంది.

(ఇ) సిమెంటు అడ్వాన్సులకు లెక్క చూపకపోవడానికి, ఇప్పటివరకు సదరు అడ్వాన్సులను వసూలుచేయకపోవడానికి కొంత మంది వ్యక్తులను బాధ్యులుగా గుర్తించడమయింది. నియమాల ప్రకారంగా వారిపై చర్య తీసుకోవడమవుతున్నది.

## పట్టణ ప్రాంతాలలో పరిశ్రమలకు అనుమతి

225—

*5595—శ్రీ పి· అశోకగజపతిరాజు:— భారీపరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) పది లక్షల జనాభాగల పట్టణ ప్రాంతాలలో క్రొత్తగా పరిశ్రమను అనుమతించ వద్దని భారత ప్రభుత్వం ప్రకటించిన విషయం మరియు సదరు ప్రకటన ప్రకారం ప్రామాణిక పట్టణ ప్రాంత పరిధి పట్టణప్రాంతంనుండి 25 కి·మీ·ల క్వైవారమను విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, సాధారణముగా హైదరాబాదు, విశాఖపట్టణంలో పరిశ్రమల పెరుగుదలపైన ముఖ్యంగా విశాఖపట్టణం వద్ద స్థాపించదలచిన సముద్రాధార మెగ్నీషియం కర్మాగారము, బోనంగి గ్రామంవద్ద 1000 ఎకరాలను కేటాయించిన పెట్రోకెమికల్ కాంప్లెక్స్, 1000 మె·వా· సూపర్‌థర్మల్ పవర కర్మాగారముల విషయంలో ఆ ప్రకటన ప్రభావమేమి?

సమాధానం

(అ) అవునండీ· ప్రామాణిక పట్టన ప్రాంత హద్దులకు చుట్టుపట్ల 25 కి·మీ·ల లోపల ఎటువంటి పరిశ్రమను ప్రారంభించరాదని నిర్బంధిస్తూ కేంద్ర ప్రభుత్వం 25–7–91 తేదీ ఎస్·సి· నెం· 477(ఇ)లో ఒక ప్రకటనను జారీ చేసినమాట నిజమేనండీ· అయితే, 25–7–1991 తేదీ గల కేంద్ర ప్రభుత్వం ప్రకటనను జారీ చేయడానికి పూర్వం, పారిశ్రామిక వాడలు, పారిశ్రామిక మండలాలు, పారిశ్రామిక ప్రాంతాలుగా రాష్ట్ర ప్రభుత్వం ఉద్దేశించిన ప్రాంతాలలో పరిశ్రమలను నెలకొల్ప వచ్చును·

(ఆ) 25–7–1991 తేదీన కేంద్ర ప్రభుత్వం ప్రకటనను జారీ చేసిన ఫలితంగా ప్రామాణిక పట్టణ ప్రాంత హద్దులకు చుట్టూ ప్రక్కల 25 కి·మీ·ల ప్రాంతం లోపల కాలుష్యానికి దోహదపడేవి, పెద్ద తరహావి అయిన పరిశ్రమలను అరంభించడానికి అనుమతించడం లేదు· ఈ రెండు నగరాల ఆరోగ్యప్రదమైన అభ్యున్నతిపైన ఈ ప్రకటన చక్కటి ప్రభావాన్ని చూపింది· వైజాగ్ వద్ద నెలకొల్పదలచిన మెగ్నీషియం ప్లాంటు పట్టణ ప్రాంతానికి 25 కి·మీ·ల లోపల ఉన్నప్పటికీ, ఈ ప్రాంతాన్ని 24–7–91 తేదికి పూర్వమే పారిశ్రామిక ప్రాంతంగా ప్రకటించినందున, ఆ పరిశ్రమను వైజాగ్‌లో నెలకొల్పవచ్చును· పెట్రోకెమికల్స్ కాంప్లెక్సు నెలకొననున్న బోనంగి గ్రామ ప్రాంత కూడా 25 కి·మీ·ల హద్దులలోపల ఉన్నప్పటికీ, ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ సేకరించిన ఈ ప్రాంతాన్ని కూడా 25–7–1991 తేదికి పూర్వమే పారిశ్రామిక ప్రాంతంగా ప్రకటించడమైనది· ఇదేవిధంగా, వేయి మెగావాట్ల సూపర్ పవర్ థర్మల్ స్టేషను కూడా వైజాగ్ వద్ద గల పారిశ్రామికాభివృద్ధి ప్రాంతంలో నెలకొని ఉన్నది· అందుచేత, కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన ప్రకటన పై మూడు పరిశ్రమలకు వర్తించదు·

## కళ్యాణనగర్ సహకార సంఘానికి భూమిని స్వాధీన పరచుట

225—

*5251–శ్రీ ఎం. ఓంకార్:– ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింద విషయములు తెలిపెదరా:

(అ) హైదరాబాద్, యూసుఫ్‌గూడ, కళ్యాణనగర్ సహకార సంఘానికి అనుకూలంగా ల్యాండ్ గ్రాబ్ ట్రిబ్యునలు 1990లో తీర్పునిచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) నిర్మాణాలను కూల్చివేసి ఆ సంఘ సభ్యులకు స్వాధీనమును దఖలుపరచుటకు సంబంధిత అధికారి ఇంతవరకు ఎట్టిచర్యను గైకొనని విషయం వాస్తవమేనా;

(ఇ) అయినచో, అందుకుగల కారణము లెవ్వి, ఎప్పటికి తీర్పును అమలుజరిపి ఆ సంఘ సభ్యులకు భూమిని స్వాధీనపరచెదరు?

సమాధానం

(అ) అవునండీ.

(ఆ) లేదండీ. భూమిని స్వాధీనం చేసుకొని కళ్యాణనగర్ కో–ఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి అప్పగించడానికిగాను రెవిన్యూ డివిజినల్ అధికారి గోల్కొండ మండల రెవిన్యూ అధికారికి అధికారం ఇవ్వడమయింది.

(ఇ) భూమిని స్వాధీనం చేసుకోవడం జరుగలేదు. 1988, ఆంధ్రప్రదేశ్ భూమి కబ్జా (నిషేధం) నియమావళిలోని 15వ నియమం ప్రకారం నోటీసులను జారీ చేయడానికి కబ్జాదారులు అంటే కార్మికనగర్ ప్రజలు 503 మంది అడ్డుపడుతున్నారు. పార్లమెంటు సభ్యులు శ్రీ సలాఉద్దీన్ ఓవైసి, తెలుగుదేశం పార్టీ సభ్యులు, సి.పి.ఐ సభ్యులు కూడా వారిని ఖాళీ చేయించకూడదని విన్నవించు కొన్నారు. ఈ 503 మంది కబ్జాదారులను ఖాళీ చేయించడం కష్టసాధ్యమవుతున్నది.

## హైదరాబాదునగర వినియోగదారులకు నీటిసరఫరా

227–

*4389– సర్వశ్రీ టి. జీవన్‌రెడ్డి, టి. పురుషోత్తమరావు, ఎం. నరసయ్య, టి. ముకుందరెడ్డి:– పురపాలక శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా;

(అ) వివిధ వార్డులలో హైదరాబాదునగర వినియోగదారులకు మెట్రో నీటిసరఫరా మండలి, ఎన్ని గంటలు నీరు సరఫరా చేస్తున్నది;

(ఆ) తక్కువ ఒత్తిడిలో నీరుసరఫరా చేస్తున్నందున వినియోగదారులందరూ నీటిని సమంగా పొందలేకపోతున్న విషయం వాస్తవమేనా;

(ఇ) ఒకే పరిమాణంలో అందరికీ నీరు సమంగా సరఫరా జరుగునట్లు చూచుటకై తక్కువ సమయములలో ఎక్కువ ఒత్తిడిలో నీరు వదలవలసిందిగా మండలికి ఆదేశాలిమ్చుటకు ప్రభుత్వం యోచించునా?

సమాధానం

(అ) వివిధ వార్డులలోని వినియోగదారులకు సుమారు రెండు గంటలపాటు నీటిని సరఫరా చేయడం జరుగుతున్నది.

(ఆ) మిట్ట ప్రదేశాలలో వున్న కొన్ని ప్రాంతాలకు లేదా నీటిసరఫరా పంపిణీ మార్గంలోని చిట్టచివరి ప్రాంతాలకు తక్కువ ప్రెజర్‌తో నీటి సరఫరా జరుగుతున్నది.

(ఇ) అన్ని ప్రాంతాలకు ప్రస్తుతమున్న గ్రావిటీ వ్యవస్థ పంపింగు వ్యవస్థకు మారితేనే తప్ప, తగ్గింపు సమయాలలో అధిక ప్రెజర్‌తో నీటిని సరఫరా చేయడం ఆచరణ సాధ్యంకాదు.

### కరీంనగర్‌వద్ద ఆటోనగర్ కొరకు ప్రభుత్వభూమి కేటాయింపు

228-

*7219- సర్వశ్రీ ఎ. నరేంద్ర, టి.బాల్‌రెడ్డి, సిహెచ్. విద్యాసాగరరావు, టి. రాజేశ్వరరావు:- ముఖ్యమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) కరీంనగర్ పట్టణంలో సర్వే నంబరులు 678, 679 మరియు 680 గల వంద ఎకరాల ప్రభుత్వ భూమిని ఆటోనగర్ నిర్మాణం పేరుమీద ప్రభుత్వ రెవిన్యూ రికార్డ్సును తారుమారుచేసి, సీలింగ్‌చట్టాన్ని అతిక్రమించి కొంతమంది వ్యక్తులకు కేటాయించిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, దానిని తిరిగి రాబట్టి, ప్రజాప్రయోజనాల నిమిత్తం కేటాయించ డానికి ప్రభుత్వం తీసుకొన్న చర్యలెవ్వి?

సమాధానం

(అ) కాదండీ.

(బి) ఈ ప్రశ్నకు తావులేదు.

### మచిలీపట్టణంలో సోడా-యాష్ కర్మాగారం

229-

*6513- శ్రీ బూరగడ్డ వేదవ్యాస్:- భారీపరిశ్రమల శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) మచిలీపట్టణంలో 'సోడా–యాష్ కర్మాగారాన్ని ఏర్పాటుచేయుటకు ఏదేని ప్రతిపాదన కలదా;

(ఆ) అయినచో, అది ఎప్పుడు ప్రారంభమగును?

సమాధానం

(అ) లేదండీ.

(ఆ) ఈ ప్రశ్నకు తావులేదు?

## గ్రే బార్నైట్స్ గనులను కౌలుకిచ్చుట

230–

*5103– సర్వశ్రీ ఎన్. చంద్రబాబునాయుడు, ఎ. మాధవరెడ్డి, వై. రామకృష్ణుడు, ఎల్.బి. డుక్కు, ఎం. రఘుమారెడ్డి, ఆర్. రవీంద్రనాథ్‌రెడ్డి, సిహెచ్.విద్యాసాగర్‌రావు, టి. రాజేశ్వరరావు, వి. జయపాల్, బి. బాల్‌రెడ్డి:– గనుల, భూగర్భశాస్త్రి శాఖమంత్రి దయచేసి ఈ క్రింది విషయములు తెలిపెదరా:

(అ) అనేక గ్రే బార్నైట్స్ గనుల ఉప కౌలులను ప్రైవేటు వ్యక్తులకు ఇచ్చిన విషయం వాస్తవమేనా;

(ఆ) అయినచో, అందుకుగల కారణములేవి;

(ఇ) రాష్ట్ర ఖజానాకు ఏద్కైనా ఆదాయం నష్టం ఉన్నదా; అయినచో, ఎంత?

సమాధానం

(అ) అవునండీ.

(ఆ) పట్టాదారులు, మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ, ప్రభుత్వం మధ్య కుదిరిన "త్రైపాక్షిక ఒప్పందం" అధారంగా గ్రే బార్నైట్స్‌ల సబ్–లీజులను మంజూరు చేయడం జరిగింది. ఖనిజాల ప్రాతిపదిక పరిశ్రమ మనుగడ కోసం, స్వయం ఉపాధి కోసం మరో రెండు సబ్–లీజులను మంజూరు చేయడం జరిగింది. పట్టాదారుల నుండి గనుల త్రవ్వకాల కోసం మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ చేసే భూసేకరణ కార్యక్రమం వ్యాజ్యాలు మొదలగునటువంటి కాలయాపన జరిగే విధానాలతో కూడుకొని ఉన్నందున, ఈ త్రైపాక్షిక ఒప్పందం వల్ల గనుల త్రవ్వకాల కార్యక్రమం నిర్విఘ్నంగా కొనసాగడానికిగాను పట్టాదారులు తమ భూములను మెస్సర్స్ ఆంధ్రప్రదేశ్ ఖనిజాభివృద్ధి సంస్థ పేరిట సరెండరు చేయడానికి వీలుకల్పిస్తున్నది. పట్టాదారులు భూములను సరెండరు చేసినదానికి బదులుగా ఇతర ప్రాంతాలలో సబ్–లీజులను మంజూరు చేయడం జరిగింది. గతంలో పట్టాదారులుకాని ఎవరేని వ్యక్తి లేదా వ్యక్తులకు ఇంతవరకు నిర్వహణ లీజును మంజూరు చేయలేదు.

(ఇ) లేదండీ.

230–ఎ

7458–(డబ్ల్యు) :– శ్రీమతి మేరీ రవీంద్రనాథ్, శ్రీ కె. ఎర్రంన్నాయుడు, శ్రీ డి. నరసింగరావు:– గౌరవనీయులైన మునిసిపలు పరిపాలనశాఖ మంత్రిగారు దయచేసి ఈ క్రింది సమాచారం తెలియజేస్తారా;

(అ) హైదరాబాదు, సికింద్రాబాదు జంటనగరాలలో ఇంతవరకు ఎన్ని మురికివాడలు బాగుచేయడం జరిగింది, ఇంకా బాగుచేయాల్సిన మురికివాడలు ఎన్ని ఉన్నాయి, వాటిని బాగుచేయడం కోసం ప్రతిపాదించిన చర్యలు ఏమిటి?

(ఆ) మురికివాడలను బాగుచేయడం కోసం ఇంతవరకు ఎంత మొత్తం ఖర్చు చేశారు?

సమాధానం

(అ) జంటనగరాలలో 662 మురికివాడలు ఉన్నాయి. వాటిలో 510 మురికివాడలను బాగుచేసే పనిని దశలవారీ పద్ధతిలో చేపట్టడమయింది. ఇంతవరకు 510 మురికివాడలకు గాను, 348 మురికివాడలను బాగుచేయడమయింది. మిగిలిన 162 మురికివాడలలో బాగు చేసే పనులు 1993, సెప్టెంబరు నాటికి పూర్తి చేయడమవుతుంది. రోడ్లు, మురుగునీటి పారుదల, వర్షంనీటి డ్రైయిన్లు, కమ్యూనిటీ హాళ్ళు, నీటి సరఫరాలైన్లు వంటి మౌలిక సదుపాయాలను సమకూర్చడమవుతున్నది. ఆరోగ్య, సాంఘిక, ఆర్థిక కార్యకలాపాలను కూడా చేపట్టడమవుతున్నది. బాగుచేసే పనులు ఇంకను చేపట్టాల్సి ఉన్న 152 మురికి వాడలను విడిగా విదేశీ సహాయం కోసం పరిశీలించడమవుతుంది.

(ఆ) మురికివాడలను బాగుచేయడం కోసం ఇంతవరకు రూ. 3471.92 లక్షల మొత్తాన్ని ఖర్చుచేయడమయింది.

—o—

పేజీ నెం.

8. సభా కార్యక్రమము 286

9. వివరణ నిమిత్తం కోరిన అంశం: 288

– రాష్ట్రంలో ప్రయివేటువైద్య, దంతవైద్య కళాశాలల మంజూరు గురించి హైకోర్టు తీర్పుపై నెలకొన్న పరిస్థితి ఎడ్జర్న్‌మెంట్ మోషన్ అనుమతి కొరకు అభ్యర్థన.

10. ప్రశ్నలు – వాగ్రూప సమాధానములు. 319